27-09Pg1fB 1 GNT_27-09Pg1fB.qxd 9/26/2025 11:52 PM Page 1

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి
గాజువాక • శ్రీకాకుళం • కాకినాడ • భీమవరం • అమలాపురం
రాజమహేంద్రవరం • గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట
అనంతపురం • కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు
నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని
హైదరాబాద్ - సోమాజిగూడ • దిల్‌సుఖ్‌నగర్ • కూకట్‌పల్లి • చందానగర్
సుచిత్రా సర్కిల్ • సికింద్రాబాద్ • నిజామాబాద్ • ఖమ్మం
వరంగల్ • మిర్యాలగూడ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 12 వెల: 6.50






మరెక్కడ ఊహించలేనంత తక్కువ తరుగు!
Bracelets
V.A. 3%
8%
8%
8%
8%
8%
10%
11%
V.A. 9%
9.5%
10%
12%
14%
Oddiyanam
Haaram
10%
Bangles
7%
8%
8%
8.5%
9%
9%
9%
9%
11%
11%
12%
11%
9%
Bangles
Ring
Haaram
Jhumkas
Necklace
Drops
5.5%
5.5%
8%
8%
Blackbeads
10%
10%
10%
12%
12%
12%
Jhumkas
Haaram
Jhumkas
Haaram
12%
12%
Pendants
8%
11%
ఇండియాలోనే
అతి తక్కువ ధరకు
వజ్రాభరణాలు
రూ. 54000 / క్యారెట్
1 Carat = 200 Milligrams
ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!
నాణ్యత సర్టిఫికెట్ | E-F కలర్‌గ్రేడ్ & VVS క్లారిటి | ఎక్స్ఛేంజ్ పాలసి
తరుగు V.A.
10%
ఇలాంటి వందలాది
బ్లాక్ బీడ్స్ డిజైన్లు, కేవలం
10% తరుగుకే మా వద్ద
లభిస్తాయి.
Lalithaa
www.lalithaajewellery.com
PLEASE WATCH MY VIDEOS
@M.KIRANKUMAR_TELUGU
MY PERSONAL INSTAGRAM PAGE
విజయవాడ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి • గాజువాక • శ్రీకాకుళం
భీమవరం • అమలాపురం • రాజమహేంద్రవరం • గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట
కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని
కాకినాడ • అనంతపురం
లక్షలాది డిజైన్లు! | 100% HUID
Customer Care: 90 99 999 916
VIRAL VIDEO
2.5+M
VIEWS

27-09Pg3exHMNWJQEKV 3 GNT_27-09Pg3exHMNWJQEKV.qxd 9/27/2025 12:45 AM Page 1

మాజిక్ గతి వారంలో ఉన్న బోలెరో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 12 వెల: 6.50

మరో ఐదు రోజులు వర్షసూచన
11లో
అసెంబ్లీలో ఏఐ ఆధారిత హాజరు నమోదు

## ఎస్కేయులో అక్రమాలపై విచారణ కమిటీ



అసెంబ్లీలో మంత్రి లోకేష్ వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్కేయులో అక్రమాలపై విచారణ కమిటీ వేశామని మంత్రి లోకేష్ వెల్లడించారు. శుక్రవారం ఏపి శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ప్రశ్నించారు. 2019 24 మధ్య యూనివర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారని మండిపడ్డారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ బెదిరించేవారని తెలిపారు. రోస్టర్ విధానం పాటించకుండా 25పోస్టులు భర్తీ చేశారని తెలియజేశారు.గతంలో కుసుమ కుమారి హయాంలో అక్రమ నియామకాలు చేశారని ఆరోపించారు. రిజర్వేషన్లు పాటించని కారణంగా ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సమర్థులకు వీసీ బాధ్యతలు అప్పగించారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కోరారు. ఎస్కేయులో నియామకాల విషయంలో కనీస నిబంధనలు పాటించలేదని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పడిపోయిన ప్రమాణాలు పెంచటం కోసం ఏమైనా చర్యలు తీసుకున్నారా ఎమ్మెల్యే ప్రశ్నించారు.

అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఎస్కేయులో అక్రమాలపై ఫిర్యాదులు వచ్చాయని దీనిపై విచారణ కమిటీ వేశామని, నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎస్కేయులో నిన్న ఓ విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని, కానీ దాన్ని రాజకీయం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో తరగతులకు ఆటంకం కలిగించటం సరికాదన్నారు. అందరం కలిసికట్టుగా ఉన్నత విద్యను బాగు చేసుకోవాలనదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలో టాప్ 100లో తీర్చి దిద్దాలనేది సీఎం >>11


# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

### గత 15 నెలల్లో 4,71,574 మందికి ఉపాధికల్పన

మెగా డిఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు

ఏడాదిలో గత ప్రభుత్వం కంటే మూడురెట్లు అదనంగా పెట్టుబడులు

6 బిలియన్ డాలర్ల వ్యయంతో గూగుల్ డేటా సెంటర్



అసెంబ్లీలోన సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల్లో కాలంలో 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కలిపి మొత్తంగా ఈ ఉద్యోగాలు కల్పించామని, 20 లక్షల ఉద్యోగాల కల్పన సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో ఏడాదిన్నర తమ ప్రభుత్వ పాలనలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కల్పించిన ఉద్యోగాల వివరాలతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో మొత్తంగా కలిపి 9093, పోలీస్ శాఖలో 6100 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు,డెవలప్మెంట్ జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి ఉద్యోగాలు వచ్చాయి. వర్క్ ఫ్రం హోం ద్వారా 5500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. మొత్తంగా ప్రైవేట్ రంగంలో మొత్తంగా 3,48,891 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పిన చంద్రబాబు. ప్రైవేట్ సెక్టారులో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటీ, ఎంఎంస్ఎంఈలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో మొత్తం 3.48 లక్షల కల్పించాం. తాము కల్పించిన ఉద్యోగాల వివరాలను కూడా పూర్తిగా ఆన్ లైన్లో అందుబాటులో ఉంచుతాం. ఎవరు ఎక్కడ, ఎప్పుడు ఉద్యోగం పొందారు, ఏ జాబ్ చేస్తున్నారు అనే సమస్త వివరాలను పోర్టల్ ద్వారా కూడా వెల్లడిస్తాం. గత పాలకులు ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 10 రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు జరిగాయి. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడు రెట్ల మేర పెట్టుబడులు సాధించాం. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆటోమొబైల్ రంగంలో కియాలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీలో కార్లు ఉత్పత్తి చేస్తోంది. 2014 19 మధ్య కియా కార్లను ఉత్పత్తి చేయటంతో పాటు ఓ మోడల్ టౌన్ షిప్ ను కూడా అభివృద్ధి చేసింది. ఇసుజు, హీరోమోటార్స్ లాంటి సంస్థలు కూడా టీడీపీ హయాంలోనే ఏపీకి వచ్చాయి. గత పాలకులు కియా మోటార్స్ అనుబంధ పరిశ్రమలు ఏపీకి వస్తే వాటిని వేధించి పెట్టుబడులు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేశారు. జాకీ సంస్థను కూడా రాష్ట్రం నుంచి తరిమేశారు. 201924 మధ్య పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వాతావరణం లేకుండా పోయింది. పీపీఏలు రద్దు చేశారు. గత ప్రభుత్వ వైఖరి దేశ ప్రతిష్ట దెబ్బతింది. ఇదే విషయాన్ని నాడు కేంద్ర ప్రభుత్వం కూడా చెప్పింది.పీపీఏల రద్దు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కేంద్రం చెప్పినా నాటి పాలకులు >>11

## ట్రంప్ మరో సుంకాల బాంబు!

# ఔషధాలపై 100శాతం టారిఫ్

### అక్టోబరు 1 నుంచి అమలులోకి

### భారత్ ఫార్మా రంగంపై దెబ్బ



**వాషింగ్టన్, సెప్టెంబరు 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. వ్యాపారులు తొలుత విధించిన సుంకాలకు అలవాటు పడతున్న క్రమంలోనే ట్రంప్ కొత్త సుంకాలతో అలజడి సృష్టిస్తున్నారు. అక్టోబర్ 1నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే అన్ని బ్రాండెడ్ లేదా పేటెంట్ ఉన్న ఔషధాలపై 100 శాతం టారిఫ్ విధించనున్నట్లు ఆయన ప్రకటించారు. ట్రంప్ నిర్ణయం భారతీయ కంపెనీలపై తీవ్రమైన ప్రభావం చూపనుంది. అయితే అమెరికాలో తయారీ యూనిట్ల నిర్మాణం చేపట్టిన కంపెనీలకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు. అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నీచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' వేదికగా పేర్కొన్నారు.

జాతీయ భద్రతతో పాటు ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.



## తీవ్ర అల్పపీడనంపై అప్రమత్తం

### హోం మంత్రి అనిత

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్తప్రతి నిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడి అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఎటువంటి అత్యవసర పరిస్థితులపైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. >>11

# రాష్ట్రంలో రైతుల పరిస్థితి వర్ణనాతీతం

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

### ఆంధ్రరత్న భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

మెడలో ఉల్లిపాయల దండతో రైతులకు న్యాయం చేయాలని డిమాండ్



ట్రాక్టర్‌పై అసెంబ్లీలో చంద్రబాబును కలిసేందుకు మెడలో ఉల్లి దండతో బయలుదేరిన షర్మిల


**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ఇబ్బందులు ఈ కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు, రైతుల సమస్యలు,ఉల్లిధరలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ట్రాక్టర్‌లో ఉల్లిపాయల దండలు ధరించి బయలు షర్మిల బయలు దేరారు. అయితే ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.ముఖ్యమంత్రిని కలిసేందుకు అవకాశం ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని షర్మిల స్పష్టం చేసారు. ఆంధ్రరత్న భవనం వద్ద షర్మిల బైఠాయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడలో ఉల్లిపాయల దండతో రైతులను న్యాయం చేయాలని డిమాండ్.రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర లేక ప్రాణాలు తీసుకుంటున్నారు.రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉండటం సిగ్గుచేటు, యూరియా వాడితే క్యాన్సర్ వస్తే మరి మీరు పోసే లిక్కర్‌తో క్యాన్సర్ రాదా వైఎస్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్రలో రైతు రారాజు, కాంగ్రెస్ హయంలో వ్యవసాయం సువర్ణయుగంగా ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి రాగానే తొలి సంతకం ఉచిత విద్యుత్ మీద చేసారన్నారు.రూ. 12 వందల కోట్లు బకాయిలు మాఫీ చేశారు. రైతులకు రుణమాఫీ చేశారు. రైతులను ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయానికి సాయం లేదన్నారు. అన్ని సబ్సిడి పథకాలు ఎత్తివేశారన్నారు.చంద్రబాబు పాలనలో రైతు మరణాల్లో రాష్ట్రం 3వ స్థానంలో ఉందన్నారు. రైతుకి రాష్ట్రంలో బరోసా లేదన్నారు. పండిన పంటకు గిట్టుబాటు లేదన్నారు.సీఎం చంద్రబాబు రైతులను మోసం చేశారన్నారు. ఎన్నికల్లో పెద్ద పెద్ద మాటలు చెప్పారు. రైతును రాజు అన్నారు. రైతును సుభిక్షంగా చూసుకుంటాం అన్నారు. మద్దతు ధర లేకపోతే గిట్టుబాటు ధర కల్పిస్తాం అంటారు. చెప్పిన మాటలకు చంద్రబాబు చేతలకు సంబంధం లేదని షర్మిల విమర్శించారు. ధరలేక రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. టమాటా ధర రెండు రూపాయలా?,ఉల్లికి ధర క్వింటాలు 50రూపాయలు ఇస్తారా? రాష్ట్రంలో ఏ పంటకు >>11

## జిఎస్టీ సంస్కరణలతో రూ.8వేల కోట్ల లబ్ధి

### ఆర్థిక మంత్రి పయ్యావుల



**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్త ప్రతినిధి:** నూతనంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి చేకూరిందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీఎస్టీ వంటి విప్లవాత్మక మార్పు ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదని తెలిపారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా >>11



తిరుమల కల్తీనెయ్యి కేసు

## 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో మరింత ముందుకు

### మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ,సెప్టెంబరు 26.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రంగంలో సంస్కరణలు తీసుకుని వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.నాలా యాక్ట్ రద్దు బిల్లుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శుక్రవారం చర్చించారు. నాలా యాక్ట్ రద్దు అవసరాన్ని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. భూమి అభివృద్ధికి ఇప్పటికే వివిధ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థల సంబంధిత చట్టాలతో నియంత్రణ సాధ్యమని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నాలా యాక్ట్ కారణంగా ఎవరైనా >>11

## నాలా చట్టం రద్దు

### ఏడు బిల్లులకు కౌన్సిల్ ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** నాలా చట్టం రద్దు చేస్తూ ఏపీ శాసనసభ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లును రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది. నాలా చట్టం వల్ల స్థానికంగా ఇబ్బందులు వస్తున్నాయని,భూ మార్పిడి చాలా ఇబ్బంది అవుతోందని మంత్రి తెలిపారు. దీనివల్ల పరిశ్రమల స్థాపన, స్థిరాస్థి రంగం అభివృద్ధికి ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అందుకే చట్టాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని సభకు వివరించారు.శాసనసభలో ఆమోదం పొందిన 7 బిల్లులకు మండలి ఆమోదముద్ర వేసింది. సంబంధిత శాఖల మంత్రులు సభలో బిల్లులను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ సవరణ బిల్లు 2025కు శాసనమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025, >>11

# హైకోర్టు ఆదేశాలపై త్రిసభ్య ధర్మాసనం స్టే

### సిట్ దర్యాప్తు ఏమైందని ప్రశ్న

**తిరుమల,సెప్టెంబరు26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూలకు కల్తీనెయ్యిసరఫరా కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాజీ పిఎ చిన్నప్పకు శుక్రవారం సుప్రీంకోర్టు త్రిసభ్యధర్మాసనం నోటీసులు జారీచేసింది. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై ఊరట లభించలేదు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సిబిఐ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఏపి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై త్రిసభ్యధర్మాసనం స్టే ఇచ్చింది. ఈ కేసులో సిట్ దర్యాప్తు ఏమైందనే కోణంలో ప్రశ్నించింది. సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తిరుమల లడ్డూ దర్యాప్తు కేసులో సిట్ వేరొక అధికారికి అధికారాలు బదలాయించడం సరికాదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీచేసింది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితులుగా ఉన్న షోమిల్‌జైన్, విపిన్‌జైన్,అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలకు బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. అయితే తాజాగా సుప్రీం త్రిసభ్య ధర్మాసనం నోటీసులు జారీచేయడం సంచలనంగా మారింది. మరి రానున్నరోజుల్లో దేవదేవునికి మోసం చేసిన వారి పరిస్థితి ఏమిటనేది తేలిపోనుంది.

**ఇప్పటికే ఆధారాలు సమర్పించిన సిట్ :** భక్తులు పవిత్రంగా భావించే లడ్డూ >>11




# వార్త

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.

-జి.ముర్రే


## స్వదేశీ ఉద్యమ సంకేతం!

స్వాతంత్ర్యోద్యమ సమరంలో విదేశీ వస్త్రాల బహిష్కరణకు ఉద్యమకారులు ఎంతగా ఉత్సాహంలో నడుంకట్టారో, ఇప్పుడు విదేశీ తయారీ వస్తువులను మించి స్వదేశీ తయారీని ఆహ్వానించాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్రమోడీ పదేపదే నొక్కి చెబుతున్నారు. అప్పటిలోలా బహిష్కరణ వంటి ఘాటైన పదాలను కాకుండా మన ఉత్పత్తులే మనకు శ్రీరామరక్ష అనే ధోరణిలో తన స్వీయ అభిప్రాయాన్ని భారతీయులకు నచ్చచెబుతున్నట్లుగా ప్రస్తావిస్తున్నారు. ఈపరిస్థితి భారత దేశానికి ఎందుకు అవసరమయ్యిందో అందరికీ తెలిసిందే. విదేశాల నుంచి భారత్‌కు దిగుమతి చేసుకుంటున్న వస్తువుల విషయంలో అమెరికా భిన్న వైఖరి అవలంబిస్తూ విద్వేష భావాలను వెళ్లగక్కుతున్న పరిస్థితులే అందుకు కారణం. నరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి భారతీయులకు అనేక సందర్భాల్లో, వివిధ విషయాల్లో ఎలా ఉండాలో చెబుతూనే ఉన్నారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్వచ్ఛభారత్ వంటి అనేక నిర్మాణాత్మక పథకాలను ప్రవేశపెట్టారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం కింద చిప్‌ల నుంచి షిప్‌ల వరకు మనమే రూపకల్పన చేసుకోవాలని ప్రధాని భారతీయులను ప్రోత్సహిస్తున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దాదిగా తొలినాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన విధానాలను సైతం ప్రస్తుత కాలమాన పరిస్థితులకుఅనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించి అన్ని ఆయుధాల విడిభాగాల మీద 'మేక్ ఇన్ ఇండియా' ముద్ర ఉండేలా నిర్ణయించినట్లు ప్రధాని ఇటీవల సమావేశాల్లో చెప్తున్నారు. ఢిల్లీ గ్రేటర్ నోయిడాలో ఉత్తర్‌ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ప్రారంభ సభలో మాట్లాడుతూ ప్రధాని ఇటీవల తలెత్తిన పరిస్థితుల రీత్యా స్వదేశీ తయారీపై బాగా దృష్టి సారించాల్సిన పరిస్థితులను వివరించారు. భారత సైనిక వ్యవస్థ దేశీయ ఆయుధాలనే కోరుకుంటోందని ఇతర దేశాల ఆయుధ బేహారులపై ఆధారపడరాదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో కేవలం రక్షణఉత్పత్తుల కోసం ప్రత్యేక కారిడార్‌నే ఏర్పాటు చేస్తున్నట్లు, రష్యా భాగస్వామ్యంలో యుపిలోనే ఏకె 203 రైఫిళ్లనుతయారు చేస్తున్నట్లు వివరించారు. దేశంలో 55 శాతం మొబైల్ ఫోన్లను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు వెల్లడించారు. మొబైళ్ల తయారీలో భారతదేశం ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో ఉండడం గర్వకారణమని ప్రధాని వివరిస్తున్నారు. కొత్తగా తెచ్చిన జిఎస్టీ సంస్కరణలతో స్వదేశీ వస్తువులకు, ఆటోమేటిక్, రవాణా వాహనాలపై సైతం పన్నులు తగ్గినందున ఇక్కడ సమకూర్చుకునేందుకు భారతీయులు ముందుకొస్తున్నారన్నారు. భారత్ స్వయం సమృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకత ఉందని, ఇతర దేశాలపై ఆధారపడడం తగదని, దానిని తగ్గించుకోవాలని చూస్తోందన్నది ప్రభుత్వ సంకల్పం. అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వాచాలత, సుంకాల వడ్డింపు తర్వాత భారత్ మరింత దృఢనిశ్చయంతోఉంది. బ్రహ్మోస్ క్షిపణుల తయారీకి ఇప్పుడు భారత్‌పెట్టింది పేరు. సొంత అణ్వాయుధాలతో పాటు, ఆయుధ సంపత్తి కలిగి ఉండ డంలో భారత్ ముందంజలో ఉంది. గత 11ఏళ్లుగా 'మేకిన్ ఇండియా' కార్యక్రమం సాగుతోంది. దేశీయ కంపెనీలను ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తెచ్చిన పథకంగాఘనత కెక్కింది. అయినా ఎందుకో ఈపథకం కింద ప్రారంభించిన ఎన్నోరంగాల స్టార్టప్‌లు ప్రస్తుతం మూసివేతకు గురైనట్లు కొన్ని గణాంకాలు చెబుతున్నాయి. స్వదేశీ మంత్రం దేశ స్వాతంత్ర్యానికి శక్తినిచ్చి ముందుకు నడిపించినట్లే తాజా పరిస్థితులు భారతదేశ శ్రేయస్సుకు ఆలవాలమవుతాయని ప్రధాని ఆదినుంచి చెబుతూనే ఉన్నారు. ట్రంప్ సుంకాల తాకిడి తర్వాత ఈనినాదం మరింత దద్దరిల్లిపోయింది. 11ఏళ్లుగా కొద్దోగొప్పగానో సాగుతున్న మేక్ ఇన్‌ఇండియా ప్రయత్నాలు ఈసారైనా మరింత ముందుకు సాగిపోతాయని ఆశిద్దాం. ప్రస్తుతం తెలిసోతెలియకో విదేశీవస్తువులు మన దైనందిన జీవితంలో భాగమయ్యాయి. కాని ఇక పైనైనా స్వదేశీతయారీ వస్తువుల వినియోగం అవసరమన్న విషయం విస్తృత ప్రాచుర్యంలోకి వినిమయంలోకి రావాలి. ఇకపై భారతీయులంతా దేశంలోతయారైన వస్తువులనే వినియోగించాలి. కొనుగోలు చేయాలి. ప్రతిదుకాణమూ స్వదేశీ వస్తువులనే అలంకరించాలి. స్వదేశీవస్తువులనే కొంటానని గర్వంగా ప్రతినపూనాలని ప్రధాని కోరుతున్నారు. ఈమేరకు అన్ని సందర్భాల్లోనూ విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ఆ మేరకు తయారీ రంగం అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేశారు. ఇతర దేశాలపై ఆధారపడడ మన్నది భారత్‌కు అతిపెద్దశత్రువని ఆనాడే ప్రధాని చెప్పారు. 140 కోట్లమంది ప్రజల భావితవ్యాన్ని విదేశీ శక్తులపాలు చేయబోమని ఎంతో ఆత్మనిర్భరతతో ప్రకటించారు. 2014 సెప్టెంబరు 25న పెద్దఎత్తున ప్రచారంలోకి వచ్చిన'మేకిన్ ఇండియా' మళ్లీ స్వదేశీ వస్తు తయారీ ఉద్యమానికి పునరంకితం కావడం ఆహ్వానించదగినదే. ఈదేశానికి అవసరం కూడా. ఏడున్నర దశాబ్దాలుగా నెరవేరని ఆశయంకొత్త సంకల్పంతో ముందుకుసాగడం ఎంతోఅవసరం. తయారీ రంగంలోయేటా 12-14శాతం వృద్ధిరేటు, 2022 నాటికి జిడిపిలో తయారీరంగం వాటాను 25 శాతానికి పెంచడమనే లక్ష్యంతో తొలిఅడుగులు వేసినాపూర్తి లక్ష్య సాధన జరుగలేదు. ఆనాటికి కనీసం 10కోట్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని కేంద్రప్రభుత్వం అంచనా వేసింది. కానీ ఇప్పుడదే లక్ష్యంతో మేకిన్ ఇండియా పునఃసంకల్పంతో పరుగులుపెట్టాలని జాతిజనులందరూ కోరుకుంటున్నారు.



ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.

ఐ.జాన్సన్



ఎవరైనా మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. కృషితో సంపాదించుకునేది శాశ్వతమైనది.

మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### నగరీకరణతో తడబడుతున్న నవీన సమాజం

నగరీకరణ అంటే గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు జనాభా తరలిపోవడం, నగరాల విస్తరణ జరగడం, ఆధునిక జీవనశైలులు ఏర్పడటాన్నిసూచిస్తుంది. ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, విద్యావైద్య సదుపాయాలు, ఆధునిక జీవన సౌకర్యాలు నగరాలవైపు ప్రజలను ఆకర్షించే ప్రధాన కారణాలు. అయితే వేగంగా జరుగుతున్న నగరీకరణ అనేక సమస్యలకు కారణమైంది. అధిక జనాభా ఒత్తిడి, స్లమ్‌లు, మౌలిక వసతులకొరత, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం వంటి సమస్యలు పెరిగాయి. ఖర్చు జీవన విధానం పెరగడంతో న్యూ రిచ్ పీపుల్"లో కొత్త అలవాట్లు - లగ్జరీ షాపింగ్, వినోదం, రెస్టారెంట్ కల్చర్ విస్తరించాయి. దీని వలన పేద-ధనిక మధ్య అంతరం పెరుగుతోంది. గ్రామీణాభివృద్ధి, డీసెంట్రలైజేషన్, పర్యావరణ పరిరక్షణ, ప్రజల అవగాహనతోనే ఈ సవాళ్లను ఎదుర్కోవాలి.

- వెంకటరమణ, గిలకత్తుల

### విస్తరిస్తున్న కేన్సర్ ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ప్రతిసంవత్సరం కోటికిపైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. భారతదేశంలో మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు, పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు ముందస్తు స్క్రీనింగ్, అత్యాధునిక పరిశోధనల ద్వారా ఈ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. అయితే, భారతదేశంలో వైద్య సౌకర్యాలు, ఆంకాలజిస్టులు, ఆధునిక యంత్రాలు చాలాతక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ మహమ్మారిని ఎదుర్కోవడానికి ఒక సమగ్రవ్యూహం అవసరం. దీనిలో నివారణ, ముందస్తు గుర్తింపు, నాణ్యమైన చికిత్స, మానవ వనరుల పెంపు వంటి అంశాలు ఉండాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### దసరాకు బస్సు చార్జీలు పెంచరాదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా స్పెషల్ అంటూ ఆకస్మాత్తుగా బస్సుచార్జీలు పెంచరాదు. గతంలో రాఖీ పౌర్ణమికి అధికచార్జీలు వసూలుచేసింది. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. పేద, మధ్యతరగతి వారిపై ఆర్థికభారం పడే అవకాశంఉంది. కావున దీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### దిగజారిపోతున్న నైతిక విలువలు

రెక్కలొచ్చిక ఎగిరిపోవడం తప్పుకాదు. కానీ, ఆరెక్కలకు ప్రాణం పోసిన కన్నవారిని మరచిపోవడం ముమ్మాటికీ తప్పే! వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఆదరించి, వారి సంరక్షణ కన్నబిడ్డలుతీసుకోవాలి. కాని, నేడు అలాజరగడం లేదు. కన్నబిడ్డలే తల్లిదండ్రులను వీధిపాలు చేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. కొందరు వృద్ధాశ్రమంలో జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే సమాజంలో నైతిక విలువలు, మానవతా విలువలు దిగజారిపోతున్నాయి. దాంతో కుటుంబసంబంధాలు బలహీనపడుతున్నాయి. ధనవచ్చాక గతాన్ని మర్చిపోవడం, పెళ్ళికాగానే కన్నవారిని వదులుకోవడం మంచిదికాదు. తల్లిదండ్రులను సంరక్షించడం, వారి బాగోగులు చూసుకోవడం కొడుకుల విధి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### విదేశీ దిగుమతులను ఆపాలి

ఈమధ్య మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ విదేశీ వస్తువులను కొనకుండా స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న వాటినే కోలుగోలు చేయాలని సందేశాలు ఇస్తున్నారు. స్వాతంత్ర్య సమరం కొనసాగుతున్నసమయంలో గాంధీగారు ఇలాగే సందేశాలను యివ్వగా రోడ్ల మధ్యలో కొన్న విదేశీవస్త్రాలు, ఇతర సామాగ్రిని రాసిగా పోసి తగులబెట్టారు. మోడి గారి ఉపదేశం కార్యాచరణం కావాలంటే ముందుగా విదేశీ వస్తుతులను దిగుమతి చేయడం ఆపాలి. ఆపకపోతే జనాలు వాటికోసమే ఎగబడికొంటారు. కారణం ఏమంటే అవి చవకగా చక్కని పనితనం కలిగి ఉంటాయి. ఎగుమతి దిగుమతులు లేకపోతే దేశాలు అభివృద్ధి పథంలోకి పయనించలేవు. సాధ్యమైనంత వరకు స్వదేశీ తయారీలకు అన్ని రకాలసదుపాయాలు కలుగజేసి ప్రోత్సాహం ఇస్తే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రతీ మండలంలోనూ నెలకొల్పేందుకు పారిశ్రామిక వేత్తలు ఉత్సాహం చూపించగలరు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### నిధుల కేటాయింపులు జరపాలి

ట్రంప్ మనకు అవకాశము కల్పిస్తున్నారు స్వశక్తితో ఎదగడానికి స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసుకోవడానికి తద్వారా ఆత్మనిర్భరత సాధించడానికి. ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటీ 8 వ ప్రణాళికలో అమలు చేసిన విధానాన్ని అమలు చేయడం ఇప్పుడు భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. ప్రపంచంలోనే అత్యుత్తమైన టెక్నో క్రాట్లు భారత్‌లోనే ఉన్నారు కాబట్టి వారి సేవలను భవిష్య తారలను అంతే నిపుణులుగా తయారు చేసుకోవడానికి ఉపయోగించాలి.

-భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## తెలుగుపై ఆర్భాటాలే కానీ ఆచరణేది?

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాం తాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబం ధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్ లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.

దామెర్ల సాయిబాబ

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత గురించిపెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మ భాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇప్పటికే ఎన్నో భాషలు కనుమరుగయ్యాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రభావాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమవాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే ఇవి. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరోకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించిఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిందనే మాట వాస్తవం కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అని పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులిడాల్సిందే. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం, ప్రోత్సహించడం తప్పుకాదు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లోనే మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థలు దాదాపు మూతపడ్డాయనేచెప్పొచ్చు. అక్కడక్కడ కొద్దిగా మిగిలి ఉన్నా అవికూడా కనుమరుగయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారినిప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు భాష దేశంలోనే ఒక విశిష్ట గుర్తింపు పొందింది. తమిళ, కన్నడ, మలయాళం వంటి వాడుకలో ఉన్న ఇరవైఆరు ద్రవిడ భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలేలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీక్, లాటిన్, భారత్‌లో సంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగే ఉంది. కానీ ఎన్నోదేశాలు తమ మాతృభాషలోనే విద్యాబోధనవైపు అడుగులు వేస్తూ ఆయా భాషల ఉనికిని కాపాడుకోవడమే కాదు ప్రోత్సహించి ఉన్నత స్థానంలో ఉంచేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. జపాన్, సింగపూర్, కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్, మలేసియా తదితర దేశాల్లోవిద్యాబోధన పాఠశాలల స్థాయిలోనే మాతృభాషలో జరుగుతుంది. జింబాబ్వే తదితర ఆఫ్రికా దేశాలు పాఠశాల విద్యను మాతృభాషకే పరిమితం చేస్తున్నాయి. ఇక రష్యా, ఫ్రాన్స్, చైనా తదితర దేశాధ్యక్షులు ఆంగ్లభాషలో సరైన పరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో

### ఒక్క మాట

తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగులో తమభావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడడం, నామోషిగా భావించే రోజులు దాపురించాయి. ఇంకొకపక్క తెలుగు అమలుకు ఎన్నోచట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అమలుకు నోచుకోవడం లేదు. పేరుకు అధికారభాష సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. ఏదో నామమాత్రపు అధికారాలు కూడా ఆసంఘాలకు లేకుండాచేశారు. గతంలో పనిచేసిన అధికార భాషసంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు అమలు చేస్తున్నారో, చేయకపోతే ఎందుకు చేయలేదంటూ సమీక్షలు, సమావేశాలు పెట్టి సంబంధిత అధికారులకు నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అవి అలంకారప్రాయంగా తయారయ్యాయి. ఇంతటి సుదీర్ఘచరిత్ర కలిగిన తెలుగును 1966 మే 14న ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలు, ఫైళ్లు అన్నీ తెలుగులో ఉండాలని నిర్దేశించారు. ప్రాథమిక స్థాయి నుండి తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అన్ని పక్కన పెట్టి ఇప్పుడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. ఒకటో తరగతే కాదు, అంతకుముందు రెండేళ్లనుండి ప్రారంభమయ్యే విద్యాభ్యాసంలో నర్సరీ, ఎల్‌కెజి అంటూ ఇంగ్లీషులోనే మొదలుపెడుతున్నారు. జీవిత సారాంశాన్ని వడబోసి రచించిన, సుమతీ, వేమన, దాశరథి, ధర్మపురి లక్ష్మీనర్సింహ లాంటి శతకాలు కనుమరుగైపోతున్నాయి. తెలుగుకు ఆదరణ తగ్గిపోతుందని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదన అర్థం చేసుకునేవారే లేకుండాపోయారు. ఇదంతా ఒక ఎత్తైతే ఉభయ రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్ననిర్లక్ష్యం, అశ్రద్ధ సామాన్యులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. గతంలో ఒకసారి పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. నేరాల్లో చార్జ్‌షీట్ పకడ్బందీగా తయారుచేసి న్యాయస్థానాల్లో దాఖలు చేయకపోవడం వల్ల కేసులు వీగిపోతున్నాయనే వాదనలు అప్పట్లో బాగా వినిపించాయి. దీనిపై ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ సమగ్ర అధ్యయనం చేసేందుకు క్షేత్రస్థాయిలో ఐదారువేల మందికిపైగా కింది స్థాయి పోలీసు ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించింది. ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో అభియోగ పత్రాన్ని తయారు చేయిస్తున్న విషయం ఆ అధ్యయనంలో వెలుగు చూసింది. తాను చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా బాధితులు తెలుగులో చెప్తున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో అంతగా ప్రావీణ్యత లేని కిందిస్థాయి ఉద్యోగులు తర్జుమా చేయడంలో చాలా మారిపోతున్నాయి. బాధితుల్లో చాలా వరకు ఆంగ్లభాష పరిజ్ఞానం లేకపోవడంతో చార్జ్‌షీట్‌లో ఏమిరాశారో తెలియకుండాపోయి కేసులు వీగిపోతున్నాయి. కంప్యూటర్లు వచ్చిన తరువాత మరింత సులభమైపోయింది. ఇది పోలీసు శాఖకు సంబంధించిన ఉదాహరణ మాత్రమే. ప్రజలతో నేరుగా సంబంధాలుండే రెవెన్యూ, మున్సిపల్, రవాణా వైద్యఆరోగ్యం తదితర అన్ని శాఖల్లోనూ ఇవే ఇబ్బందులు సామాన్యులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే ఎందరో బీదాబిక్కీలకే కాదు మధ్యతరగతి వర్గాలకు కూడా ఎంతోమేలు జరుగుతుంది. ఇది పాలకులకు తెలియంది కాదు. దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో కిందిస్థాయి పోలీసు అధికారులతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లోతమ ఉత్తరప్రత్యుత్తరాలను ఆయా స్థానిక భాషల్లోనే జరుపుకుంటున్నారు. తెలుగురాష్ట్రాల్లో అమలు చేయాలంటే పెద్ద కష్టం కాదు. కొత్త చట్టం కూడా చేయాల్సిన పనిలేదు. ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో న్యాయాధికారులు తెలుగులో కూడా తీర్పులిస్తున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పులను దేశంలోని ఆయా భాషల్లోకి తర్జుమా చేసి అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాంతాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబంధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్‌లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. ●

## హెచ్-1బి కొత్త విధానంతో ప్రతికూల ప్రభావం?

రామ కిష్టయ్య సంగన భట్ల

అమెరికాలో ఉన్నత నైపుణ్యాలు కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించడానికి ఉపయోగించే ప్రధాన వీసా పథకం హెచ్-1బీ. 1990లో యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన ఇమ్మిగ్రేషన్ యాక్ట్ ద్వారా ఈ వీసా ప్రవేశపెట్టబడింది. అప్పటి నుండి ఇది అమెరికా టెక్నాలజీ, ఇంజినీరింగ్, వైద్య, పరిశోధన రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతంప్రతి సంవత్సరం 85,000 హెచ్-1బీ వీసాలను జారీ చేస్తున్నారు. అందులో 65,000 సాధారణ కేటగిరీకి, 20,000 అమెరికా విశ్వవిద్యాలయాల్లో మాస్టర్స్ డిగ్రీ లేదా అంత కంటే పైచదువులు పూర్తిచేసిన వారికి కేటాయిస్తారు. గణాంకాల ప్రకారం ఈవీసాలలో దాదాపు 70శాతం వరకు భారతీయులకే లభిస్తున్నాయి. ఉదాహరణకు, 2022లో జారీ చేసిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 72.6 భారతీయులే. 2019లో జారీ చేసిన 188,123 హెచ్-1బీ వీసాలలో 131,549 భారతీయులే పొందారు. ఈ సంఖ్యలు భారతీయ ఐటీ ప్రతిభ ప్రపంచ వ్యాప్తంగా ఎంత ప్రాధాన్యం పొందిందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ వంటి ఐటీ సంస్థలు వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను అమెరికాలోని ప్రాజెక్టుల కోసం పంపుతున్నాయి. అయితే తాజాగా అమెరికా ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానం ఈ సమీకరణాన్ని పూర్తిగా మార్చే అవకాశం ఉంది. కొత్త మార్పుల ప్రకారం లాటరీ విధానానికి బదులు నైపుణ్యాలు, జీతస్థాయి ఆధారంగా వీసాలను కేటాయించనున్నారు. అంటే, ఎక్కువ జీతం ఇచ్చే ఉద్యోగదారులకు ప్రాధాన్యం లభిస్తుంది. దీనివల్ల తక్కువ జీతాలతో భారతీయులను నియమించే ఔట్‌సోర్సింగ్ కంపెనీలకు గట్టి దెబ్బ తగలవచ్చు. అలాగే వీసా గడువు పొడిగింపు కఠినతరం చేయడం, డాక్యుమెంటేషన్ ప్రక్రియను మరింత కఠినతరం చేయడం వంటి అంశాలు కూడా చేరాయి. ఈ మార్పులు భారతీయ ఐటీ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. భారతీయ ఐటీ సేవల నుండి అమెరికాకు వచ్చే ఆర్థికలాభం 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 150 బిలియన్ అమెరికన్ డాలర్లు. అమెరికాలో పనిచేస్తున్న భారతీయ ఐటీ నిపుణులు సుమారు 4.5 లక్షల మంది ఉన్నారని అంచనా. వీరి మీద వీసా పరిమితులు విధించడం వల్ల ఆర్థిక లావాదేవీలు మాత్రమే కాదు, వారి కుటుంబాల భవిష్యత్తు పైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. గ్రీన్ కార్డ్ ప్రక్రియలో భారతీయులకు ఎదురయ్యే ప్రధాన సమస్యలు వేచి చూసే కాల వ్యవధి. ప్రస్తుతం గ్రీన్‌కార్డ్ కోసం సుమారు 10-15 సంవత్సరాలు వేచి ఉండాల్సివస్తోంది. దీనివల్ల భారతీయ కుటుంబాలు అనిశ్చితి, ఆందోళనలో మునిగి పోతున్నాయి. చాలామంది ఇతర దేశాలు కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలను ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు. భారత ప్రభుత్వం ఈ విషయంపై పలు మార్లు అమెరికా అధికారులతో చర్చలు జరిపింది. 2017లో ప్రధాని నరేంద్రమోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైనప్పుడు కూడా హెచ్-1బీ వీసా సమస్య ప్రస్తావనలోకి వచ్చింది. ఇటీవల ప్రధాని మోడీ-ప్రెసిడెంట్ జో బైడెన్ సమావేశాల్లో కూడా ఇదేఅంశం ప్రస్తావనలోకి వచ్చింది. అమెరికా వీసాపరిమితులు భారతీయ ఐటీరంగాన్ని మాత్రమే కాకుండా అమెరికా టెక్‌రంగాన్నే దెబ్బతీయవచ్చని భారత్ స్పష్టంగా చెబుతోంది. ●

## ఆర్థిక ప్రగతిలో పర్యాటక రంగం కీలకం



డాక్టర్ రామకృష్ణ బండారు

ప్రపంచంలో వ్యాపార రంగాలలో పర్యాటక రంగం ఒక ప్రత్యేకమైనది. పర్యాటక రంగం ద్వారా దేశాలమధ్య సామజిక సాంస్కృతిక సంబంధాలు ఏర్పడతాయి. ఒకప్పుడు పర్యాటక రంగాన్ని దేశాల మధ్య వారధిగా, దేశ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించే ఒక మార్గంగా 'వ్యాపారేతర'దృష్టితో చూసేవారు. కానీ గడచిన కొన్ని దశబ్దాలుగా పర్యాటక రంగాన్ని పక్క వ్యాపార దృక్పథంతో చుస్తున్నారు. తమ దేశ అభివృధికి దోహదం చేసే ఒక 'వ్యాపార సేవ' గా పరిగణించి పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రదేశాలను సుందరీకరించుతున్నారు. ముఖ్యంగా విదేశీ పర్యాటకులను ఆకర్షించుటే ధ్యేయంగా దేశీయవిధానాలను సైతం సరళీకరించుతున్నారు. కారణం, విదేశీ పర్యాటకులతో విలువైన విదేశీ ద్రవ్యం లభించడమే కాకుండా దేశాలకు ఆదాయ వనరుగా ఆర్థిక వ్యవస్థకు ఇంధనంగా మారడమే. ప్రపంచంలో కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు పూర్తిగా పర్యాటక రంగం ఆదాయం పైనే ఆధారపడి ఉన్నాయి. ఒకప్పుడు పర్యాటకం ఒక 'విలాసం' కాగా ఇప్పుడు ఇది ఒక 'నిత్యవసరం', ప్రజల జీవన స్థాయిలో వచ్చిన మార్పులే దీనికి కారణంగా చెప్పుకోవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో అయితే ఇది నిత్యకృత్యం. గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక రంగంలో నమోదవుతున్న వృద్ధే దీనికి నిదర్శనం. కరోనా ముందు, కరోనా తరువాత పర్యాటకరంగం ఆకాశమే హద్దుగా దూసుకుపోయింది. వరల్డ్ బ్యాంకు డేటా ప్రకారం, 1995సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకుల సంఖ్య 1.08 బిలియన్ కాగా 2019 సంవత్సరం నాటికి పర్యాటకుల సంఖ్య 2.4 బిలియన్ చేరుకుంది. ఇక ఆదాయ పరంగానుమిగిలిన సేవ రంగాలకంటే పర్యాటక రంగం ముందంజలో ఉన్నది. 1995 సం॥లో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ఆదాయం 427.57 బిలియన్ ఉంటే అది 2019 నాటికి 1.47 ట్రిలియన్‌కు చేరుకుంది. ప్రపంచ పర్యాటక మరియు ప్రయాణ మండలి 2020 గణాంకాల ప్రకారం, 1995లో ప్రపంచ 'స్థూల జాతీయోత్పత్తిలో' ట్రావెల్ అండ్ టూరిజం రంగం వాటా సుమారు 1.5 శాతం ఉండగా అది 2019 నాటికి ఆ సంఖ్య 10.3 శాతానికి చేరుకుంది. 2019 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 330 మిలియన్ల మందికి పర్యాటక రంగంలో ఉపాధి లభించింది. ప్రతీ పది మందిలో ఒకరు పర్యాటక రంగంలో ఉపాధి పొందుతున్న వారే. ప్రత్యక్ష ఉద్యోగ కల్పన కన్నా పరోక్ష ఉపాధి కల్పన ఈ రంగం ప్రత్యేకత. ఇక పెట్టుబడుల విషయానికి వస్తే 2010లో ఈ రంగంలో సుమారు 754. 6 బిలియన్ డాలర్ల పెట్టుబడుల ప్రవాహం జరిగితే అది 2019 నాటికి 1.1 ట్రిలియన్‌కు చేరుకుంది. ఇది మొత్తం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల పెట్టుబడుల ప్రవాహంలో 4.5 శాతం.



ఈ గణాంకాలు చాలు పర్యాటక రంగం ప్రాముఖ్యతను ప్రపంచ స్థాయిలో అర్థం చేసుకోవడానికి. ఇక, మనదేశంలోను పర్యాటక రంగం చాలా కీలకమైనది. దేశ జిడిపిలో సుమారు 9 శాతం ఈ రంగం నుండే వస్తుంది. 2001 సంవత్సరంలో విదేశీ పర్యాటకుల రాక కేవలం 2.54 మిలియన్ ఉండగా అది 2019 కి 10.93 మిలియన్ కు చేరుకుంది. అదేవిధంగా, విదేశీ మారక ద్రవ్యం 2001లో 3,198 మిలియన్ ఉండగా అది 2019 కి సుమారు 30,058 మిలియన్‌కు చేరుకుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఈ రంగంలో ఎక్కువే. 2019 వరకు ఇలా దేశ ఆర్థిక వ్యవస్థకే కాక ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైతం ఇంధనంలా దోహదపడిన పర్యాటక రంగం కరోనా మహమ్మారి కారణంగా దారుణంగా దెబ్బతిన్నది. వరల్డ్ టూరిజం బారోమీటర్ 2025 నివేదిక ప్రకారం, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య 2020 సంవత్సరంలో 407 మిలియన్, 2021లో 457 మిలియన్, 2022 లో 960 మిలియన్ 2023 లో 1286 మిలియన్ కాగా 2024 నాటికి 1400 మిలియన్‌కు చేరుకుంది. గత నాలుగేళ్లలో పర్యాటక రంగం ఎంతగానో పుంజుకుంది. ఇక అంతర్జాతీయ పర్యాటక ఆదాయం కూడా 2020లో 558 బిలియన్, 2021లో 638 బిలియన్, 2022 లో 1120 బిలియన్, 2023 లో 1380 బిలియన్, 2024 లో 1,900 బిలియన్ డాలర్‌కు చేరుకుంది. అటు ఉద్యోగ అవకాశాలు కూడా పర్యాటక రంగంలో రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచ జిడిపి పర్యాటక రంగంవాటా సుమారు 10 శాతం. కరోనా తరువాత ఇండియాలో పర్యాటక రంగం గాడినపడటానికి అటు రాష్ట్ర ప్రభుత్వాల చొరవతోపాటు, ఇటు కేంద్ర ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకుంటున్నాయి. స్వదేశ్ దర్శన్ స్కీమ్ క్రింద, 71 ప్రాజెక్ట్స్ అభివృది కోసం 2022 సంవత్సరంలోలో సుమారు రూ.5500 కోట్లు కేటాయించింది కేంద్రప్రభుత్వం. అలాగే, 500 కంటే ఎక్కువ పర్యాటక ప్రదేశాలలో పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది. ఏప్రిల్ 2022లో, హెరిటేజ్ సర్క్యూట్ థీమ్ కింద మంత్రిత్వశాఖ 10కొత్త ప్రాజెక్టులను మంజూరు చేసింది. కేవలం సాంప్రదాయ టూరిజం ప్రొడక్ట్స్ కాకుండా, నిచ్ టూరిజం ప్రొడక్ట్స్‌లను డెవలప్ చేసి ఎక్స్పీరియన్స్ టూరిజంను పర్యాటకులకు అందించే విధంగా నిర్ణయాలను తీసుకుంటుంది కేంద్ర ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెల్త్ టూరిజంలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. 2023లో దేశ హెల్త్ టూరిజం మార్కెట్ 6.79 బిలియన్ డాలర్లకు చేరుకుంది. గణాంకాల ప్రకారం, ఇండియా నుండి విదేశాలు చూడ్డానికి వెళ్లే పర్యాటకుల సంఖ్య ఎక్కువ. అందుకే డొమెస్టిక్ పర్యాటక ప్రాంతాలను అభివృది చేసి 'ఇన్ బౌండ్ టూరిజం'ను పెంచేలా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుంది. కేవలం పాలసీల రూపకల్పన, కేటాయింపులతో సరిపెట్టకుండా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం తన పర్యటనల ద్వారా దేశంలోని వివిధ పర్యాటక ప్రదేశాలను ప్రమోట్ చేస్తున్నాడు. గత ఏడాది ప్రధానిమోడీ లక్షద్వీప్పు ఎందుకు సందర్శించారో, అందులోనిలక్ష్యమేంటో తెలియనిది కాదు! భారతీయ పర్యాటక ప్రాంతాల ప్రమోషన్‌లో భాగంగానే లక్షద్వీప్ స్నొర్కెలింగ్, గుజరాత్ పంచకుయ్ బీచ్ లో స్కూబా డైవింగ్ చేశారు ప్రధాని మోదీ. తద్వారా, ఆయాప్రాంతాలలో పర్యాటకుల తాకిడి పెరిగింది. అంతే కాదు, వచ్చే ఐదేళ్లలో స్విట్జర్లాండ్ను మరిపించేలా కశ్మీర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు ప్రధాని. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలవలన కశ్మీర్ ప్రాంతం పర్యాటకంగా కొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఇలా పర్యాటక రంగం అభివృద్ధి వలన ఆర్థిక వ్యవస్థ బలపడడంతో పాటు సామాజిక, సాంస్కృతిక సంబంధాలు బలపడతాయి. పర్యాటక రంగం వికసిత భారత్ 2047లో కీలకపాత్రను పోషించనుంది. ●

# గుంటూరు వార్త



## సంపద సృష్టికర్త సీఎం చంద్రబాబు: చీఫ్‌విప్ జీవీ

### బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీకి పెట్టుబడులు,పరిశ్రమలు

వినుకొండ,సెప్టెంబర్26,ప్రభాతవార్త: సీఎం చంద్రబాబునాయుడుకు సంపద సృష్టికర్త అని ఉన్న బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీకి పెట్టుబడులు,పరిశ్రమలు రాక పెరిగిందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన పెట్టుబడులు,ఉపాధి,ఉద్యోగాల కల్పనపై జీ.వీ మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో సంపద సృష్టి పెట్టుబడుల



ఆకర్షణ,యువతకు ఉపాధి,ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. జగన్ ఐదేళ్ళ అరాచక పాలనలో రాష్ట్రంలోని అనేక పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయని తద్వారా రాష్ట్ర ఆదాయంతోపాటు యువత ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున కోల్పోయారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడంతో రాష్ట్రంలో పరిస్థితులు పూర్తిగా మారాయన్నారు. మరళా పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు స్థాపించేందుకు ఏపీకి తరలివస్తున్నారంటే అది చంద్రబాబుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్ వల్లే సాధ్యమైందన్నారు. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో హైదరాబాద్,సైబరాబాద్‌లను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే అని చెప్పారు. జగన్ విధ్వంస పాలన వల్ల రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని యువతకు ఉపాధి,ఉద్యోగాలు లేకుండా చేశారన్నారు. నేడు రాష్ట్రాన్ని మరళా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన పల్నాడు,ప్రకాశం,రాయలసీయ,ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి : ఎమ్మెల్యే మాధవి



గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : ఏపి అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో జీరో ఆవర్‌లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.చిట్యాల ఐలమ్మ జయంతి రోజున ఎమ్మెల్యే రజకుల గళాన్ని అసెంబ్లీలో వినిపించారు.అధ్యక్షా,రిజర్వేషన్ లేకుండా అన్ని కులాలు సమానంగా అభివృద్ధి చెందే రోజు రావాలని నా మనస్సులో ఎల్లప్పుడూ ఉంటుంది,కానీ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన కొన్ని కులాల అభ్యున్నతికి రిజర్వేషన్ ఒక పెద్ద ఊతం అవుతోంది.జనాభాలో 6శాతం ఉన్న రజకులను 2శాతం కూడా విద్యా,ఉద్యోగ రాజకీయ అవకాశలు రావట్లేదన్న వాస్తవం మన ముందుంది అని అన్నారు.దేశంలో 17రాష్ట్రాల్లో రజకులు ఇప్పటికే ఎస్సీ జాబితాలో ఉన్నారు.రజకుల స్థితిని గమనించి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుల,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు 1985లో కేంద్రానికి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని లేఖ రాశారు అని గుర్తుచేశారు.తర్వాత 2018లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో గట్టి కృషి చేశారు.రజకుల ఆత్మగౌరవం,అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని తెలిపారు.రజక జాతి ఆశీస్సులతో చట్టసభలో మొట్టమొదటి సారి గళం విప్పే అవకాశం ఇచ్చిన నా ప్రియతమ నాయకుడు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పాదాభివందనం అని అన్నారు.రాష్ట్ర రజక జాతి బిడ్డల తరుపున రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే ప్రతిపాదనను కేంద్రానికి పంపాలని ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిని అభ్యర్థిస్తున్నాను అని విజ్ఞప్తి చేశారు. సాయుధ పోరాట యోధురాలు రజకుల గౌరవప్రతీక,వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా రాష్ట్ర రజకుల తరపున ఈ సభలో నివాళులర్పిస్తున్నాను అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు




గుంటూరు విద్య,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లోని డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్,అమరావతి బ్రాంచ్ వరల్డ్ ఫార్మాసిస్ట్ డే ను ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.కళాశాల ఐపిఏ శాఖ కార్యదర్శి,పార్మస్యూటికల్ ఎనాలిసస్ విభాగాధిపతి డాక్టర్ పి.నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ ఫార్మాసిస్ట్ డే ను పురస్కరించుకొని అంతర్జాతీయ ఫార్మసీ అసోసియేషన్ ప్రతిపాదించిన థీం ఆరోగ్యం గురించి ఆలోచించండి ఫార్మాసిస్ట్ గురించి ఆలోచించండి అని తెలియజేశారు.ఈ సందర్భంగా జిజిహెచ్ సహకారంతో కళాశాల్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ కె.తేజోమూర్తి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ఫార్మసీ విద్యతోపాటు ఏఐ,మెషిన్ లెర్నింగ్ లాంటి నూతన విషయాలను గురించి తెలుసుకోవాలన్నారు.కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు,డాక్టర్ ఎం.రాధాకృష్ణమూర్తి లు మాట్లాడుతూ భారతదేశంలో ఫార్మసీ విద్యాభివృద్ధికి డాక్టర్ మహదేవలాల్ ష్రాఫ్ చేసిన సేవలను గురించి వివరించారు.తర్వాత కళాశాల అధ్యాపకులు ముఖ్యఅతిధిన దుశ్శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,అధ్యాపకులు,విద్యార్థులు మరియు ఐపిఏ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుంటూరు కవి దనేకుల చిరస్మరణీయుడు



గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : గుంటూరు కవి సభ పేరుతో 30ఏళ్ళపాటు ప్రతి ఆదివారం సాహిత్య సభలను నిర్వహించి సాహితీవేత్తల నెందర్నో గుంటూరు వాసులకు పరిచయం చేసిన గొప్ప కవి ధనేకుల వెంకటేశ్వరరావు గుంటూరువాసుల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన గుంటూరు కవి వెంకటేశ్వరరావు జయంతి సభలో వివిధ రంగాల ప్రముఖులు,కవులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో జరిగిన ధనేకుల జయంతి సభకు ప్రముఖ కవి కొణతాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.ధనేకుల పుస్తకాలపై పలువురు సమీక్ష చేశారు.సభలో పింగళి భాగ్యలక్ష్మి,శేష ఫణిశర్మ తదితరులు ధనేకుల గేయాలను ఆలాపించారు.అవగాహన సంస్థ సభ్యులు ధనేకుల సన్నిహితుడు కెఎల్ శంకర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## అతిసార వ్యాధి నియంత్రణలో ఉంది: కలెక్టర్ అన్సారియా

గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : జిల్లాలో అతిసార వ్యాధజ నియంత్రణలో ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు.సీఎస్ విజయానంద్ శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 177కేసులు



నమోదైయ్యాయన్నారు.నగరంలో 152కేసులు,గ్రామీణ ప్రాంతం నుండి 25కేసులు నమోదు అయ్యాయని చప్పారు.జిజిహెచ్‌లో 91కేసులు చికిత్స పొందుతు న్నారని తెలిపారు.120ఆర్‌వో ప్లాంట్లను పట్టణంలో తనిఖీ చేయగా 21ప్లాంట్లలో హానికారక బ్యాక్టీరియాను గుర్తించడం జరిగిందని,వాటిని తక్షణం సీజ్ చేశామని వివరించారు.గ్రామీణ ప్రాంతంలో 140ప్రైవేట్ ఆర్‌వోప్లాంట్లను తనీఖీచేయగా 16 నీరు కలుషితం జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి అశుతోష్ శ్రీవాత్సవ,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు,ఆర్‌డిఓ ఎన్ఎస్‌కె ఖాజావలి,డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి,ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.ప్రసూన,జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగసాయికుమార్,జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక పాల్గొన్నారు.

## 28న అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండెజబ్బులు-నివారణ-చికత్స అంశంపై సభ నిర్వహించనుంది.సెప్టెంబర్ 28వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు జరిగే ఆరోగ్యసభలో కార్డియాలజిస్ట్ డాక్టర్ వివేక్ వీరంరెడ్డి ప్రధానవక్తగా పాల్గొని గుండె జబ్బులపై సమగ్ర అవగాహన కల్పిస్తారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.కావున ఆరోగ్యాభిలాషులందరూ సభకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## రాజధాని రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన సిఆర్డిఏ జిఆర్‌ఎం నోడల్ అధికారి జయశ్రీ

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 26: రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్డిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంతవాసులు, రైతుకూలీలు తమ అర్జీలను గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(బిళిలీ) నోడల్ అధికారి పి.జయశ్రీ గారికి అందజేశారు. అర్జీదారులు అందజేసిన అర్జీలను





సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తామని నోడల్ అధికారి గారు అర్జీదారులకు తెలియజేశారు. సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన ఫిర్యాదులలో పలు ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని, సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని నోడల్ అధికారి గారు సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. గ్రీవెన్స్ డేలో 28 ఫిర్యాదులు వచ్చాయన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి: 1.అమరావతిలో భూమి వ్యవహారాలు = 23 2. సామాజిక సంక్షేమం(ఇంజినీరింగ్) = 3 3. కాంట్రాక్టర్ గ్రీవెన్సులు = 1 4. ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ = 1 గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, పి.పద్మావతి, బి. శ్రీనివాస నాయక్, జి. భీమారావు, కె.ఎస్.భాగ్యరేఖ, ఎం.శేషిరెడ్డి, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. మధుసూధనరావు, సిఆర్డిఏ సామాజిక సంక్షేమ విభాగ దీదిదీవీ బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కృపాదాస్‌కు ఉత్తమ అధికారి పురస్కారం

### -ప్రతిభకు పట్టం పట్ల పలువురు ప్రశంసలు
### -భవిష్యత్తులో మరెన్నో పదవులు వరిస్తాయి..
### -అవార్డు ప్రదాన మహోత్సవంలో పలువురు వక్తల ప్రశంస

గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 26: నిబద్ధతతో చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు వి.డి.వి.కృపాదాస్ కు ఉత్తమ అధికారి అవార్డు లభించడం పట్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాదులో ఉమ్మడి రాష్ట్రాల సీడ్స్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



ఉత్తమ అధికారి పురస్కారాన్ని అందుకున్నారు. కృపా దాస్ ప్రతిభకు ప్రతిఫలంగానే ఈ అవార్డు లభించిందని పలువురు ప్రశంసించారు. అవార్డును ఎంతో నిబద్ధతతో పనిచేసే కృపాదాస్ కు ఇటువంటి అవార్డులు మరెన్నో వరిస్తాయని అవార్డు ప్రధాన మహోత్సవంలో పలువురు వక్తలు కొనియాడారు. వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నిబద్ధతకు నిలువుటద్దం...ప్రతిభకు ప్రతిరూపమైన కృపాదాస్ ఈ గౌరవ ప్రదమైన అవార్డును అందుకోవడం గర్వకారణం అన్నారు. రైతులకు విశేష సేవలు అందిస్తూ రైతు ఆత్మ బంధువుగా పేరుందిన కృపాదాస్ అవార్డు రావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు.వ్యవసాయ శాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న కృపాదాస్ కు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకున్న కృపాదాస్ ను వేద సీడ్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు.


## అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరియాలి

### -వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 26: అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో విరాజిల్లాలని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రుల



ఉత్సవాలలో భాగంగా గోరంట్లలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సొసైటీ ( పెద్దగుడి ) సన్నిధిలో అన్నపూర్ణ దేవి అలంకారణలో ఉన్న అమ్మవారిని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ దర్శించుకున్నారు. వేద పండితులు ధర్మచరణ్ కు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో శుభకార్యమని అమ్మవారి ఆశీస్సులు అందరూ



పొందాలని ఆకాంక్షించారు సమాజం మంచి దిశగా నడవాలని. దసరా పండుగా విజయానికి, ధర్మానికి, సత్యానికి ప్రతీక అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, సుఖ సంతోషాలు, సౌభాగ్యం నిండాలని ప్రార్థించారు ఈ పండుగా మనకందరికీ మంచి మార్గాన్ని చూపే శక్తి కలిగించాలని, సమాజం శ్రేయస్సు , జీవన విధానంలో ధర్మం పాటించాలని ధర్మచరణ్ పిలుపునిచ్చారు. అమ్మవారి కృపతో అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానన్నారు. దేవస్థానం ఆవరణలో బతుకమ్మ సంబరాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా!! పి. చంద్రశేఖర్, దేవస్థాన చైర్మన్ కంచర్ల ఆంజనేయులు , అధ్యక్షులు యర్రంశెట్టి శెట్టివేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి గజవల్లి శివన్నారాయణ , కోశాధికారి దేవరశెట్టి సురేష్ , ఉపాధ్యక్షులు దేవరశెట్టి (చిన్ని )సత్యనారాయణ, ఆళ్ల శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఏపీ సిఆర్డిఏ సౌజన్యంతో 29న తుళ్లూరులోని సిఆర్డిఏ స్కిల్ హబ్ కేంద్రంలో 'జాబ్ మేళా'

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 26: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏపీ సిఆర్డిఏ సౌజన్యంతో ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటల నుంచి తుళ్లూరులోని సిఆర్డిఏ స్కిల్ హబ్ కేంద్రంలో "జాబ్ మేళా(స్పెషల్ డ్రైవ్)" నిర్వహించనున్నారు. ఈ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు అమరావతి పరిసర ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతోంది. ఈ జాబ్ మేళాలో గిగేజు ఇండియా, భవ్య హెల్త్ సర్వీసెస్, మొక్సి ఐటీ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటున్నాయి. సివిల్ ఇంజినీర్, అకౌంటెంట్, సూపర్‌వైజర్, ఆఫీస్ అసిస్టెంట్స్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతోంది. శీశీది, డిగ్రీ(బీకామ్), బీటెక్(సివిల్ ఇంజినీరింగ్) పూర్తి చేసిన అభ్యర్థులు ఈ స్పెషల్ డ్రైవ్ జాబ్ మేళాకు హాజరుకావచ్చు. ఈ జాబ్ మేళా ద్వారా రాజధాని ప్రాంత యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. స్పెషల్ డ్రైవ్ జాబ్ మేళాకు సంబంధించిన పూర్తి వివరాలకు గ్రామంలోని సిఆర్డిఏ ఫెసిలిటేటర్‌ను సంప్రదించవచ్చు లేదా శంకర్ 9848424207, శ్రీకర్ 9963425999 నెంబర్లలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటలోపు కాల్ చేయవచ్చు. జాబ్ మేళాలో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు నైపుణ్యం పోర్టల్ https://naipunyam.ap.gov.in/లో నమోదు చేసుకొనవలెను.

## 'మిస్ ఇండియా' పోటీల్లో సత్తెనపల్లి సుందరి ప్రియదర్శినికి తృతీయ స్థానం

సత్తెనపల్లి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణానికి చెందిన అమూల్య ప్రియదర్శిని మిస్ ఇండియాగా పోటీల్లో మూడవస్థానంలో నిలిచారు. గోవాలో జరిగిన ఈ అందాల పోటీల్లో ఆమె పాల్గొన్నారు. ప్రపంచ మిస్ యూనివర్స్ పోటీల్లో ఇండియా నుండి ఆమె



పాల్గొననున్నారు. గతంలో 'మిస్ హైదరాబాద్'గా ఆమె ఎంపికయ్యారు. ఆమె తాతయ్య చిలుకా రమేష్ సహాయ లేబర్ ఆఫీసర్‌గా పని చేశారు.

## కేంద్ర మంత్రి ఆకస్మిక తనిఖీ

గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : తక్కెళ్ళపాడు వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్,స్తంభాల గరవులోని వాటర్ ట్యాంక్‌లను కలెక్టర్ అన్సారియా తోకలసి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఫిల్టరేషన్ ప్రక్రియను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ట్రీట్‌మెంట్ బెడ్ పరిశీలన యంత్ర పరికరాలతో పనిచేసే విధానాన్ని ఆయన



పరిశీలించారు.అనంతరం స్తంభాల గరువు లోని వాటర్ ట్యాంక్ పైవరకు అధికారులతో కలసి వెళ్ళి పరిశీలించారు.ఇటీవల నిర్మించిన వాటర్ ట్యాంకు గల ఇనుప మెష్‌ల మరమ్మత్తులు చేయించి పక్షులు వెళ్లకుండా పడి చనిపోకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు,జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ,జనసేన గుంటూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం: ఏపి ఐడిసి చైర్మన్ 'దేగల'



గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 26,ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ ఏర్పడిన నాటినుండి ఎన్నో పరిశ్రమల ఏర్పాటుకు తగిన కృషి చేసిందని చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు.వర్చువల్‌గా నిర్వహించిన బోర్డు మీటింగ్‌లో చైర్మన్ దేగల ప్రభాకర్ పాల్గొన్నారు.దేగల ప్రబాకర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఏపిఐడిసి కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.నిర్వీర్యం అయిన కార్పొరేషన్ ను మళ్ళీ గాడిలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ తగిన కృషి చేయాలని బోర్డు డైరెక్టర్లకు చైర్మన్ ప్రభాకర్ సూచించారు.కూటమి ప్రభుత్వం అదికారంలోనికి వచ్చిన నాటినుండి అనేక మంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత చూపిస్తున్నారన్నారు.ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను కూటమి ప్రభుత్వం భారీ రాయితీలను ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు,రాష్ట్రమంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో కార్పొరేషన్ ఎండి రఘునాథ్,డైరెక్టర్లు పండితి మల్హోత్రా,బాలభారతి మట్టపర్తి,జలకం రాజారావు,మనోజ్‌కుమార్,భీమిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప వర్గీకరణతో ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో సామాజిక న్యాయం

గుంటూరు విద్య,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : ఎస్సీల ఉప వర్గీకరణ అంశాల్లో గ్రూపు 2లో ఉన్న మాదిగ,మాదిగ ఉపకులాల అభ్యర్థులకు ఉపాధ్యాయ నియామక మెగా డిఎస్సీలో 1633మంది మాదిగలు డిఎస్సీలో వర్గీకరణ అమలుతో ఉద్యోగ అవకాశాలు పొందారని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పండుగ వాతావరణంలో నిర్వహించిన నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో వివిధ జిల్లాలనుండి వచ్చిన మాదిగ ఉపాధ్యాయ అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడం చాలా ఆనందాన్ని సంతోషాన్ని వారి కుటుంబాల్లో నింపిందని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.

## జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల్లో ఘనంగా ఫ్రెషర్స్ డే

గుంటూరు విద్య,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల్లో నూతనంగా ప్రవేశం పొందిన ప్రథమ సంవత్సర విద్యార్థులను ఆహ్వానిస్తూ జరిగిన "ఫ్రెషర్స్ డే" వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా బాపూజి కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు,గౌరవాతిధిగా కళాశాల సెక్రటరీ కర్పూరపు సూర్యనారాయణలు విచ్చేశారు. కార్యదర్శి రామకృష్ణప్రభు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1958లో బాపూజి కమిటీగా ఏర్పాటైన ఈ ప్రాంగణం దినదినాభివృద్ధి చెందుతూ 1999లో డిగ్రీస్థాయిలో విస్తరించడం ఎంతో గర్వించదగిన విషయమన్నారు.కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ చదువుకొనుట ద్వారా సంస్కారం,వినయవిధేయతలు, గౌరవమర్యాదలు ఏర్పడతాయన్నారు.అనంతరం గతేడాది 4,2సెమిస్టర్‌లలో అత్యధిక మార్కులతో టాపర్స్‌గా నిలిచిన 9మంది విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు సన్మానం చేశారు.మొదటి సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు విచ్చేసిన అతిథులచే బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో సుభద్ర,కవిత,రమాదేవి,గుంటూరు చలమయ్య, అధ్యాపకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశీయ వైద్యుల గుర్తింపునకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత

గుంటూరు విద్య,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : గత 10ఏండ్లుగా ప్రధాని నరేంద్రమోడీ సారధ్యంలోని ఆయుష్ విభాగం ద్వారా అలోపతి వైద్యానికి దీటుగా సాంప్రదాయ దేశీయ వైద్యం,వైద్యుల ప్రాధాన్యతను గుర్తించి వాటి పునరుజ్జీవానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆ క్రమంలో రాష్ట్ర ఔషధ మరియు సుగంధ మొక్కల బోర్డు దేశీయ వైద్యుల వివరాలను వారి నైపుణ్యాలను సేకరించి అందించే బాధ్యతను తమ సంఘానికి అప్పగించిందని ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "వైద్య" నామాల శ్రీనివాసరావు పేర్కొన్నారు.స్థానిక అరండల్‌పేట లోని ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్యసంఘం రాష్ట్ర కార్యాలయంలో అత్యవసరం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైద్య శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల తమ సంఘం ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొన్న అనంతరం రాష్ట్ర ఔషద సుగంధ మొక్కల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏ.చంద్రశేఖర్ సంఘం చేస్తున్న కార్యక్రమాలకు సంతోషం వ్యక్తంచేస్తూ వారు చేసిన సూచనలు,ఆదేశాల మేరకు తమ సంఘ నాయకులు త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా మండల కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి ఫార్మెట్ ద్వారా సంబంధిత వైద్యుల వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేశారు

## 22ఎ(1)సి నిబంధనలతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

### - అసెంబ్లీ జీరో అవర్‌లో ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి' గళం

చిలకలూరిపేట, సెప్టెంబర్26, ప్రభాతవార్త: 22ఎ(1)సి నిభందనల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా లక్షలమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అసెంబ్లీ జీరో అవర్‌లో మాజీమంత్రి, చిలకలూరిపేట



శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా చిలకలూరిపేట పట్టణంలో 50శాతం మంది నిర్మించుకున్న ఇళ్లు ఈ సమస్యల వల్ల రిజిస్ట్రేషన్ కాకుండా ఆగిపోయాయని, వాటిని వారసులకు ఇచ్చే అవకాశం కూడా లేకుండా పోతుందని బాదపడుతున్నారని వివరించారు. సమస్య పరిష్కారానికి గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవాదాయ, న్యాయ, రెవెన్యూశాఖ మంత్రులతో ఒక సబ్‌కమిటిని వేశారని అన్నారు. కానీ సమస్య పరిష్కారం ఇంకా కొలిక్కి రాలేదని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వివరించారు. కమిటి విచారణ ఏ దశలో ఉందో, సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందో, ప్రజల ఇబ్బందులు ఎప్పటికి పరిష్కారం అవుతాయో వారికి తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. సమస్య 22(ఎ)కు, ఫ్రీహోల్డ్ భూములకు సంబందించి కాదని, సర్వీస్ ఇనాం భూములదని ప్రత్తిపాటి చెప్పారు. 22ఎ (1)సి సమస్య ప్రభుత్వం సకాలంలో పరిష్కరించకుంటే ప్రజలు తీవ్ర ఆందోళనలతో నిరసన వ్యక్తం చేసే అవకాశం ఉందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. చిలకలూరిపేట పట్టణంలో నివసించే ప్రజలలో సగానికి పైగా ఈ సమస్య ఎదుర్కొంటున్నారని, భూములలో నివాసం ఉంటూ కూడా సంతోషంగా లేరని, ఎప్పుడు ఏమవుతుందోనని ఆందోళనలో ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు. సమస్య ఎప్పటికి పరిష్కారం అవుతుందో తెలియచేయవలసినదిగా సభ ద్వారా ప్రభుత్వాన్ని ప్రత్తిపాటి కోరారు.

**గత ప్రభుత్వంలో స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై నిగ్గు తేల్చండి**
**: అసెంబ్లీలో పిటీషన్ అందించిన ప్రత్తిపాటి**

2019-24 మధ్యకాలంలో రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్‌లో జరిగిన అక్రమాలు, అవినీతిపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరపాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం శాసనసభలో పిటీషన్ అందచేశారు. జగన్ హయంలో జరిగిన అవినీతిలో ఇది కేవలం ఆవగింజంత మాత్రమేనని ప్రత్తిపాటి చెప్పారు. ఆనాడు ఎపి స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ పరిధిలో జరిగిన పలు అవకతవకలు, అవినీతి టెండర్ల వ్యవహారాన్ని ప్రత్తిపాటి సభ దృష్టికి తీసుకువెళ్లారు. నాసిరకం డస్ట్‌బిన్‌లు కొనుగోలు, ట్రైసైకిళ్లు, ఈ ఆటోల కొనుగోళ్లు, లెగసి వ్యర్ధాలు, బయో రెమిడేషన్, బయో మైనింగ్ పనులు ఎంపిక, నిర్వహణలో జరిగిన అక్రమాలు, అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రత్తిపాటి సభద్వారా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే చిలకలూరిపేటకు చెందిన జ్ఞానేశ్వరి ఫౌండేషన్ సంస్ధ స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ పరిధిలో చేసిన దోపిడిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, పనులు చేయకుండానే చేసినట్లుగా రికార్డులు సృష్టించి సదరు సంస్ధ ప్రజల సొమ్ము దిగమింగిన వైనం రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ప్రత్తిపాటి అసెంబ్లీలో అభిప్రాయపడ్డారు.

## మెగా డీఎస్సీతో నిరుద్యోగ యువత కలలు సాకారం : 'జనసేన' నేత బాలాజీ



చిలకలూరిపేట, సెప్టెంబర్26, ప్రభాతవార్త: మెగా డీఎస్సీ 2025తో నిరుద్యోగ యువత కలలు సాకారం అయ్యాయని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే మొదటి సంతకం చేసి, నేడు నియామకపత్రాలు కూడా అందచేశారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక కల అని, టీచర్ ఉద్యోగం సాధించడమనేది కొన్ని లక్షలమంది నిరుద్యోగుల జీవితాశయం అని తెలిపారు. అలాంటి వారి లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రజాప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వెల్లడించారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఉద్యోగాలు భర్తీలేక, ప్రైవేటు కంపెనీలలో ఉపాధి అవకాశాలు దొరకక యువత నిరాశ, నిస్పృహలలో కూరుకుపోయారని బాలాజీ గుర్తుచేశారు. విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని ఆరోపించారు.

## స్వచ్ఛతా, శుభ్రత ప్రజల జీవనవిధానం కావాలి : మున్సిపల్ చైర్మన్ రఫాని

చిలకలూరిపేట, సెప్టెంబర్26, ప్రభాతవార్త: స్వచ్ఛత, శుభ్రత ప్రజల జీవనవిధానం కావాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలియచేశారు. శుక్రవారం పట్టణంలోని రెండవ డివిజన్ పరిధిలోని కెబిరోడ్‌లో స్వచ్ఛతాహిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కమీషనర్ పి శ్రీహరిబాబులు స్వయంగా చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. సిబ్బందితో కలసి ప్లాస్టిక్




వ్యర్ధాలను తొలగించారు. చైర్మన్ రఫాని మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిచడానికి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన చుట్టుప్రక్కల వాతావరణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన భాద్యత అందరిపై ఉందని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ చర్యలతో అనేక వ్యాధులను దూరంగా పెట్టి డెంగీ, మలేరియా వంటి జబ్బులనుండి రక్షించుకోవచ్చునని, అలాగే నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని పేర్కొన్నారు. భారీ వర్షాల సూచనలు దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు మాట్లాడుతూ స్వచ్ఛతాహిసేవ కార్యక్రమం స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా అమలవుతుందని తెలిపారు. సెప్టెంబర్ 17నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు అక్టోబర్2 గాంధి జయంతి వరకు కొనసాగుతాయని వివరించారు. పట్టణంలో ఎక్కడైతే చెత్తకుప్పలు ఉన్నాయో వాటిని తొలగించడం, డ్రైన్లు శుభ్రం చేయడం, స్ప్రేయింగ్ మరియు ఫాగింగ్ పనులు చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పారిశుధ్య అధికారులు సిహెచ్ రమణరావు, సునీత, సచివాలయ పారిశుధ్య కార్యదర్శులు, పారిశుధ్య మేస్త్రీలు, పురప్రముఖులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డును పరిశీలించిన కౌన్సిలర్ సుజాత



చిలకలూరిపేట, సెప్టెంబర్26, ప్రభాతవార్త: పట్టణంలోని 38వ వార్డు పోలిరెడ్డిపాలెంనందు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. వాటిని ఆ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీమంత్రి, స్ధానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఈ రోడ్డు పనులు పరిశీలిస్తున్నామని, అభివృద్దే లక్ష్యంగా పనిచేసే నాయకుడు ప్రత్తిపాటి నియోజకవర్గ నాయకుడిగా దొరకటం ఇక్కడ ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జంగా వినాయకరావు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుడు శశికుమార్ సమక్షంలో పార్టీలో చేరిక



చిలకలూరిపేటటౌన్, సెప్టెంబర్26, ప్రభాతవార్త: నియోజకవర్గానికి చెందిన సింగారెడ్డి శేషాద్రిరెడ్డి బిజెపి నాయకుడు వరికూటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశికుమార్ సమక్షంలో బిజెపిలో శుక్రవారం చేరారు. అతనికి జిల్లా అధ్యక్షుడితో పాటు అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్‌నారాయణ, బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి బుచ్చిబాబు, రాష్ట్ర కార్యదర్శి యం హనుమంతరావు, జిల్లా ఇన్‌చార్జి కె శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కె పవన్‌కుమార్ గాంధి, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శివనాగేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, జిల్లా కార్యదర్శి, జిల్లా కార్యదర్శి గట్టా హేమకుమార్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపవరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



నాదెండ్ల, సెప్టెంబర్26, ప్రభాతవార్త: బిజెపి సేవా ప్వాడ్ పక్షోత్సవాలలో భాగంగా మండలంలోని గణపవరం గ్రామంలో శుక్రవారం బిజెపి నాయకులు పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల సేవా పక్వాడ్ ఇన్‌చార్జి, అసెంబ్లీ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ ఉపాధ్యక్షుడు దండా వెంకట శ్రీనివాసకుమార్, బిజెపి నాయకులు పొత్తూరి బ్రహ్మానందం, ఆలా శివకోటిరెడ్డి, నాతాని రామకృష్ణయ్య, నాగండ్ల వీరయ్య, నల్లబోతు రంగారావు, లాజర్, చిన కొండయ్య, రమావత్ నాయక్, శ్రీను వర్మ, రామాంజనేయులు, రమణి, ఎస్తేరమ్మ, రాజు, వెంకటాచారి పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## రోడ్డు ప్రమాదాల తీవ్రతపై గోడ పత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్




నరసరావుపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల తీవ్రతపై అవగాహన కల్పిస్తూ జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా శుక్రవారం గోడ పత్రికలను స్థానిక కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమానికి రోడ్డు సేఫ్టీ ఎన్జీవో అధ్యక్షులు ఆర్.కె.దుర్గపద్మజా కలెక్టర్‌కు గోడ పత్రికలలో ప్రచురించిన అంశాలను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా అంశాలు ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. సీటు బెల్టు పెట్టుకొని వాహనాలను నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదమన్నారు. రోడ్డు ప్రమాదంతో కుటుంబం మొత్తం వీధిన పడుతుందని కలెక్టర్ కృతికాశుక్లా తెలియజేశారు.

## జీఎస్టీ తగ్గింపుతో మెరుగుపడిన ప్రజల ఆర్ధిక పరిస్థితి : 'కొమ్మాలపాటి'




నరసరావుపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : జీఎస్టీ తగ్గింపుతో ప్రజల ఆర్థిక పరిస్థితి ఎంతో మెరుగుపడుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు కిరాణా, మెడికల్, ఎలక్ట్రానిక్ పలు దుకాణాలను సందర్శించి జీఎస్టీపై వారు అవగాహన కల్పించారు. టిడిపి నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, కొట్టా కిరణ్, కూరపాటి హనుమంతురావు, షేక్ రఫీ, కుమ్మెత కోటిరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాపారులతో మాట్లాడుతూ తగ్గించిన జీఎస్టీ అమలకు వ్యాపారులు సహకారం అందించాలని కోరారు. ఇచ్చిన హామీలలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తిలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటివి అందించారని గుర్తు చేశారు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించే చర్యలను ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకుంటున్నారని కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.

## బాలకృష్ణ వ్యాఖ్యలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు : డాక్టర్ 'గోపిరెడ్డి'



నరసరావుపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ప్రజలు అసహ్యించుకుంటున్నారని, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌పై, వివాద రహితుడైన మెగాస్టార్ చిరంజీవిపై నోటికి వచ్చినట్లు మాట్లాడటం దారుణమన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిరంజీవిని కుటుంబసమేతంగా ఇంటికి పిలిచి వారితో కలిసి భోజనం చేసి ఆప్యాయంగా మాట్లాడి సినిమా సమస్యలపై హుందాగా అప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వై.ఎస్.జగన్ చర్చించారని గుర్తు చేశారు. ఇదే విషయాన్ని చిరంజీవి సైతం తన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. బాలకృష్ణ దారుణమైన వ్యాఖ్యలు జనసేన నాయకులు, కార్యకర్తలకు వినిపించలేదా అని ప్రశ్నించారు. బాలకృష్ణ తన ఇంట్లో కాల్పులు జరిపితే అప్పటి సిఎం వై.ఎస్. ఎంతో హుందాగా వ్యవహరించారని గుర్తు చేశారు. తనకు మెంటల్ ఉందని యర్రగడ్డ పిచ్చి ఆసుపత్రి నుండి సర్టిఫికెట్‌ను బాలకృష్ణ తెచ్చుకొని ఆ కేసు నుండి బయటపడ్డారన్నారు. వై.ఎస్.కుటుంబం ఎటువంటి తీరును చూపింది అందరికీ తెలుసన్నారు. విశాఖపట్నంలో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలని జగన్ కోరుకున్నారని గుర్తు చేశారు. తక్షణమే బాలకృష్ణ వ్యాఖ్యలు రికార్డుల నుండి తొలగించాలని, మద్యం సేవించి అసెంబ్లీకి వచ్చే బాలకృష్ణ వంటి వారి కోసం బ్రీత్‌ఎనలైజింగ్ వంటి పరీక్షలు చేసి లోపలికి పంపాలన్నారు. అదే విధంగా తక్షణమే బాలకృష్ణ క్షమాపణ చెప్పాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, పి.వెంకట్రావు, తన్నీరు శ్రీనివాసరావు, అచ్చి శివకోటి, శ్రీకాంత్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్‌టి తగ్గింపు పై వ్యాపారులు ప్రజలకు అవగాహన కల్పించాలి

నరసరావుపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వస్తువులు, మందులపై తగ్గించిన జిఎస్‌టి వివరాలను తెలియజేస్తూ ప్రతి వ్యాపారి షాపులలో డిస్‌ప్లే బోర్డులు పెట్టాలని రాష్ట్ర



జిఎస్‌టి జాయింట్ కమిషన్ జాన్ స్టీవెన్ అన్నారు. శుక్రవారం స్థానిక జిఎస్‌టి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కేవలం రెండు స్లాబ్‌లుగా మాత్రమే జిఎస్‌టి ఉందన్నారు. జిఎస్‌టిని తగ్గించకుండా ఎవరైనా అమ్మకాలు జరిపితే స్థానిక కార్యాలయంలో, టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. సెప్టెంబర్ 22 నుండి తగ్గిన జిఎస్‌టితోనే వస్తువుల విక్రయాలు జరపాలన్నారు. జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా దసరా నుండి దీపావళి వరకు ప్రచార కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జిఎస్‌టి హెల్ప్ డెస్క్‌ను అందుబాటులో ఉంచాలని జాయింట్ కమిషనర్ జాన్ స్టీవెన్ సూచించారు.

## ఎంఏఎం విద్యాసంస్థల్లో ఘనంగా ఫ్రెషర్స్‌డే

నరసరావుపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : ఎంఏఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డైరెక్టర్ దరువూరి శ్రావ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖులు కె.నాసరయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు స్క్రీన్ సమయాన్ని తగ్గించుకొని స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. పుస్తకాల వైపు మాత్రమే విద్యార్థులు ఆలోచన



చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఇసి కళాశాలకు జాతీయస్థాయి గౌరవం

నరసరావుపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో జాతీయస్థాయిలో అరుదైన గౌరవం లభించింది. ఫైనల్‌ఇయర్ విద్యార్థులు




జాతీయస్థాయిలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మకమైన సి.సి.టీవీ సర్వేలెన్స్ సెక్యూరిటీ హ్యాక్‌థన్ - 2.0లో ఫైనల్‌లో ఎంపిక కావడం సంతోషంగా ఉందని కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ తెలిపారు. శుక్రవారం విద్యార్థులను అభినందించి ఆయన మాట్లాడారు. తమ విద్యార్థులు కోమలి, జయవిజయ, రాజశేఖర్‌లు సభ్యులుగా ఉన్న టీమ్‌కు టాప్ -12 ఫైనల్ లిస్టులో స్థానం దక్కిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా 700లకు పైగా టీములు పాల్గొన్నట్లు తెలిపారు. బ్యూరోఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ హోంశాఖ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయని కార్యదర్శి మిట్టపల్లి రమేష్ తెలియజేశారు. ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాలువలో యువకుని మృతదేహం

నరసరావుపేట క్రైం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : గుర్తు తెలియని యువకుని మృతదేహాన్ని ఇస్సపాలెం - జొన్నలగడ్డ వైపు వెళ్ళే బైపాస్ రోడ్డులో స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గ్రామీణ ఎస్.ఐ.చల్లా కిషోర్ సంఘటనా స్థలానికి చేరుకొని కాలువ నుండి బయటకు తీశారు. బైపాస్ రోడ్డులోని నీటి కుంట నుండి బయటకు తీసిన మృతదేహం వయస్సు 30-35 మధ్య ఉంటుందన్నారు. కుడి, ఎడమ చేతులపై పచ్చబొట్టు ఉందన్నారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో స్వచ్ఛ ఉత్సవ్ ర్యాలీ

రొంపిచర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో స్వచ్ఛ ఉత్సవ్ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల్లో కొనసాగింది. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం కొనసాగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవభూషణ్‌రావు తెలిపారు. ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించారు. అధ్యాపకులు మురళీకృష్ణ, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీ



వినుకొండ, సెప్టెంబర్26, ప్రభాతవార్త: పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో వ్యవసాయాధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనధికారికంగా పురుగు మందుల నిల్వలు, దిగుమతులు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఏడిఏ రవికుమార్ నేతృత్వంలో ఉదయం నుంచి పలు పురుగు మందుల దుకాణాలు, ట్రాన్స్‌పోర్టు కార్యాలయాల్లో విస్తృత తనిఖీలు చేశారు. మండల ఏవో వరలక్ష్మి, బొల్లాపల్లి, ఈపూరు ఏవోలు పాల్గొన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా విక్రయాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించారు.

## బ్రాహ్మణపల్లిలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



వినుకొండ, సెప్టెంబర్26, ప్రభాతవార్త: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ పి.ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. సరోజిని, శివనాగ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రులు

వినుకొండ, సెప్టెంబర్26, ప్రభాతవార్త: పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఐదవ రోజు అమ్మవారు లలితాదేవిగా భక్తులకు దర్శనమించారు. అమ్మవారికి సహజసిద్ధమైన చెరుగుగడలతో ప్రత్యేక అలంకరణ చేశారు. బాలికలచే ప్రత్యేక భరతనాట్యం, కళ్యాణ మండపం ఆవరణలో మహిళలతో కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పది రోజుల పాటు జరిగే అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, కుంకుమార్చనలు, పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బొన్నలగడ్డ బాబ్జి, గౌరవ అధ్యక్షులు తాతా వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల అమర్నాధ్, రెడ్డినగేష్‌బాబు, కోశాధికారి పెండ్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**నూజెండ్లలో:** మండలంలోని రవ్వారం గ్రామ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమించారు. భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రధానాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సమావేశం

నకరికల్లు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సమావేశాన్ని పల్నాడు జిల్లాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 27న సోమవారం సాధారణ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మానం సుబ్బారావు, ఆదెయ్య, కోశాధికారి ఎం.ఎస్.ఆర్.కె.ప్రసాద్, జాయింట్ సెక్రటరీ పి.నాగభూషణం తెలియజేశారు. సమావేశంలో పెన్షనర్ల సమస్యపై చర్చించడంతో పాటు నూతన కార్యవర్గాన్ని కోన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## తెదేపా నేత బాజీకి ఎమ్మెల్యే 'కన్నా' పరామర్శ



సత్తెనపల్లి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : నకరికల్లు మండలంలోని కుంకలగుంట గ్రామంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీచౌదరిని శుక్రవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. వారి వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య ఉన్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన బాజీచౌదరిని పరామర్శించి వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కన్నా వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## బాలకృష్ణ వ్యాఖ్యలపై చిట్టా విజయభాస్కరరెడ్డి ఖండన



సత్తెనపల్లి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : శాసనసభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ చిట్టా విజయభాస్కరరెడ్డి శుక్రవారం ఖండించారు. శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి గురించి పూర్తిగా అభ్యంతరకర భాషలో మాట్లాడటం దారుణమన్నారు. హీరో చిరంజీవిని పట్టుకొని వాడు వీడు అంటూ సంబోదించడం బాధాకరమన్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలను జనసేన నాయకులు కనీసం ఖండించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రశ్నించడానికి వచ్చిన నాయకుడు పవన్‌కళ్యాణ్ డిప్యూటీ సిఎం పదవిలో ఉండి ఎందుకు మాట్లాడలేదన్నారు. మద్యం సేవించి అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడితే కనీసం నోరెత్తి మాట్లాడలేదని చిట్టా విజయభాస్కరరెడ్డి విమర్శించారు.

## కొత్త టీచర్లకు 'జనసేన' నేతల అభినందన

రాజుపాలెం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : నూతనంగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వారికి జనసేన నాయకులు కేదారి రమేష్ శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి సంతకం మెగా డిఎస్సీపై పెట్టారన్నారు. విద్యాశాఖామంత్రిగా లోకేష్ రికార్డుస్థాయిలో డిఎస్సీ నిర్వహించడం జరిగిందన్నారు. టీచర్లు నైతిక విలువలను విద్యార్థులకు బోధించాలన్నారు. నవంబర్‌లో టెట్ టీచర్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. సమావేశంలో ఎస్.టి.సెల్ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సకినాల ధర్మారావు, చిట్టెంశెట్టి గోపి, గోదూరి గంగారావు పాల్గొన్నారు.

## టెంపుల్ టౌన్‌గా అమరావతిని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే ప్రవీణ్

అమరావతి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : టెంపుల్ టౌన్‌గా అమరావతిని అభివృద్ధి చేస్తామని శాసనసభలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అమరావతి టౌన్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌తో పాటు దేవాలయానికి నిద్ర చేసేందుకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక భవనం నిర్మిస్తామన్నారు. దేవాదాయశాఖామంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని అమరేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించాలని కోరడం జరిగిందని ఎమ్మెల్యే ప్రవీణ్ తెలియజేశారు.

## అచ్చంపేట పిహెచ్‌సిలో వైద్యుడిని సస్పెండ్ చేయాలని ధర్నా



పెదకూరపాడు, (అచ్చంపేట) సెప్టెంబరు 26 ప్రభాతవార్త : అచ్చంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత ఆదివారం నిర్లక్ష్యపు మృతిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అచ్చంపేటలో 108 అంబులెన్స్ సౌకర్యం ఉందన్నారు. అయితే 30 కిలో మీటర్ల దూరంలో మాదిపాడు ప్రాంతంలోని గిరిజన తండాలలో ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతుందన్నారు. మాదిపాడు గ్రామ కేంద్రంగా మరో 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు డిఎం అండ్ హెచ్‌ఓ పద్మావతికి వినతిపత్రం అందజేశారు.

## మండలంలో దసరా ఉత్సవాలు

పెదకూరపాడు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : మండలంలోని లగడపాడు రోడ్డులోని అమ్మ బస్టాండ్ సెంటర్‌లో శ్రీలక్ష్మిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి ఏడాది తొమ్మిది రోజుల పాటు భక్తులు అమ్మవారిని పూజిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ చేశారు. అదే విధంగా అమరేశ్వరస్వామి దేవస్థానంలోని బాల చాముండేశ్వరి అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

## కృష్ణానది వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొల్లిపర, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త): కృష్ణానది వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. కొల్లిపర మండలం బొమ్మువానిపాలెం, అన్నవరంపాలెం లంక గ్రామాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. లంక గ్రామాల ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. కృష్ణానది వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నదిని దాటుతకు ప్రయత్నించరాదని



విజ్ఞప్తి చేశారు. దాదాపు 4లక్షల క్యూసెక్కుల నీరు వస్తుందని తెలిపారు. నదిలో ఈతకు వెళ్లడం, దుస్తులు ఉతకడానికి వెళ్లడం వంటి పనులు చేయరాదని సూచించారు. అధికారులు, సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించాలని అన్నారు. పంటల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వర్షాలు, వరదల వలన నీటి నిలువ ఉండకుండా చూడాలని, పారిశుద్యం పాటించాలని పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరం మేరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, ఇన్‌చార్జ్ తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలు

కొల్లిపర, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త): దసరా ఉత్సవాలు మండలంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించడంతో మహిళలు అధిక సంఖ్యలో తరలి






వచ్చి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. మండల కేంద్రం కొల్లిపరలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్దన స్వామి ఆలయంలో శ్రీమహాలక్ష్మీదేవిగా, గుడిబండివారిపాలెం దుర్గాదేవి ఆలయంలో శ్రీమహాలక్ష్మీదేవిగా, కొల్లిపర శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో శ్రీసంతాన లక్ష్మీదేవిగా, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పండితులు అమ్మవారిని శ్రీమహాలక్ష్మీదేవిగా అలంకరించి సుందరంగా తీర్చిదిద్దారు. అదే విధంగా మండలంలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్రు, తుములూరు, హనుమాన్‌పాలెం, అన్నవరం, శివలూరు గ్రామాల్లోని శివాలయాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరణ చేయడంతో పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కుటుంబ పోషణలో పురుషులు భాగస్వామ్యం

కొల్లూరు, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త): కుటుంబ పోషణ మరియు బాధ్యతలలో పురుషులు భాగస్వామ్యం ఎంతో అవసరమని అంగన్‌వాడీ కార్యకర్త అన్నారు. శుక్రవారం స్థానిక గొడవలిలో అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ రజని ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కార్యకర్తలు పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీలు మాట్లాడుతూ పోషక మాసోత్సవాలు జరుపుకోవడం వల్ల చాలా మంది తల్లిదండ్రులు ఆహార అలవాట్లను తెలుసుకుని మంచి ఆరోగ్యంగా గల బిడ్డలకు జన్మనిస్తున్నారు. గర్భవతులు సమతుల్య ఆహారం తీసుకోవాలని బిడ్డలకు ఆరు నెలలు దాకా తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలలు దాటిన తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని పిల్లలకు అలవాటు చేయాలన్నారు. గర్భవతులు మాంసకృత్తులు విటమిన్లు ఉన్న ఆకుకూరలను తప్పని సరిగా తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు, మహిళలు, కౌమార దశలో ఉన్న బాలికల రుతు క్రమము మరియు పౌష్టికాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం పురుషులు వంటకాలను తయారు చేసే విధానంపై అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పురుషులు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, నీరజ, వసంత, రాజ్యలక్ష్మి, మారుతి, విజయలక్ష్మి, నగరాజకుమారి, శ్రీలత, శ్రీదేవి, మాధవి, సత్యవతి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా వీరవనిత ఐలమ్మ 130 వ జయంతి

మంగళగిరి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆహారం పోరాడిన వీర వనిత, తెలంగాణ విప్లవ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పేర్కొన్నారు. స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఐలమ్మ 130వ జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు బీసీ నాయకులు




పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుకుంటూ ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ. ఆనాటి అరాచక నిజాం పాలనకు, రజాకార్ల దౌష్టియానికి, ఆధిపత్య పెత్తందారీ దొరల గడీలలో జరిగే దుర్మార్గాలకు వ్యతిరేకంగా, సాయుధ పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అన్నారు.వీర తెలంగాణ పోరాట ఫలితంగా ఆనాటి పేదలుబడుగులకు 10 లక్షల ఎకరాల భూమిని పంచి పెట్టడంలో కీలక భాగస్వామి సామ్యవాద ఉద్యమ నేత ఐలమ్మంటూ కొనియాడారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ ఐలమ్మ భూస్వామ్య దోపిడీదారుల్నిపాలక రాక్షస రజాకార్ మూకల్ని తన పోరాటంతో తరిమి కొట్టిందన్నారు. పేదలు బడుగులైన శ్రామిక వర్గ ప్రజలను చైతన్యపరిచి, తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా లక్షలాది ఎకరాల భూములు పంచడానికి కారణమైందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని అణగారిన వర్గాలు ముఖ్యంగా యువత అందిపుచ్చుకొని, హక్కుల సాధన కోసంరాజ్యాంగబద్ధ రక్షణల కోసం పోరాడాలన్నారు. ఇంకా ఈ జయంతి వేడుకలలో రాష్ట్ర నాయకులు కేసన కోటేశ్వరరావు, మంగళగిరి నగర మహిళా అధ్యక్షురాలు జి జయలక్ష్మి ్మ, వై. వెంకటేశ్వరరావు, దానా గౌడ్, పలువురు బీసీ నాయకులుకుల సంఘ నాయకులు పాల్గొని ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

## ఓజోన్ పొర రక్షణలో ప్రజల పాత్ర కీలకం

తాడేపల్లి,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : కాలుష్యం కారణంగా ఓజోన్ పొర నాణ్యత తగ్గటం వలన ఆరోగ్యానికి,పర్యావరణానికి జీవవైవిధ్యానికి ప్రతకూలంగా మారి సమస్త జీవరాశుల మనుగడే ప్రమాదంలో ఉందని,దీని పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం కీలకమని కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి




విభాగం అధికారి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు.శుక్రవారం తాడేపల్లి మండలంలోని ప్రాతూరు గ్రామంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈసీఈ విభాగం వాలంటీర్లు,ఓజోన్ పొర పరిరక్షణలో ప్రజల పాత్ర అనే అంశంపై ప్రజలకు అవగాహన కలి ్పంచారు. పరిశ్రమలు,వాహనాలు,ప్లాస్టిక్ రబ్బరు,ఇంధన దహనం రసాయనాలు గాల్లోకి లీక్ కావడం అగ్ని ప్రమాదాలు,పొగ తదితర వాటి ద్వారా కాలుష్యం ఏర్పడి వాతావరణంలోకి హానికారక పదార్థాలు విడుదల కావడం వల్ల ఓజోన్ పొర నాణ్యత తగ ్గటం వలన ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి అతివృష్టి,అనావృష్టి కారణంగా జీవన విధానం తీవ్రమైన ఒడిదుడుకులకు గురవుతుందని ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్,వాలంటీర్లను యూనివర్సిటీ విసి డాక్టర్ జి.పార్థసారధివర్మ ప్రొవిసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,డీన్ స్టూడెంట్ ఆఫైర్స్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్,ఈసీఈ విబాగాధిపతి డాక్టర్ ఐ,గోవర్ధని అభినందించారు.

# బాపట్ల జిల్లా వార్త



## సంచలనాత్మక డిజిటల్ అరెస్ట్" సైబర్ మోసం కేసును ఛేదించిన బాపట్ల జిల్లా పోలీసులు

### జాతీయ స్థాయిలో తొలిసారిగా వారంలోనె సైబర్ కేసులోని ముద్దాయిల అరెస్ట్

బాపట్ల,సెప్టెంబర్26,ప్రభాతవార్త: డిజిటల్ అరెస్ట్ అనే పదమే చట్టములో లేదని ఇటువంటి మోసాల పట్ల జనాలు అవగాహనతో ఉండాలని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. సంచలనాత్మకమైన చీరాల విశ్రాంత వైద్య ఉద్యోగి నుండి డిజిటల్ అరెస్ట్ పేరుతో ఒక కోటి పది లక్షల నగదును సైబర్ నేరానికి పాల్పడిన కేసులో ఇద్దరు ముద్దాయిలని అరెస్ట్ చేసి. వారి బ్యాంకు ఖాతాలో రూ. 55 లక్షల పెండింగ్‌లో ఉన్న లావాదేవీలుగా గుర్తించి, 2.5 లక్షల నగదును జిల్లా పోలీసులు



రికవరీ చేసినారు. శుక్రవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలు నందు జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలని ఉద్దేశించి మాట్లాడుతూ చీరాల పట్టణానికి చెందిన విశ్రాంత వైద్యుని వద్ద డిజిటల్ అరెస్ట్ పేరుతో కోటి పది లక్షల నగదును సైబర్ నేరస్తులు స్వాహా చేశారన్నారు. ఈ మేరకు బాధితుడు చీరాల పట్టణ పోలీసులను ఆశ్రయించాడన్నారు. పోలీసులు తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాన్ని రంగంలో దింపిన వారం రోజుల్లోనే ముద్దాయి బ్యాంకు ఖాతాలోని 55 లక్షలు పెండింగ్‌లో ఉన్న లావాదేవీలుగా గుర్తించి, 2.5 లక్షల రూపాయలు రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో కర్ణాటక కు చెందిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు చేశామన్నారు. ముద్దాయిల వద్ద నుండి 2.5 లక్షల రూపాయలు రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీచేసుకున్నామన్నారు. ఎన్‌సీబి పోర్టల్ లో పరిశీలించగా వీరి మీద 8 రాష్ట్రాల్లో దాదాపు 14 కోట్లకు సంబంధించిన సైబర్ నేరాలు చేసినట్లు తేలిందన్నారు. భయభ్రాంతులకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దన్నారు. వరుసగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ తరహా సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని చీరాల కేసును సవాలుగా తీసుకోవడం జరిగిందన్నారు. కేసు చేదనకు బాపట్ల ఐటి కోర్ సిఐ నాయబ్ రసూల్ మరియు ఆర్.ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలోని టెక్నికల్ బృందం ఇచ్చిన సమాచారం మేరకు చీరాల 1టౌన్ సిఐ నేతృత్వంలో ఒక బృందమును కర్ణాటక రాష్ట్రానికి పంపించడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ముద్దాయిలను అరెస్టు చేశామన్నారు. సైబర్ నేరస్తులు రక రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఇటువంటి మోసాలను అరికట్టేందుకు నిత్యం పోలీస్ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930 కు కాల్ చెయ్యాలన్నారు. సహాయం చేసేందుకు బాపట్ల జిల్లా టెక్నికల్ బృందం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారన్నారు. కేసు చేదనలో విశేష కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని, ఐ.టి కోర్ బృందాన్ని, చీరాల పట్టణ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి అబినంధించారు. డిజిటల్ అరెస్టు అనేది లేదు. మోసపోవద్దు వెంటనే పోలీసులను సంప్రదించండి.., మీకు సహాయం చేయడానికి మా సైబర్ టీం సిద్ధంగా ఉంది. కేసు వివరాలను మీడియాకుబాపట్ల జిల్లా బి. ఉమామహేశ్వర్ వెల్లడించారు.


## సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు



బాపట్ల,సెప్టెంబర్26,ప్రభాతవార్త: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఐపిఎస్ హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తులను కించపరిచే విధంగా పోస్టులు చేసిన వ్యక్తిని బాపట్ల జిల్లా మార్టూరు పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అసభ్యకర పోస్టులను సోషల్ మీడియాలో పంపుటకు ఉపయోగించిన మొబైల్ ను దర్యాప్తు నిమిత్తం సీజ్ చేశామన్నారు. రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులను వ్యక్తిత్వ హననం చేస్తూ అసభ్యకర పదజాలంతో సమాజంలో కొన్ని వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన క్రమంలో మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామానికి చెందిన గద్దె అశోక్ అను అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్టూరు పోలీసులు పోస్టులుపెట్టిన ద్రోణాదుల గ్రామానికి చెందిన వి.భాగ్యరావు తండ్రి నీలాంబరం, వయసు 35 సంవత్సరాలు అను వ్యక్తిని అరెస్టు చేశామని ఆయన తెలిపారు. సోషల్ మీడియా పై పోలీస్ శాఖ నిఘా ఉంచడం జరిగిందన్నారు. సోషల్ మీడియా వేదికలలో మహిళలు, ఇతరులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడిన, అసభ్యకరమైన రీతిలో పోస్టులు పెట్టిన, కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా పోస్టులు చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని పోస్ట్ చేయాలని సూచించారు. యువత సోషల్ మీడియాని మంచి కోసమే వినియోగించాలన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా అసభ్యకర పోస్ట్ పెట్టిన ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్పీ గారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఎస్టీలు, దివ్యాంగుల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి

బాపట్ల,సెప్టెంబర్26,ప్రభాతవార్త: ఎస్టీలు మరియు దివ్యాంగుల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎస్టీలు, దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నాలుగో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్‌కు హాజరైన దివ్యాంగుల వద్దకు కలెక్టర్ ప్రత్యేకంగా వెళ్ళి వారి నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఎస్టీలు,



దివ్యాంగుల నుంచి వచ్చిన వినతి పత్రాలకు తక్షణమే న్యాయం చేస్తామన్నారు. దివ్యాంగులు, ఎస్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు అధికారులు స్పందించాలని అదికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న మహాలక్ష్మీదేవి అలంకరణ



పొన్నూరు, సెప్టెంబరు 26,ప్రభాతవార్త: పట్టణంలోని తెలగపాలెం రామమందిరంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. తొలుత అమ్మవారి అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చనలు నిర్వహించారు. దేవాలయం అర్చకస్వామి చిలకపాటి లక్ష్మణ్‌రామాచార్యులు పూజాధికార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయం శాశ్విత ధర్మకర్త ఆకుల వెంకటేశ్వరరావు, కమిటి ఛైర్మన్ అల్లం సాంబశివరావు పర్యవేక్షణలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## భక్తులతో పోటెత్తిన కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం



పొన్నూరు, సెప్టెంబరు 26,ప్రభాతవార్త: పట్టణంలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం శుక్రవారం భక్తులతో కిక్కిరిసింది. దేశీ శరన్నవరాత్రి మహోత్సవాలు, శుక్రవారం మహాలక్ష్మీదేవి అలంకరణ కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారిని దర్శించుకుంటే సర్వసుఖాలు, సుభాలు కాలుగుతాయని భక్తుల విశ్వాసం. దీంతో భక్తుల తాకిడి బాగా పెరిగింది. ఊహించని విధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ తెలిపారు. ప్రతి ఏటా ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.

## వీరవనిత ఐలమ్మ జయంతి



తెనాలి టౌన్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త): తెలంగాణా పోరాట యోధురాలు, భూమి కోసం, భుక్తికోసం, నిరంకుశ పాలనపై పోరాడిన విరవనీత, మలిదశ తెలంగాణా ఉద్యమానికి ఊపిరినిచ్చిన చిట్యాల ఐలమ్మ( చాకలి ఐలమ్మ)జయంతిని, బిసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు, తెనాలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాలతో, పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గా ఆధ్వర్యంలో శ్రీమతి చిట్యాల చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని స్థానిక రజకచెరువు పార్కు నందు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బిసీ నాయకుడు ఫణిదపు దుర్గా మాట్లాడుతూ, తెలంగాణా లోని వరంగల్ జిల్లా క్రిష్టా పురంలో 1895సెప్టెంబర్ 26న జన్మించిన ఐలమ్మ, భూమికోసం, భుక్తికోసం, తెలంగాణాలో నిరంకుశ దొరలు, దేశ్ ముఖ్ లు, పటేల్, పట్వారీల అరాచకాలపై తిరుగుబాటు చేసిన వీరవనిత అని, తన తెగువతో తెలంగాణా విముక్తి పోరాటంలో కీలక పాత్ర పోషించిందని, అలాంటి వీరవనిత ఐలమ్మ నేటితరానికి ఆదర్శప్రాయమని, ఆమె స్మృతికి చిహ్నాంగా పట్టణంలోని రజక చెరువులో ఐలమ్మ స్మారక విగ్రహాన్ని నెలకొల్పిన శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో, తెదేపా సీనియర్ నాయకులు మహమ్మద్ ఖుద్దుస్, పసుపులేటి త్రిమూర్తి, తెనాలి మాజీ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ ్మపతిరావు, జొన్నాదుల మహేష్, అత్తోట శరత్, పట్టణ బిసీ సంఘం ఉపాధ్యక్షులు సుభాష్ బాబు, షేక్ సుభాని, ఎస్టీ సెల్ రాము, పినపాటి రవీంద్ర, వసంతం అశోక్ వర్ధన్, మునుపల్లి దుర్గాప్రసాద్, మునుపలి ప్రసాద్, చీమలదిన్నె విజయేంద్ర ప్రసాద్, పోతర్లంక చైతన్య, దివి సత్యనారాయణ, పాలడుగు ప్రణీత్, అమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, ఉలిసి పూర్ణ, మునిపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో వేదసభ



తెనాలి టౌన్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త): బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేటలో గల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం వేదసభ ను ఆధ్యాత్మిక వాతావరణంలో, ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలతో పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన, ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు తమ సమయాన్ని, సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి బ్రాహ్మణ పరిషత్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఇకముందు కూడా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తూ, మన సంప్రదాయాలను, వేద ధర్మాన్ని నిలబెట్టడంలో అందరం కలిసి ముందుకు సాగుదామని, వేదమాత కరుణతో సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందాలని, బ్రాహ్మణ పరిషత్ కార్యవర్గం కోరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణుభట్ల ఆంజనేయ చైన్లు, విష్ణుభట్ల జగన్నాథం, విష్ణుభట్ల శ్రీకృష్ణ, టీటీడీ విశ్రాంతి ఉద్యోగి సత్యనారాయణ అవధాని, బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు: కోట పార్థసారథి, కార్యదర్శి: చింతపల్లి సాయికిరణ్, కోశాధికారి: కామరాజుగడ్డ శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు కాజా శ్రీనివాస్, పులిపాక లక్ష ్మణ్, పోతుకుచ్చి ధనుంజయ్ రామ్, మరియు కార్యవర్గ సభ్యులు జూపూడి ప్రవీణ్, కొండపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యులు అమీర్ మృతికి ఐఎంఏ నివాళి

తెనాలి టౌన్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త): గత మంగళవారం మరణించిన, పట్టణానికి చెందిన ప్రముఖ మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సయ్యద్ అమీర్ మృతి పట్ల, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. బోసు రోడ్డు లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సంతాప సభ కార్యక్రమానికి పట్టణానికి చెందిన పలువురు వైద్యులు పాల్గొని డాక్టర్ సయ్యద్ అమీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా




అసోసియేషన్ సీనియర్ వైద్యులు మాట్లాడుతూ, డాక్టర్ అమీర్ ఎంతో అనుభవజ్ఞులైన వైద్యులని, ఎన్నో క్లిష్టతరమైన కేసులకు కూడా చాలా సమర్థవంతంగా వైద్యం అందించే వారిని, కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనతో తమకున్న సాన్నిత్యాన్ని, వైద్య రంగానికి ఆయన చేసిన సేవలను ఐఎంఎస్ సభ్యులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆవుల చక్రవర్తి, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, డాక్టర్ చందు సాంబశివుడు, డాక్టర్ కొత్త మాసు శ్యాం ప్రసాద్, ఇంకా పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## కళాప్రపూర్ణ కొండూరు వీర రాఘవాచార్యులు జయంతి



తెనాలి టౌన్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త): కళాప్రపూర్ణ డాక్టర్ కొండూరు వీర రాఘవాచార్యులు 113 వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో, ప్రముఖ చిత్రకారులు రావూరి సుభాష్ బాబు కు వీరరాఘవాచార్యులు పేరిట పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కళాప్రపూర్ణ ఆచార్య కొండూరి వీర రాఘవాచార్యులు తెనాలి పట్టణంలో 1912 సెప్టెంబర్ 26వ తేదీన జన్మించారని, ఆయన తల్లిదండ్రులు కోటేశ్వరాచార్యులు పార్వతమ్మ, అని వీరరాఘవాచార్యులు ప్రముఖ తెలుగు సాహితీవేత్త పండితుడే కాకుండా శాస్త్ర పాండిత్యంలో పాటు, కవితా సంపదను ప్రాచీన సాంప్రదాయాలతో పాటు ఆధునిక రీతులను సమపాళ్లలో మేళవించుకున్న సాహితీవేత్తలలో దర్శనాచార్య బిరుదాంకితుడైన ఆచార్య కొండూరు వీర రాఘవాచార్యులు ఒకరుగా చెప్పుకోవచ్చు అన్నారు. ఆయన అనేక పద్య గద్య రచనలు చేసి ఆచార్యులుగా, మూడు దశాబ్దాలుగా తెలుగు సాహితీ ప్రపంచానికి చిరపరిచితులన్నారు.

## శ్రీమహాలక్ష్మీగా దుర్గామాత దర్శనం



తెనాలి టౌన్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, ఐదో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ ్మ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని పలు ఆలయాల్లోని అమ్మవారికి శుక్రవారం విశేషంగా అలంకరణ చేశారు. శ్రీ మహాలక్ష్మీ ్మదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా, ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు ఆలయాలకు విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకుని, కానుకలు సమర్పించారు. పట్టణంలోని అష్టలక్షి ్మ అమ్మవారి దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం, శివాజీ చౌక్ ప్రాంతంలోని శ్రీ కాళికామాత దేవస్థానం, అలాగే దేవిచౌక్ ప్రాంతంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానం, ఇంకా పలు దేవాలయాల్లోని అమ్మవారి ఆలయాల్లో, అమ్మవారి దివ్యశోభ, భక్తుల కోలాహలం, ఆలయ ఏర్పాట్లు దసరా ఉత్సవాల వైభవాన్ని చాటి చెబుతున్నాయి. ఈ ఆధ్యాత్మిక వాతావరణం భక్తుల రద్దీని, ఏర్పాట్ల తీరును, ప్రతిబింబిస్తూ తయారుచేసిన ప్రత్యేక అలంకరణలు భక్తులను అలరించాయి.

## జంక్‌ఫుడ్ వల్ల అనారోగ్య సమస్యలు

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : కెఎల్ యూనివర్సిటీ కి చెందిన సెంటర్ ఫర్ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటిస్ ఆధ్వర్యంలో మంగళగిరి మండలం నూతక్కిలో జంక్‌ఫుడ్ ఎఫెక్ట్స్ అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జంక్‌ఫుడ్ వినియోగం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, ఫ్యాటీ లివర్ వంటి శారీరక సమస్యలతోపాటు ఏకాగ్రత లోపం, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి మానసిక సమస్యలు కూడా వస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి సమన్వయం వహించిన డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు సూచనలతో విద్యారు ్థలు చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ




వైస్ చాన ్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యారు ్థల విభాగం ఇన్‌చార్జీ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## విశాలాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు

పొన్నూరు, సెప్టెంబరు 26,ప్రభాతవార్త: టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ కాశీ విశాలాక్షి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వామి మామిళ్ళపల్లి గురుమూర్తి పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. దసరా ఉత్సవాలలో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేకాలంకరణ నిర్వహించారు. అలంకరణలో ఉన్న అమ్మవారిని తిలకించేందుకు తమ రెండు కళ్ళు చాలవని, ఆ విధంగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారని పలువురు భక్తులు చెప్పారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, సకాలంలో వర్షాలు పడడంతోపాటు పంటలు అధిక దిగుబడితో పండాలని, రైతులకు గిట్టుబాటు ధర వచ్చేవిధంగా ఆ కాశీవిశాలాక్షి అమ్మవారు కరుణ చూపాలని పలువురు భక్తులు మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



## గాదెవారిపల్లి ఉపకేంద్రం పరిధిలో హైఓల్టేజీ సమస్యలు

కారంపూడి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: కారంపూడి మండలంలోని గాదెవారిపల్లి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు గత కొంతకాలంగా అధిక వోల్టేజీ సమస్య వేధిస్తోంది. దీనివల్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా గృహపరికరాలు దెబ్బతింటూ భారీ నష్టాలు వాటిల్లుతున్నాయి. ట్రాన్స్ ఫార్మర్ లోపమే కారణం స్థానిక సమాచారం మేరకు గాదెవారిపల్లి ఉపకేంద్రంలోని ట్రాన్స్ ఫార్మర్‌లో టాప్ చేంజర్, ఓయాలిటీస్ కాయిల్ సరిగా పనిచేయకపోవడం వల్ల కరెంటు నియంత్రణ లోపిస్తోంది. ఫలితంగా సాధారణంగా 220-240 వోల్ట్స్ సరఫరా కావాల్సిన చోట 314 వోల్ట్స్‌పైగా వస్తోంది. ఈ సాంకేతిక లోపం వల్ల వినియోగదారుల ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు ఒక్కసారిగా దెబ్బతింటున్నాయి. వినియోగదారుల గృహ పరికరాల నష్టం: హైవోల్టేజీ కారణంగా ఇప్పటికే పలువురి ఇళ్లలోని ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, ఇన్వర్టర్లు, టెలివిజన్లు వంటి పరకాలు దెబ్బతిన్నాయి. అనేక ఇళ్లలో పరికరాలు కాలిపోవడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లైట్ ఆన్ చేస్తే పరికరం ఎప్పుడు కాలిపోతుందేమోనని భయం వేస్తోంది అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అధికారులపై గ్రామస్థుల ఆగ్రహం: సమస్యను పలుమార్లు ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇలా కొనసాగితే మరింత నష్టం వాటిల్లుతుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. విద్యుత్తు సరఫరాలో లోపం తక్షణమే సరిదిద్దాలని, ప్రజలకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కారంపూడి విద్యుత్తు ఎఇ పెద్దమస్తాన్‌ను 'వార్త' ఫోన్‌లో వివరణ కోరగా, హైవోల్టేజీ సమస్య తన దృష్టికి వచ్చిందని త్వరోనే అధిక వోల్టేజీ సమస్య లేకుండా చేస్తామని పేర్కొన్నారు.

## కారంపూడిలో వైభవంగా మహాలక్ష్మి అవతార ఉత్సవాలు

కారంపూడి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: కారంపూడిలోని దేవాలయాల సెంటర్ వద్ద శిరిడిసాయి మందిరం, అంకాళమ్మ దేవాలయం, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, సుద్దగుంతల కాలనీలో అయిదో రోజు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. భక్తజనాలతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. ఆర్యవైశ్య వీధిలో అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మి రూపాన్ని తిలకించిన భక్తులు భక్తిపరవశంలో మునిగిపోయారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు విస్తృతంగా పాల్గొని కుంకుమపూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి లక్ష దీపాలు వెలిగించి అమ్మవారిని ఆరాధించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. ఈ కార్యక్రమాలు భక్తిపరవశంగా జరిగాయని ఆలయ అర్చకులు దిలీప్‌కుమార్ ఆచార్యులు, సత్యనారాయణ, వాసు తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా గ్రామం మరింత పుణ్యక్షేత్రంగా మారిందని వారు వ్యాఖ్యానించారు.




## శ్రీమహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు



విజయపురిసౌత్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: దసరా ఉత్సవాల సందర్భంగా విజయపురిసౌత్‌లోని మెయిన్ బజారులో కనకదుర్గమ్మవారు శుక్రవారం శ్రీమహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని 10,21,550 రూపాయలు నోట్లతో అలంకరించారు. అర్చకులు పవన్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో విరిగిపడిన కొండచరియలు



విజయపురిసౌత్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో శుక్రవారం భారీగా కురిసిన వర్షానికి కొండచరియలు విరిగిపడ్డాయి. రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన నూతన వంతెన సమీపంలో కొండచరియలు విరిగిపడి రోడ్డు డ్రెయిన్ వద్ద పడటంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రహదారికి అడ్డుగా ఉన్న రాళ్లను తొలగించారు.

## బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి: జిల్లా వైకాపా బిసి సెల్ అధ్యక్షుడు గాంధీ యాదవ్



గురజాల, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః అసెంబ్లీలో ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడిన మాటలను రికార్డుల నుంచి తొలగించి బేషరతుగా బాలకృష్ణ క్షమాపణలు చెప్పాలని వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిద్దారపు గాంధీ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఐదేళ్ల ముఖ్యమంత్రిగా చేసిన ప్రజానాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ మాట్లాడిన మాటలు చూస్తుంటే సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. ఎమ్మెల్యేలు ఎవరికైనా మెంటల్ సర్టిఫికెట్ ఉందా అంటే అది నందమూరి బాలకృష్ణకే అని అందరికీ తెలుసన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని సైకో అని సంబోధించడం సహేతుకం కాదన్నారు. 17 మెడికల్ కాలేజీలు, ఊరూర సచివాలయాలు, ఫ్యామిలి డాక్టర్ వంటివి జగన్ ఏర్పాటు చేశారన్నారు. బాలకృష్ణ క్షమాపణ చెప్పాలని గాంధీ యాదవ్ డిమాండ్ చేశారు.

## కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యం, సెప్టెంబరు26, ప్రభాతవార్త: వర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్‌డి చేసినందుకు సజ్జా కృష్ణ కిషోర్‌కు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.సుధాకర్ తెలిపారు. ఫెర్ఫామెన్స్ ఎవల్యూషన్ ఆఫ్ మల్టీ లెవల్ ఎన్‌క్రిప్షన్ ఆఫ్ సిఫర్‌టెక్ట్ యూజింగ్ డాటా ఏక్సెస్ పాలసి ఇన్ ఎ క్లౌడ్ ఎన్విరాన్‌మెంట్ అనే అంశంపై డా. గుడిపాటి మురళీ పరిశోధన పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

## ఏఎన్‌యు పీజీ కోర్సుల ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు26, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో పలు పీజీ కోర్సుల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు శుక్రవారం విడుదల చేశారు. 2వ సెమిస్టర్‌లో ఎంయిడి కోర్సు 191మందికి 140మంది, డిపిఇడిలో 228కి 218మంది, బిపిఇడిలో 307కు 266మంది, ఎంఏ భరతనాట్యంలో 8కి 8మంది, ఎంఏ కూచిపూడి డాన్స్‌లో 12కు 12మంది ఉత్తీర్ణత సాధించారు. రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకునే వారు అక్టోబరు 13లోగా ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే రీవాల్యూయేషన్‌లో ఎంబిఏ మొదటి సెమిస్టర్‌లో 93కి 52మంది, ఎంబిఏ ఐబిఎస్ 6కు 4మంది, ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ 4వ సెమిస్టర్‌ఇద్దరిలో ఒకరు ఉత్తీర్ణులయ్యారు.

## ఆర్యవైశ్య సంఘీయులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

పెదనందిపాడు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి 98 శాతం పైగా ఆర్యవైశ్యులు ఓట్లు వేశారనేది ఆ సంఘ నాయకులు చెప్పారని. కావున రాష్ట్రంలో నామినేటెడ్ పదవులను ఆర్యవైశ్య సంఘాలకు ఇవ్వాలని. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా వేడుకల్లో భాగంగా కొత్త శ్రీధర్ నున్న వేణుల ప్రోత్సాహంతో 60 సంవత్సరాలు నిండిన 54 మంది ఆర్యవైశ్య దంపతులను సత్కరించేందుకు అరవల్లి కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర





అధ్యక్షులు రామ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. దాన. దైవ. సహాయ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొంటున్న విషయం ప్రజలకు తెలియంది కాదన్నారు. సంఘాల్లో సభ్యుల సంఖ్య పెంచి పేదవారిగా ఉన్న ఆర్యవైశ్యులను కూడా ఆదుకోవాలని వారి అభివృద్ధికి తమ సహకారం అందించాలని సూచించారు. అనంతరం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధ ఆర్యవైశ్య 54 మంది దంపతులను పెదనందిపాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ట్రస్టు తరుపున. సన్మాన సత్కార మెమొంటోల కార్యక్రమాలను రాష్ట్ర జిల్లా అధ్యక్షులచే సన్మాన గ్రహీతలకు అందజేశారు. మరో దాత కొత్త ఉమామహేశ్వరరావు. శ్రీధర్ దంపతులు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వెండి జల్లెడ అందజేశారు. అమ్మ వారు ధనలక్ష్మి ్మ అలంకరణలో కన్నులు పండుగ దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలలో వేద పండితులు జే ఉదయ్ కుమార్ శర్మ. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండేల సుబ్బారావు . జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా వేణుగోపాలరావు. కోశాధికారి జిబివి సుధీర్. మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ పొత్తూరి వెంకట్. విద్యాసాగర్ గుప్తా. దాసరి సత్యనారాయణ. డి ఎల్ ఎస్ ప్రసాదు. వీరేంద్ర గుప్తా తదితరులు పాల్గొన్నారు.


## అప్పాపురంలో కుక్కల దాడి: బాలుడికి గాయాలు




కాకుమాను సెప్టెంబర్ 26(ప్రభాత వార్త): మండల పరిధి అప్పాపురం గ్రామంలో షేక్. ఆసిఫ్ అనే బాలుడు శుక్రవారం రోడ్డుపై వెళుతుండగా కుక్కల గుంపు దాడి చేసి గాయపరచినాయి. చుట్టుపక్కల వారు ఆసిఫ్ ను రక్షి ంచి, తల్లిదండ్రులు స్తానిక వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. చుట్టుపక్కల జనం చూడడంతో ప్రమాదం తప్పిందని కుటుంబసభ్యులు తెలిపారు. గ్రామాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## పుసులూరులో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్

పెదనందిపాడు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త). పుసులూరులో శుక్రవారం మండల వైద్యాధికారి డాక్టర్ నందకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సర్పంచ్



పెద్ది రాధిక ప్రారంభించారు. గర్భవతులకు పౌష్టికాహారం. కిషోర్ బాలికలకు ఆరోగ్య పరీక్షలు. క్షయ వ్యాధి. క్యాన్సర్ స్కీనింగ్ పరీక్షలు. చిన్నపిల్లలకు గర్భవతులకు వ్యాధి నిరోధక టీకాలు వేసి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు అనే రకాల పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎం ఎస్ జి శ్రీనివాసరావు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎండి జరీనా. ఏఎన్ఎం సుజాత. ఏ ఏ ఎం సి హెచ్ ఓ లినోరా క్వీన్. అంగన్వాడి టీచర్స్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎ.ఎస్ కళాశాలను సందర్శించిన ఆచార్య నాగార్జున వర్సిటీ ఎఫ్.ఎఫ్.సి. తనిఖీ బృందం



పెదనందిపాడు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను శుక్రవారం. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అఫ్లియేషన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ జి నాగరాజు మెంబర్ డాక్టర్ ఈ వెంకట పద్మజ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు కళాశాలలోని వసతులు క్లాస్ రూమ్స్, లైబ్రరీ, ప్లే గ్రౌండ్ పరిశీలించినారు. 2025 26 విద్యా సంవత్సరానికి యూనివర్సిటీ అఫ్లియేషన్ కొరకు వారు కళాశాలను సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా అధికారుల బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ కే ప్రతాప్ కుమార్. ఎన్సిసి అధికారి డాక్టర్ పి శ్రీనివాస్ లు వారికి కావలసిన కళాశాల పూర్తి

## 'రైతు జనక్షేమమే ప్రధాన ఉద్ధేశ్యం'




గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 26: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నాట్కో క్రాప్ హెల్త్ సైన్సెస్ కంపెనీ అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన సాంకేతిక పరిశోధనతో రూపొందిం చిన నూతన ఉత్పాద నలు నయానట్, అల్మాస్, అస్టార్ లను మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేష్ చెబియం, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, సార నర్సయ్య, సేల్స్, మార్కెటింగ్ హెడ్ ఇండియా1, ఇ. నాగిరెడ్డి -సీనియర్ ఆర్‌బిఎం, సేల్స్-సౌత్ కోస్టల్ , గోపు అజయ్ రెడ్డి, ఎఎంఎం, సౌత్ కోస్టల్ ఎపి తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ చెబియం మాట్లాడుతూ, నాట్కో క్రాప్ సైన్సెస్ విస్తృత శ్రేణి వివిధ పంటల్లో సమర్ధవంతమైన పురుగుల నియంత్రణను అందించటానికి రూపొందించిన అత్యాధునిక నయానట్ , మిరప పంటలకు తామర పురుగుల నివారణకు సమర్ధవంతమైన రక్షణను అందిస్తుందని తెలిపారు.ఈ ఉత్పత్తి రైతుల వ్యవసాయ పద్ధతుల్లో సులభంగా కలిసిపోతుందని, పంటలను రక్షించే విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తుందన్నారు. సేల్స్, మార్కెటింగ్ హెడ్ ఇండియా 1 సార నర్సయ్య మాట్లాడుతూ, అట్మాస్ అధునాతన కొత్తతరం కీటకనాశిని అని తెలిపారు. సీనియర్ ఆర్‌బిఎం సేల్స్ సౌత్ కోస్టల్ ఎపి ఇ.నాగిరెడ్డి మాట్లాడుతూ, ఆస్టార్ ప్రత్యేక విత్తన శుద్ధికి , పిచికారికి కూడా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. వరి,చ ఇతర పంటల్లో కొరికి నమిలితినే పురుగులకు ప్రారంభం దశలో పంటను రక్షించటానికి బలమైన వేరు, తొలి దశ పంట శక్తిని పెంచుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంఎం సౌత్ కోస్టల్ ఎపి డాక్టర్ గోపు అజయ్‌రెడ్డి మాట్లాడుతూ, నాట్కో అధునాతన మొక్కల పెరుగుదల, పంట ప్రాణశక్తి , ఉత్పాదకతను పెంచటంతో కీలకపాత్ర పోషిస్తాయన్నారు.

## ఉపాధ్యాయుల చేతుల్లోనే భావిభారతం: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి




మాచర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: ఉపాధ్యాయుల చేతుల్లోనే భావి భారతాన్ని తీర్చే శక్తి ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. డీఎస్సీలో సత్తాచాటి, నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన కల్యాణ్, మంత్రి లోకేష్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న మాచర్ల నియోజకవర్గ నూతన ఉపాధ్యాయుల బృందం శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటిని కలవగా వారిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా డీఎస్సీలో మాచర్ల నియోజకవర్గం నుంచి 98 మంది డీఎస్సీ అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పల్నాడు జిల్లాలో అత్యధికంగా నూతన ఉపాధ్యాయులుగా మాచర్ల నియోజకవర్గం నుంచి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. అలానే యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మరింతగా పోటీపడి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## 29న మాచర్లలో జాబ్‌మేళా



మాచర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న మాచర్ల ఎస్‌కేబీఆర్ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. టాప్ మల్టీ నేషన్ కంపెనీలతో నిర్వహించే ఈ జాబ్‌మేళాలో పెద్దఎత్తున నిరుద్యోగ యువత పాల్గొని ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు మొదలయ్యాయని, యువత తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 77027 00990, 94921 58153 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## మాచర్లలో చాకలి ఐలమ్మ 130వ జయంతి



మాచర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటంలో పేద ప్రజలకు అండగా నిలబడి, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు డాక్టర్ గుర్రం రాజశేఖరరెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు చాకలి ఐలమ్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన్నెం పాండురంగారావు అధ్యక్షత వహించారు. డాక్టర్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ నాటి నియంతృత్వ రజాకార్ల ప్రభుత్వంపై వీరనారి ఐలమ్మ చేసిన పోరాటంలో సుమారు 10 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయి, వారి త్యాగఫలితంగా పది లక్షల ఎకరాలు భూమి తెలంగాణ ప్రాంతంలో పేద రైతులకు పంచిపెట్టారన్నారు. అనంతరం నిరుపేదలైన 25 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ ఒరుగంటి చెన్నకేశవరావు, అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ పాషావలి, లయన్స్‌క్లబ్ పాస్ట్ రీజియన్ చైర్మన్ కొమెర నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ బచ్చు వెంకట సుబ్బారావు, ఎల్ఐసీ డెవలప్‌మెంట్ అధికారి ఊటుకూరి సత్యనారాయణ, వాసవీక్లబ్ రీజియన్ సెక్రటరీ చుండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'వీదివ్యాపారుల లోన్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి'



మాచర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని లోక కల్యాణ మేళాలో భాగంగా వీధి వ్యాపారులకు లోన్ మేళా కార్యక్రమం సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. శుక్రవారం జరిగిన మేళాలో పలువురు వీధి వ్యాపారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారులకు అందుబాటులో ఉన్న రుణ పథకాలపై అవగాహన కల్పించారు. చిరువ్యాపారులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పలు బ్యాంకుల మేనేజర్లు, సీఈఓలు పాల్గొని వీధి వ్యాపారులకు రుణ పథకాలు, అర్హత ప్రమాణాలు, వడ్డీ రహిత సౌకర్యాలపై వివరించారు. కార్యక్రమంలో పలువురు చిరువ్యాపారులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.


## డీఎస్సీ ద్వారా ఉద్యోగాలిచ్చి క ూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది: 'యాగంటి'

మాచర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: కూటమి పార్టీలు అధికారం రాకముందు ఇచ్చిన మాట ప్రకారం విజయవంతంగా డీఎస్సీ నిర్వహించి 15941 టీచర్ ఉద్యోగాలు ఇచ్చి మాట నిలబెట్టుకుందని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, తెదేపా నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. నిరుద్యోగులు, ఈ ఏడాది డీఎస్సీలో క్వాలిఫై కానివారంతా ప్రిపేర్ అవుతూ ఉండాలని సూచించారు. ఇకపై ప్రతి ఏడాది కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహిస్తుందని వెల్లడించారు. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మందికి శుభాకాంక్షలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలి సంతకం డీఎస్సీ ఫైల్‌పైనే పెట్టారన్నారు. అవినీతి లేకుండా, పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్లను నియమించారన్నారు. కొంతమంది సంఘ విద్రోహ శక్తులు మెగా డీఎస్సీని నిలిపివేయాలని 106 కేసులు కోర్టులో వేయగా నారా లోకేష్ వాటిని సమర్థంగా ఎదుర్కొని విజయవంతంగా మెగా డీఎస్సీ నిర్వహించేలా చేశారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా బాబు ష్యూరిటీ - జాబు గ్యారంటీని కూటమి ప్రభుత్వం నిజం చేసిందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దానిలో భాగంగా మెగా డీఎస్సీపై తొలి సంతకం సీఎం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రజలు మాయమాటలు చెప్పే వారెవరో గుర్తు పట్టాలన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండి రాబోయే రోజుల్లో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడానికి సహకరించాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వైసీపీ చేస్తున్న తప్పుడు విషయ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రతిఒక్కరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని యాగంటి కోరారు.



## విద్యార్థుల సేవలకు ప్రాధాన్యం: శివరామ్ ప్రసాద్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు26, ప్రభాతవార్త: రెక్టార్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆచార్య శివరాం ప్రసాద్ ప్రభాతవార్తతో మాట్లాడారు. తన తొలి ప్రాధాన్యం విద్యార్థుల సేవలే అన్నారు. విద్యార్థి సంపూర్ణ అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. నిత్యం ఆయన వెంట విద్యార్థులే కనిపిస్తారు. విద్యార్థి పక్షపాతిగా ఆయనకు పేరుంది. కొన్ని సందర్భాల్లో పరిశోధకులకు, విద్యార్థులకు ఫీజులను ఆయనే చెల్లించేవారని తెలిసింది. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, వారికి ప్రత్యేక నైపుణ్యాలు మెరుగుపర్చేలా అవగాహన, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంపూర్ణ వ్యక్తిగా వర్సిటీ నుంచి వెళ్ళేలా ప్రణాళికలు అమలుచేస్తాం అని పేర్కొన్నారు. రెక్టార్ పదవి తనపై బాధ్యతలు పెంచిందన్నారు. అమరావతి రాజధానిలో ఉన్న నాగార్జున వర్సిటీని బలోపేతం చేసేందుకు నిధుల సమీకరణ అనివార్యమన్నారు. నిధుల సమీకరణ చేసేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. అలాగే దూరవిద్యను బలోపేతం చేసి పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. కాగా, ఏఎన్‌యు ప్రభాతవార్త ప్రచురించిన కథనం మరొకసారి నిజమైంది. ఈనెల 19వ తేదీన వార్త దినపత్రికలో ప్రచురితమైన కుర్చీకోసం కర్చీఫ్ అనే కథనం అక్షరాల వాస్తవంగా నిలిచింది. పత్రికలో వచ్చిన విధంగా నాడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వర్సిటీలో అధికారుల మార్పు అనివార్యమైంది. ఈ క్రమంలో ఆచార్య రామినేని శివరాంప్రసాద్ ను రెక్టార్‌గా నియమించాలని అప్పటి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే అనివార్య కారణాల వల్ల ఆయన ఆపదవిని చేపట్టలేదు. 14 నెలల్లోనే ఆయనను ఇదే రెక్టార్ పదవి ముద్దాడటం గమనార్హం. ఇదిలాఉండగా ఆయన నియామకం వర్సిటీలో ఆశావాహుల అంచనాలను తారుమారు చేసింది. ఎంతోమంది ప్రొఫెసర్‌లు రెక్టార్ పదవికోసం ముమ్మర ప్రయత్నాలు చేశారు. ఇందులో సామాజిక అంశాలు కూడా పరిగణలోకి తీసుకుని ఆయా వర్గాలు అంచనాలు వేసుకున్నారు. అనూహ్యంగా శివరాం ప్రసాద్ రెక్టార్‌గా కుర్చీలో కూర్చున్నారు. విద్యావంతులకు పదవులు వాటంతట అవే వస్తాయనడంలో శివరాం ప్రసాద్ ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. వచ్చిన పదవులకు వన్నెతెచ్చేలా శివరాంప్రసాద్ నిలుస్తారు. ఆయనలో ఉన్న కలుపుగోలుతనం, అందరితో పరిచయాలు, వర్సిటీ స్థితిగతులపై పూర్తి అవగాహన, ముక్కుసూటితనం, పదవుల నిర్వహణలో పట్టు తనస్థాయిని మరింత రెట్టింపుచేసింది. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఇదే తొలిమెట్టు అని, ఇక శివరాం ప్రసాద్ మార్కు కనిపించనుందని వర్సిటీ వర్గాలు పేర్కొంటున్నాయి. రెక్టార్ పదవి భర్తీఅయ్యింది. ఇక మిగిలిన పదవుల్లో సైతం మార్పులు రావచ్చేనే సంకేతాలు వినిపిస్తున్నాయి. శివరాంప్రసాద్ మూడు దశాబ్దాలుగా వర్సిటీకి సేవలు అందిస్తున్నారు. వాణిజ్యం, మేనేజ్‌మెంట్ రంగాలలో ఆయనకు విశిష్టమైన ప్రతిభ ఉంది. పాఠ్యాంశాల రూపకల్పన, పరిశోధన ప్రోత్సాహం, పరిశ్రమ- విశ్వవిద్యాలయ సంబంధాల బలోపేతంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అనేకమంది పరిశోధక విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి పీహెచ్‌డిలు అందజేశారు.



27-09pg9 GNT 9 GNT_27-09pg9 GNT.qxd 9/27/2025 12:40 AM Page 1



# నవరాత్రులలో అమ్మ అనుగ్రహం



**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** నవరాత్రులలో భక్తి శ్రద్ధలతో శ్రీ లలితాంభికా దేవిని పూజిచండం ద్వారా అమ్మ అనుగ్రహం లభిస్తుందని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి అశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో ఐదవ రోజైన శుక్రవారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలింతాభికా దేవి, శ్రీ మహా లక్ష్మీ దేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు, శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. ఉదయం 6.30కి వేదపారాయణం, శ్రీ మహా రుద్రాభిషేకం, శ్రీ లలింతాభికా దేవి, శ్రీ మహా లక్ష్మీ దేవి, శ్రీ మహా సరస్వతీ దేవిల ఉత్సవ మూర్తులకు అశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. 9.30 నుండి మాధ్యాహ్నం 1 గంట వరకు అశ్రమంలోని యాగశాలలో శ్రీ మహా గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ హోమం, సర్వదేవతా సూక్త హోమం, శ్రీ బాల త్రిపురసుందరీ హోమం, ఆయుష్య హోమాలు నిర్వహించి భగవతి విజయేశ్వరీ దేవి పూర్ణహుతిని హోమ గుండాలలో సమర్పించారు. సాయంత్రం 6.30కి మణి ద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, రాత్రి శ్రీ లలితాంభికా దేవికి శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించి, ముత్యాల పందిరి వాహనంపై అశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతీ ఏర్పాట్లను ఆలయ నిర్వహకులు పులిపాటి విజయ్ భరత్, విజయ్ గోకుల్, సింధూ, సౌమ్య, తదితరులు పర్యవేక్షించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : వైజాగ్, డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్థు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003. మొబైల్: 98312 00669, 96409 33383

**ఉద్దేశించిన అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం

వీరికి :
1. మెస్సర్స్ శ్రీ అనిత కాటన్ కార్పొరేషన్, గబ్బిటివారి వీధి, గాంధీపేట, చిలకలూరిపేట, గుంటూరు - 522616. 2. హరిహర ప్రసాద్ కన్నెబోయిన, తండ్రి : రామారావు, డోర్ నెం. 16-15-208, 2/3, యాదవ వీధి, పాత గుంటూరు. 3. కన్నెబోయిన మల్లేశ్వరి, భర్త : రామారావు, గోర్లవారిపాలెం, పొన్నెకల్లు, గుంటూరు - 522018. 4. కన్నెబోయిన మోహన్ సాయి, తండ్రి : రవీంద్ర బాబు, డి.నెం. 16-185-208, యాదవ వీధి-2, కొత్తపేట, పాత గుంటూరు - 522001. 5. గోళ్ళ భవాని శంకర్, తండ్రి : ఆదినారాయణ, డి.నెం. 16-15-102, గుంటూరు - 522002.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) & 13(8) ప్రకారం సెక్యూర్డు ఆస్తుల అమ్మకం

Ref: Loan A/c No.019500870001516, 019500IL00007398, 019500EG00000151

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ వారు జారీ చేసిన 06.06.2022 నాటి డిమాండ్ నోటీసు మరియు తేది. 08.08.2022న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు (అధీకృత అధికారి, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ) జారీ చేసిన తేది. 08.08.2022 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/ తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**సెక్యూరిటీల వివరములు**

1. శ్రీ కన్నెబోయిన మోహన్ సాయి, తండ్రి : రవీంద్ర బాబు & శ్రీ కన్నెబోయిన హరి హరప్రసాద్ (తండ్రి : కన్నెబోయిన రామారావు) గారి పేరున గల ఆస్తి: విల్ డాక్యుమెంట్ నెం. 39/బికె3/2010, తేది. 11.02.2010 ప్రకారం: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, పాత గుంటూరు, శ్రీ రామయ్య ఫంక్షన్ హాల్ దగ్గర, యాదవుల బజార్, కొత్త అసెస్మెంట్ నెం. 1021079972, 2/3, కొత్త డోర్ నెం. 62-18-844, పాత అసెస్మెంట్ నెం. 23481, పాత డోర్ నెం. 16-15-208, బ్లాక్ నెం. 11, కొత్త వార్డు నెం. 11, పాత వార్డు నెం. 07, టి.ఎస్.నెం. 879/2 వద్ద 165.4/9 చ॥గ॥లు లేదా 138.3 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి మరియు అందు గల నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : కన్నెబోయిన నాగేశ్వరరావు, కన్నెబోయిన వెంకటేశ్వరరావు గార్ల ఆస్తి - 49.70 అ॥లు, దక్షిణం : చెన్నంశెట్టి వెంకటేశ్వరరావు (బాబు) గారి ఆస్తి - 30.00 అ॥లు, పడమర : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 49.80 అ॥లు, మరియు ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 30.00 అ॥లు.,
2. శ్రీమతి కన్నెబోయిన మల్లేశ్వరి (భర్త : రామారావు) గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం. 4494/2013, తేది. 26.07.2013 ప్రకారం: గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ & మండలం, గొబ్బటివారి వీధి, డోర్ నెం. 7-186-2, బ్లాక్ నెం. 07, డి.నెం. 56/1 వద్ద 96.94 చ॥గ॥లు లేదా 81.04 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణంతో గల భూమి మరియు అందు గల భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : రామబోయిన ఆంజనేయులు గారి ఆస్తి - 22.00 అ॥లు, దక్షిణం : యలగల రాధాకృష్ణమూర్తి మరియు ఇతరుల ఆస్తి - 39.80 అ॥లు, పడమర : అమ్మకందారుల మిగిలిన ఆస్తి - 22.00 అ॥లు, మరియు ఉత్తరం : 8.00 అ॥ల వెడల్పు రోడ్డు - 39.80 అ॥లు.,

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా తేది. 31.03.2025 నాటికి చెల్లించవలసిన రూ. 3,43,08,582/- (అక్షరాల మూడు కోట్ల నలభై మూడు లక్షల ఎనిమిది వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోవాలని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 24-09-2025 | సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం | పంజాబ్ నేషనల్ బ్యాంక్



**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్, డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్థు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003. E Mail: cs8333@pnb.bank.in

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎఆర్ఎమ్‌బి, విశాఖపట్నం (833300) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: మెస్సర్స్ జివిఎస్ఆర్ ప్రింటర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు పార్ట్‌నర్స్ : 1. శ్రీ గొట్టిపాటి నరేంద్ర కుమార్ (పార్ట్‌నర్), తండ్రి: జి. రామదాసు, 12-590/8, సామ్రాజ్యం నివాస్, సుందరయ్య నగర్, తాడేపల్లి, గుంటూరు - 522501 మరియు 2. శ్రీ రావెల సత్యనారాయణ (పార్ట్‌నర్), తండ్రి : రావెల శ్రీనివాసరావు, 31-3-4ఎ/1, వెంకట రామయ్య వీధి, మాచవరం, విజయవాడ - 520004 (ఖాతా నెం. 046500IB00000345) వారు తేది. 06-07-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 1,47,44,848/- (అక్షరాల ఒక కోటి నలభై ఏడు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది. 07.07.2025 నుండి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. 07-07-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము తేది. 25-09-2025న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీన పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/ హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది. 06-07-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 1,47,44,848/- (అక్షరాల ఒక కోటి నలభై ఏడు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది. 07.07.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీస్ : కాన్వెంట్ స్ట్రీట్, విజయవాడ (046500) వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**సెక్యూరిటీ వివరములు**

ప్రైమరీ సెక్యూరిటీ: హైపోథికేషన్‌లో ఉన్న మొత్తం ప్లాంట్ & మెషినరీ, బ్యాంక్ ఫండ్స్ నుండి కొనుగోలు చేసిన రెండు మల్టీ కలర్ ప్రింటింగ్ మెషినరీలు, కటింగ్ మెషినరీ మరియు ఎయిర్ కండీషనింగ్ సిస్టమ్.

కొల్లేటరల్ సెక్యూరిటీ : ఆస్తి-1 : శ్రీ గొట్టిపాటి నరేంద్రకుమార్ (తండ్రి : రామదాసు) గారి పేరున గల ఆస్తి, డాక్యుమెంట్ నెం. 3193/2020, తేది. 09-09-2020 ప్రకారం : షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ రిజిస్ట్రీ అధికార పరిధి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గుంటూరు, కొరిటెపాడు, విద్యానగర్, 4వ లైన్, పాత అసెస్మెంట్ నెం. 5881/40, డి.నెం. 12/బి, విభజన తరువాత డి.నెం. 12-బి2 లోని 415.1/2 చ॥గ॥లు లేదా 347.41 చ॥మీ॥ల మొత్తం స్థలం విస్తీర్ణంలో 51.93 చ॥గ॥లు లేదా 43.42 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి ఆస్తి విస్తీర్ణంలో డోర్ నెం. 4-5-27/11తో గల నివాస ఫ్లాట్ యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఎస్‌బిఐ కాలనీ యొక్క ప్రహరీ గోడ, దక్షిణం : ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ మరియు తదుపరి కాకుమాను చిన్నయ్య గారి ఆస్తి, పడమర : వసంత సూర్యనారాయణ గారు వదిలిన ఆస్తి, మరలా దక్షిణం : వసంత పద్మజ గారి ఆస్తి, మరలా పడమర : 30 అ॥ల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం : కంచెర్ల శంకరరావు గారి ఆస్తి.

షెడ్యూల్-బి : పైన తెలిపిన షెడ్యూలు ఎ ఆస్తిలోని మొత్తం 415.1/2 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన విజయ గణపతి రెసిడెన్సీ మొదటి అంతస్తు నందు తూర్పు వైపున 1200 చ॥అ॥లు (కామన్ ఏరియా + కార్ పార్కింగ్ ఏరియాతో సహా) ప్లింత్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం. 202 యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు. ఫ్లాట్ హద్దులు : తూర్పు : గ్రౌండ్ లెవల్‌లో గల ఓపెన్ ఏరియా, దక్షిణం : గ్రౌండ్ లెవల్‌లో గల ఓపెన్ ఏరియా, పడమర : ఉమ్మడి మెట్లు, ఉమ్మడి వరండా మరియు లిఫ్ట్, ఉత్తరం : గ్రౌండ్ లెవల్‌లో గల కామన్ ఏరియా.

తేది : 25-09-2025 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు | పంజాబ్ నేషనల్ బ్యాంక్


# డి సిఎం పవన్ త్వరగా కోలుకోవాలి

## ఆకాంక్షించిన మంత్రి లోకేష్, ఓజి విజయోత్సవాలు అభిమానులతో జరుపుకోవాలి

**విజయవాడ, సెప్టెంబరు 26, ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన గత నాలుగు రోజులుగా వైరల్ జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు. దీనిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పవన్ కల్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, ఖిఓజీఖి చిత్రం విజయం సాధిం చడంపైనా తన అభినందనలు తెలియజేశారు. పవన్ కల్యాణ్ త్వరగా శక్తిని పుంజుకుని, పూర్తి ఆరోగ్యవంతులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్‌కు మీ సేవలను కొనసాగిస్తూ మాకు స్ఫూర్తినివ్వాలి. అలాగే, మీ అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి ఖిఓజీఖి సినిమా అద్భుత విజయాన్ని మీరు జరుపుకోవాలి" అని లోకేశ్ తన సందేశంలో పేర్కొన్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ గ్యాంగ్ స్టర్ గా నటించిన హై ఓల్టేజ్ యాక్షన్ చిత్రం ఖిఓజీఖి సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రం ప్రీమియర్స్ నుంచే హిట్ టాక్ సొంతం చేసుకుంది. రివ్యూలన్నీ పాజిటివ్ గా ఉండడంతో పవర్ స్టార్ ఫ్యాన్స్ ఆనందంతో పొంగిపోతున్నారు.

# సిరులనొసగే శ్రీమహాలక్ష్మిదేవిగా దుర్గమ్మ

## - ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శించుకున్న 90వేల మంది భక్తులు - అన్ని క్యూలైన్లు ఉచితమే

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో శ్రీమహాలక్ష్మి దేవిగా శుక్రవారం భక్తులను కటాక్షించారు. సకల సంపదలనొసగే శ్రీమహాలక్ష్మి దేవి అలంకారం తో పాటు శుక్రవారం కావడంతో సాయంత్రం 5 గంటల వరకు సుమారు 90వేల మంది భక్తులు దుర్గమ్మవారిని దర్శించుకున్నట్లు ఇఓ తెలి చేశారు. - కాణిపాకం దేవస్థానం నుండి దుర్గమ్మకు పట్టు వస్త్రాలు: అమ్మల గన్నమ్మ శ్రీ దుర్గమ్మ వారికి శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివార్ల దేవస్థానం నుండి శుక్రవారం పట్టువస్త్రాలు



గవర్నర్‌కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం



అచ్చెన్నాయుడుకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

అందాయి. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, శ్రీ కాణీ పాకం దేవస్థానం ఇఓ పెంచల కిషోర్ తదితర బృందం పట్టువస్త్రాలను తీసుకుని శ్రీ దుర్గమ్మవారి ఆలయానికి రాగా అక్కడ ఇఓ వికె శీనా నాయక్ వేదమంత్రపఠనాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తీసుకెళ్ళారు. అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, ప్రసాదాలు, మెమొంటో, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- ఐదోరోజు 90,006 భక్తులకు దర్శనం: ఐదవరోజు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మంది భక్తులు దర్శించుకున్నట్లు 90,006 మంది భక్తులు దుర్గమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శించు కున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ వెల్లడించారు. 23,656 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు రు. 28లక్షల 21,637 ల ఆదాయం వచ్చిందన్నారు. ఆలయంలో శుక్రవా రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పారు. కలెక్టర్ .లక్ష్మీషా, కమీషనర్ .రామచంద్రమోహన్, .ఇఓ వికె .శీనా నాయక్ లు ఏర్పాట్లు ఎప్పటికపుడు పరిశీలిస్తూ భక్తుల మన్ననలందు కున్నారు. వృద్ధులకు, వికలాంగులకు బ్యాటరీ బండ్ల ద్వారా ఆలయానికి తీసుకొచ్చి శ్రీఅమ్మవారి దర్శన ఏర్పాటు

# ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించాలి

## వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** అధికారుల మధ్య సమన్వయం, నిర్లక్ష్యం కారణం గా గత పదేళ్లుగా నీలోఫర్ ఆసుపత్రిలోని నిరుపయోగంగా ఉన్న ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించేలా చర్యలు తీసుకో వాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామో దర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ధర్మశాల భవనాన్ని నిరుపయో గంగా ఉంచడంపై మంత్రి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎంతో ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీలోని అనుబంద 10 టీచింగ్ అసుపత్రులలో వైద్య సేవల బలోపేతంపై వైద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి వరసగా సమీ క్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఉస్మానియా మెడికల్ కాలేజీకి అనుబంద కాలేజీ నిలోఫర్ అసుపత్రి లో ఓపి, ఐపి, రోగులకు అందిస్తున్న సేవలు, ఎక్విఫ్ మెంట్ ఉపయోగం, రిపేర్లు, డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ఇతర సిబ్బంది, రోగులకు కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. నీలోఫర్ ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల నుండి అసుపత్రికి వచ్చే నిరుపేద కుటుంబాలకు చెందిన రోగుల సహాయకులు ఆసుపత్రి బయట చెట్ల కింద, ఆసుపత్రి రోడ్డు పక్కన ఎదురుచూపులు చూస్తూ నిలువ నీడ లేక పడుతున్న పరిస్థితిపై మంత్రి దామోదర రాజనర్సింహ చలించి పోయా రు. మానవత్వంతో వారిని అక్కున చేర్చుకోవాలని అధికారులను అదేశించారు.

అసుపత్రిలో అన్ని భవనాల పరిస్థితిపై ఆరాతీశారు. నిలోఫర్ అసుపత్రి స్థలంలో రోగుల సహాయకుల కోసం జిహెచ్ఎం సి వారి సహాకారంతో పదేళ్ళ క్రితం నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉన్న విషయాన్ని మంత్రి తెలుసుకున్నారు. అధికా రుల మధ్య సమన్వయం, నిరక్ష్యం కారణంగా గత పదేళ్ళుగా ధర్మశాల భవనాన్ని రోగుల సహా యకులకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడంపై మంత్రి రాజనర్సింహ అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నిలోఫర్ అసుపత్రిలోని ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించాలని అధికారులను అదేశించారు. మంత్రి అధేశాల మెరకు రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ అధ్యక్షతన నిలోఫర్ అసుపత్రి డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ఎండి ఫణింద్ర రెడ్డి, డిఎంఈ డాక్టర్ నరేంద్ర, జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, అసుపత్రి సూపరిటెండేంట్ డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అధికారులు ధర్మశాల భవనాన్ని (జీ ప్లస్ 3 భవనంలో 72 రూములు ఉన్నాయి) పరిశీలించారు. నిలోఫర్ అసుపత్రిలో వైద్య చికిత్స కోసం రోగుల సహాయకుల కోసం ధర్మశాల భవనాన్ని స్వాధీనం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జిహెచ్ఎంసి అదేశించారు. ధర్మశాల భవనంలో గదులను రోగుల సహాయకులకు కేటాయించడం జరిగింది.

## నేటి అలంకరణ

## శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి



"ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తిక శోభినాశమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్"

పూర్వం ఆలయంలో అమ్మవారికి వామాచార పద్ధతిలో బట్టలు సమర్పిస్తూ పూజలు జరిగేవట. ఆ కాలంలో ఆలయాన్ని సందర్శించిన శ్రీ శంకరాచార్యుల వారు వామాచార పద్ధతిని తొలగించి దక్షిణాచార పద్ధతిలో నిత్యం అమ్మవారికి పూజలు జరిగేలా ఏర్పాటుచేసి తన దివ్యశక్తితో ఆలయంలో శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించారు. శంకరాచార్యులవారి ఆదేశానుసారం ఆనాటి నుండి ఈనాటి వరకు అమ్మవారి అష్టోత్తరాలు కాకుండా శ్రీలలితా అష్టోత్తరశతనామ, సహస్రనామాలతోనే పూజలు జరుగుతున్నాయి. ఆ కారణంగానే దుర్గాదేవిని శ్రీలలితా త్రిపురసుందరీ దేవిగా అలంకరిస్తారు. శ్రీమహాలక్ష్మీదేవి శ్రీసరస్వతీదేవి ఇరువైపులా నిల్చుని వింజామరలు వీస్తుండగా చిరునవ్వులు చిందిస్తూ చేతిలో చెరుకుగడను ధరించి శివుని వక్షస్థలం మీద ఆసీనురాలైన వరదాభయ మూర్తిగా ప్రకాశించే శ్రీలలితాత్రిపురసుందరీ దేవి త్రిపురాత్రయంలో రెండోశక్తి. దేవీ ఉపాసకులకు ఈమె ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం లలితత్రిపురసుందరీదేవి అమ్మవారు. శ్రీపార్వతి, శ్రీలక్ష్మీ, శ్రీసరస్వతుల శక్తులతో కూడిన దివ్యశక్తులను కలిగిన మాతగా శ్రీలలితాత్రిపుర సుందరీదేవి దర్శనమిస్తుంది. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్ఠాన దేవతగా లలితత్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ అమ్మవారు. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున శ్రీలక్ష్మీదేవి, ఎడమవైపున శ్రీసరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. ఇరుపక్కల లక్ష్మీసరస్వతులను ఉంచుకొని, మనం ప్రార్థించిన వెంటనే దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వర్యాభీష్టాలను ఈ అమ్మవారు సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహారరూపిణి, కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు (ముత్తైదువలకు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**వస్త్రం:** గంధపు వర్ణం
**పుష్పాలు :** గులాబీలు, తెల్ల పద్మాలు
**నివేదన:** పాలు, పెరుగు, వెన్న, తేనె, బెల్లం, పండ్లు, పాలపొంగలి వంటి బాలబోగం (సారస్వత నైవేద్యం) గారెలు
**మంత్రం:** 'ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రేనమః' అనే మంత్రాన్ని 108సార్లు జపించాలి. శ్రీచక్రానికి లలితా అష్టోత్తరంతో కుంకుమార్చన చేస్తూ మాంగల్యబలం కోరుతూ సువాసినిలు పూజ చేయ్యాలి.

- భట్టిప్రోలు నటరాజ కుమార్

# జల సంరక్షణతోనే జన సంరక్షణ: మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వర్షపు నీటి సంరక్షణలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవడం పట్ల మంత్రి సీతక్క గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో ప్రత్యేకంగా అభినం దించారు. వర్షపు నీటి సంరక్షణలో దేశంలో కెల్లా తెలంగాణ ఉత్తమ రాష్ట్రంగా ఎంపిక కావడం వెనక తెలం గాణ ప్రభుత్వ సంకల్పంతో పాటు, పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారుల సమన్వయం, క్షేత్రస్థాయి సిబ్బంది తోడ్పాటు ఎంతగానో ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. జల సంరక్షణతోనే జన సంరక్షణ సాధ్యమవుతుందని, జల సంరక్షణలో భాగమైన గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బందినీ అభినంది స్తున్నట్లు చెప్పారు. గురువారం కేంద్రం ప్రకటిం చిన జల సంచాయ్ జన భాగీదారీ 1.0 విభాగంలో తెలంగాణకు అగ్రస్థానం దక్కింది.

తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధిశాఖ ఆధ్వర్యంలో 5,20,362 వర్షపు నీటి సంరక్షణ పనులు పూర్తి అయ్యాయి. చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పనుల్లో తెలంగాణ దేశంలో తొలి స్థానంలో నిలి చింది. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణ విజయ వంతమైంది. అయితే 5 లక్షలకు పైగా వర్షపునీటి సంరక్షణ పనులను పూర్తి చేయడంలో పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి శాఖ కీలకంగా వ్యవహరించింది. ఈ విజయానికి కారణమైన తెలం గాణ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని సచివాలయంలో మంత్రి ప్రత్యేకంగా అభినందించడంతో ఆ శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# మద్యం షాపులకు రిజర్వేషన్ల కేటాయింపులు పూర్తి

## రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు..

## గౌడలకు 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131 కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొత్తంగా 2620 మద్యం షాపులకు రిజర్వేషన్ల ఖరారు పూర్తి చేశారు. మద్యం దుకాణాల్లో గౌడలకు, ఎస్సీలకు, ఎస్టీలకు రిజర్వేషన్ల ప్రక్రియ అయా జిల్లా కలెక్టర్ల సమ క్షంలో డ్రా పద్దతిలో కేటాయింపులు జరిగాయి. కొత్త మద్యం దుకాణాలకు నోటీఫికేషన్ వెలువరించారు. అనం తరం రిజర్వేషన్ల ప్రక్రియ కూడ పూర్తి చేశారు. దరఖా స్తుల వేయడమే తరువాయిగా మిగిలింది. దరఖాస్తు దారులు రిజర్వేషన్లకు సంబంధించిన మద్యం షాపులకు మినహా మిగిలిన మద్యం షాపులకు ఎన్ని దరఖాస్తులైన చేసుకునే అవకాశం కల్పించారు. దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం ప్రారంభమైంది. అక్టోబరు 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆక్టోబరు 23న డ్రా పద్దతిలో మద్యం దుకాణాల యజమాను లను లాటరీ పద్దతిలో ఎంపిక చేయనున్నారు. దరఖాస్తుదారులు ప్రధానంగా మద్యం దుకా ణానికి దరఖాస్తుకు రూ.3 లక్షల డీడీ కాని, చలాన్ ద్వారా రుసుం చెల్లించాల్సి ఉంటుంది. రిజర్వేషన్ల కోటా ఉన్న వారికి కూడ ఇదే పద్దతులు వర్తిసాయని ఎక్సైజ్ అధికా రులు తెలిపారు. దరఖాస్తుతోపాటు మూడు కలర్ పాస్‌పోర్టు ఫోటోలు, ఆధార్, పాన్‌కార్డుల జీరాక్స్ కాపీ లను జత పరుచాల్సిందన్నారు. దరఖాస్తుల కోసం డీడీలను కాని చాలన్ల ద్వారా కాని ఆయ డీపీఓ పేరున తీయాల్సి ఉంటుందన్నారు. మద్యం దుకాణాల రిజర్వేషన్ల వివరాలు జిల్లాల వారిగా ఇలా ఉన్నాయి :ఆదిలాబాద్‌కు 40 వైన్‌షాపులు కేటాయించగా వాటిలో 1 గౌడ, ఎస్సీ 5, 9 ఎస్టీలకు కేటాయించారు. ఆసి షాబాద్‌లో 32 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 2, ఎస్సీ 4, ఎస్టీలకు 5, మంచిర్యాలలో 73 వైన్ షాప్‌లు కేటాయించగా వాటిలో 6 గౌడ, ఎస్సీకు 10, ఎస్టీలకు 6, నిర్మల్లో 47 ఉండగా వాటిలో గౌడకు 3, ఎస్సిలకు 5, ఎస్టీలకు 1, హైదరాబాద్‌లో 82 ఉండగా వాటిలో గౌడకు 3, ఎస్సీలకు 5, ఎస్టీలకు 1, సికిందరా బాద్‌లో 97 వైన్‌షాపులకు గాను 6 గౌడ, ఎస్సీలకు 7, ఎస్టీలకు 1, జగిత్యాలలో 71 ఉండగా వాటిలో గౌడకు 14, ఎస్సీలకు 8, ఎస్టీలకు ఎటువంటి రిజర్వేషన్ కల్పించ లేదు. అదేవిధంగా కరీంనగర్‌లో 94 వైన్‌షాపులకు 17 గౌడ, ఎస్సీలకు 9, పెద్దపల్లిలో 74 ఉండగా వాటిలో గౌడలకు 13, ఎస్సీకు 8, సిరిసిల్లలో 48 వైన్‌షాపులు ఉండగా వాటిలో 9 గౌడకు, ఎస్సీలకు 5, ఖమ్మంలో 116 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 18, ఎస్సీలకు 14. ఎస్టీలకు 8, కొత్తగూడెంలో 88 వైన్‌షాపులకు గాను 6 గౌడ, 7 ఎస్సీ, 44 ఎస్టీలకు, గద్వాల్లో 34 ఉండగా వాటిలో గౌడకు 5, ఎస్సీలకు 6, మహబూబ్‌నగర్‌లో 90 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడ 14, ఎస్సీలకు 10, ఎస్టీలకు 3, నాగర్‌కర్నూల్‌లో 67 వైన్ షాపులు ఉండగా వాటిలో గౌడకు 9, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, వనపర్తిలో 36 వైన్‌షాపులు ఉండగా 4 గౌడ, ఎస్సీ 5, ఎస్టీ 1లకు మెదక్‌లో 49వైన్ షాపులు ఉండగా గౌడకు 9, ఎస్సీలకు 6, ఎస్టీలకు 1, రంగారెడ్డిలో 101 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 9, ఎస్సీలకు 13, ఎస్టీలకు 2, సిద్దిపేటలో 93 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 16, ఎస్సీలకు 19, నల్గొండలో 154 వైన్‌షాపులు ఉండగా గౌడకు 34, ఎస్సీలకు 14, ఎస్టీలకు 4, సూర్యపేటలో 93 వైన్‌పులు ఉండగా వాటిలో గౌడ 27, ఎస్సీలకు 10, ఎస్టీలకు 3, భువనగిరిలో 82 వైన్‌షాపులు ఉండగా వాటిలో 21 గౌడ, 7 ఎస్సీ, ఎస్టీలకు 1, కామారెడ్డిలో 49 వైన్‌షాపులు ఉండగా వాటిలో 7 గౌడ, 5 ఎస్సీ, 2 ఎస్టీ, నిజామాబాద్‌లో 102 వైన్‌షాపులకు గాను 11 గౌడ, 11 ఎస్సీ, 2 ఎస్టీ, మల్కాజిగిరిలో 88 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 12, ఎస్సీలకు 7, ఎస్టీలకు 1, మేడ్చెల్‌ల్లో 118 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 11, ఎస్సీకి 5 ఎస్టీకి 1, సరూర్‌నగర్‌లో 138 వైన్‌షాపులు ఉన్నాయి.


**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**ape-Procurement Tender Notice**
Tenders are invited from APEPDCL for supply of Various types of MCCBs through ape-Procurement. For further details please visit www.apeprocurement.gov.in.

**GeM Tender Notice**
Tenders are invited from APEPDCL for supply of 63 kVA & 25 kVA DTRs through GeM Portal. For further details please visit https://gem.gov.in/ Phone No.: 0891-2582302, 303, Email: cgm_pmm@apeasternpower.com

Advt-92 | Sd/- Chief General Manager /P&MM (FAC)

27-09pg6exHMNWJQEP 10 GNT_27-09pg6exHMNWJQEP.qxd 9/27/2025 12:18 AM Page 1



## స్కేటింగ్ క్రీడాకారిణికి అభినందనలు



చైత్రదీపికకు ప్రశంసాపత్రం అందిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, సెప్టెం బర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** నర్సీపట్నంకు చెందిన స్కేటింగ్ క్రీడా కారిణి పి.చైత్రదీపిక శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడును ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసింది. ఇటీవల ఆస్ట్రేలియాలోని మోంట్ వారెన్‌లో జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో చైత్రదీపిక భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీల్లో పేర్ స్కేటింగ్, ఇన్‌లైన్, కపుల్ డాన్స్ విభాగాల్లో బంగారు పతకం సాధించి, మూడు బంగారు పతకాలు గెలుచుకుంది. ఈ విజయాలతో దేశానికి అంతరా ్జతీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చింది. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు అంతర్జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి దేశానికి పేరుప్రతిష్టలు తెచ్చినందుకు చైత్రదీపికను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో పతకాలు సాధించి భారతదేశాన్ని గర్వపడేలా చేయాలని ఆకాంక్షించారు. చైత్రదీపికకు ప్రశంసా పత్రం అందజేసారు.



## వేడి పాల పాత్రలో పడి చిన్నారి మృతి

**- బుడి బుడి అడుగులతో సందడి చేసేచిన్నారి**

**- బాలిక మృతిని జీర్ణించుకోలేని కుటుంబ సభ్యులు**

**బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** బుడి బుడి అడుగులు వేస్తూ ఇళ్లంతా తిరుగూ సందడిచేసే చిన్నారి మృతిచెందడం బాధాకరం. నీకు అప్పుడే నిండు నూర్లే నిండాయా అంటూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెల్లితే అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామ సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సేవా సుప్రీం ఏజెన్సీ కింద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కృష్ణవేణి కుమార్తె అక్షిత (17 నెలలు) గురుకుల పాఠశాలలో ఆడుకుంటూ కిచెన్‌లోకి వెళ్లి విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన వేడిపాల పాత్రలో పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. తల్లి కృష్ణవేణి గమనించి చిన్నారిని బయటకు తీసి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చిన్నారికి మెరుగైయిన చికిత్సకొరకు కర్నూల్‌కు రెఫర్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నారి మృతికి కారణమైన గురుకుల సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## వర్శిటీల్లో రాజకీయాలొద్దు!

**● అలా చేస్తే కఠిన చర్యలు ● ఏయూలో విద్యార్థుల ఆందోళన సరికాదు**

**● క్లాస్‌లు జరుగకుండా అడ్డుకోవడమేంటి? ● విద్యాశాఖ మంత్రి లోకేష్ మండిపాటు**



**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థి మృతి చెందడంతో ఉద్రిక్తత నెలకొంది... నిన్నటి నుండి విద్యార్థులు ఆందోళన కొనసాగిస్తున్నారు... వీసీ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థి మృతిపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వర్సిటీలో రాజకీయాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. నిన్న ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని తెలిపారు. అయితే, అంబులెన్స్‌లో తీసుకెళ్ళినా కాపాడలేక పోయారని అన్నారు. కానీ, కొందరు ఉద్దేశ్యపూర్వకంగా క్లాస్‌లు జరుగకుండా అడ్డుకోవడం సరికాదని హితవు చెప్పారు. విద్యాలయాల్లో రాజకీయ జోక్యం ఉండకూడదన్నారు. ఆంధ్రా యూనివర్సిటిని టాప్- 100లో ఉంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు లోకేశ్. ప్రభుత్వం ఎలాంటి చర్చలకైనా సిద్ధంగా ఉందని, అంతేకానీ వైస్ ఛాన్సలర్‌లను ఇబ్బంది పెట్టడం, ఆటంకాలు సృష్టించడం సరికాదన్నారు. అలా కాకుండా రాజకీయం చేస్తామంటే కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో జరిగిన అవకతవకలపై కమిటీ వేస్తాం. 100 రోజుల్లోపు రిపోర్ట్ తెప్పించి యాక్షన్ తీసుకుంటామని మంత్రి లోకేష్ ప్రకటించారు. కాగా బిఇడి సెకండ్ ఇయర్ విద్యార్థి మణికంఠ మృతి పట్ల విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు గురువారం రాత్రి వీసీ చాంబర్‌లోకి చొచ్చుకొని పోయి రచ్చరచ్చ చేశారు. శుక్రవారం రోజు యూనివర్సిటీ బంద్‌కు విద్యార్థి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. అందులో ఈ రోజు పరీక్షలు, క్లాస్‌లు బహిష్కరించి ఆందోళనకు దిగారు. అయితే, విజయనగరానికి చెందిన వింజమూరి వెంకటసాయి మణికంఠ అనే 25 ఏళ్ళ విద్యార్థి యూనివర్సిటీలో బీఈడీ రెండో సంవత్సరం చదువుతూ క్యాంపస్‌లోని శాతవాహన హాస్టల్‌లో ఉంటున్నారు. గురువారం ఉదయం వాష్‌రూంలో జారిపడ్డారు. విద్యార్థులు వెంటనే వర్సిటీ ఆవరణలో ఉన్న డిస్పెన్సరీకి ఫోన్ చేసి అంబులెన్స్‌ను రప్పించినా ప్రాణాలు కాపాడలేకపోయారు. తనకు ఊపిరి అందడం లేదని, ఆక్సిజన్ పెట్టాలని మణికంఠ కోరారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో ఆ తర్వాత కేజీహెచ్‌కు తీసుకువెళ్ళారు. కానీ, అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థులు అప్పటి నుంచి ఆందోళన చేస్తున్నారు.

## శ్రీకాళహస్తిలో పరిశ్రమలు మస్తు... ఉపాధి శూన్యం



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్ర నియోజకవర్గంలో పరిశ్రమలు లెక్కలేనన్ని ఉన్నాయని అయితే స్థానికులకు ఉపాధి అవకాశాలు అంతంత మాత్రంగా ఉన్నాయని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శుక్రవారం శాసనసభ ప్రశ్నల సమయంలో ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో సుమారు 100 పరిశ్రమలకు పైగా పెద్ద, మధ్యతరహా పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇదో పారిశ్రామిక హబ్‌గా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అయితే ఇక్కడి పరిశ్రమల్లో పొరుగు రాష్ట్రాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయని, కానీ స్థానికులకు ఉపాధి రావటం లేదని దాంతో ప్రజలు తనను నిలదీస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. అపాచి లాంటి పరిశ్రమలు ఎందుకో పునాది రాళ్ళకే పరిమితమయ్యాయని సుధీర్‌రెడ్డి వివరించారు. రూ.6 వేల కోట్లతో చేపట్టిన మన్నవరం భెల్ ప్రాజెక్టు మూతపడిందన్నారు. ఆ స్థలాన్ని ఇతర పరిశ్రమలకు కేటాయిస్తే కొత్త పరిశ్రమలు వస్తాయని సుధీర్‌రెడ్డి ప్రస్తావించారు.

అలాగే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ప్రస్తావించారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల కొరత, గ్రీన్ అంబాసిడర్లకు 6నెలల జీతాలు ఇవ్వటం లేదని, రైతులకు అవసరమైన యూరియా అందించటంలో కొందరు డీలర్లు కాంప్లేక్సు ఎరువుల పేచీ పెడుతున్నారని ప్రస్తావించారు.



## మహాలక్ష్మీ అలంకారంలో ముత్యాలమ్మ తల్లి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని మహాలక్ష్మీ అలంకారంలో కరెన్సీ నోట్లతో ముస్తాబు చేసారు. ఈ అలంకారాలు చూడటానికి ఇట్టే ఆకట్టుకునే రీతిలో ఉన్నాయి. కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు అమ్మవారి మూలవిరాట్టుకు మహాలక్ష్మీ అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం మహిళా భక్తులను ఆకట్టుకుంది. ముత్యాలమ్మ ఆలయం, ముత్యాలమ్మ గుడి వీధిలోని ఏడుగంగమ్మల ఆలయం, కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో రెండేళ్ల తరువాత భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. వీరికి తగ్గట్లు ఆలయాధికారులు ఏర్పాట్లు చేసారు.


## 28న మెగా కార్నివాల్ వాక్

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా ఈ నెల 28న మెగా కార్నివాల్ వాక్‌తో పాటు దుర్గమ్మ ఉత్సవ రథయాత్రకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో మూడు వేల మంది కళాకారులు 30 రకాల ప్రదర్శనలిస్తారు. 28నసాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 గంటల వరకు బందరు రోడ్డు లోని ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు సుమారు 2.8 కిలోమీటర్ల మేర రథయాత్ర సాగనుంది. రహదారి పొడవునా 30 కళారూపాలతో 250 వరకు ప్రదర్శనలిస్తారు. ఈ సమయంలో హెలికాప్టర్‌తో పూలు జల్లుతారు. దారి పొడవునా లేజర్ లైటింగ్, బాణసంచా వెలుగులు ఆకట్టుకోనున్నాయి. ఇంత మంది కళాకారులు కళారూపాలతో రథయాత్ర జరగనుండటం విజయవాడ చరిత్రలో మొదటిసారి. ఒకే కార్యక్రమంలో వెయ్యి మంది డప్పు కళాకారుల విన్యాసాల ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాక దాదాపు ఖరారైంది. మరుగున పడుతున్న మన కళలకు జవసత్వాలు తీసుకురావడమే విజయవాడ ఉత్సవ్ ధ్యేయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, విజయవాడ ఉత్సవ్ నిర్వాహక సభ్యుడు పట్టాభిరాం తెలిపారు.

## దేవుడి సొమ్మును దోచినోళ్లను శిక్షించండి

**● టిటిడి పరకామణిలో వేల కోట్ల దొంగతనం ● రవికుమార్ నుండి టిటిడి మాజీ ఛైర్మన్ భూమన, తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు ● సిట్‌తో దర్యాప్తు చేయించాలి ● ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**గండేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భారీగా దోచుకున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో సంచలన ఆరోపణలు చేశారు. పరకామణిలో సివి రవికుమార్ 29 ఏప్రిల్ 2023న దొంగిలించిన ఘటన సీసీ ఫుటేజీ ద్వారా రెడ్ హాన్డెడ్‌గా పట్టుకున్నారని, విచారణలో రూ.200 కోట్ల మేర భారతీయ కరెన్సీ ఇదేవిధంగా దొంగిలించాడు అన్నది నిర్ధారణ అయిందని జ్యోతుల నెహ్రూ అన్నారు. 29 ఏప్రిల్ 2023లో పరకామణి కాంప్లెక్స్‌లో జరిగిన దొంగతనం 100 యూఎస్ డాలర్లు కంప్లైంట్‌లో వైవి సతీష్ కుమార్ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ దొంగతనం జరిగిన రోజే తిరుపతి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. కానీ వైసిపి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని అదే కంప్లైంట్ 9 సెప్టెంబర్ 2023న లోక్ అదాలత్‌లో రాజీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక దొంగతనం కేసులో రాజీ చేయడం తానెక్కడా చూడ లేదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. స్వామి వారి హుండీని వైసిపిలోని కీలక నేతలు దోచుకున్నారని విమర్శించారు. టిటిడిలో దోచుకున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు కూడా ఇందులో వాటాలు చేరాయని ఆరోపించారు. వైసీపీ పాలనలో శ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనం కేసును సిట్ విచారణకు ఆదేశించాలని కోరారు. జగన్ ప్రభుత్వంలో టిటిడిలో సివి రవికుమార్ దగ్గరనుండి భూమన కరుణాకర్ రెడ్డికి ఉన్నతాధికారులుగా పనిచేసిన వారికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయని ఆరోపణలు గుప్పించారు. సీబీసీఐడీ నివేదికలో టిటిడిలో గత వైసిపి పాలనలో వేలాది కోట్లు కొట్టేశారని, ఐదు సంవత్సరాలు దోచుకున్నారని ఆరోపించారు. లెక్కలేనన్ని ఆస్తులు కొన్నారని, దాదాపు 200 కోట్ల రూపాయలు ఆస్తులను సివి రవికుమార్ ఒక్కడే సంపాదించారని ఇంకా ఇలాంటి వారు ఎందరో ఉన్నారని పేర్కొన్నారు. పరకామణిలో గత వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా అవకతవకలు చేసినట్టు వారే ఒప్పుకుని స్టేట్‌మెంట్లు ఇచ్చారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. దేవుడు సొమ్మును దోచేసిన వారందరినీ సిట్ విచారణలో దోషులుగా నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వాన్ని కోరారు.



## బాలయ్య వ్యాఖ్యలపై రగడ

**● రాజకీయ నేతల మాటల యుద్ధం ● హీరోల అభిమానుల నిరసనలు ● వివాదానికి కేంద్ర బిందువుగా హిందూపురం ఎమ్మెల్యే వ్యాఖ్యలు**



**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. జగన్‌ను ఉద్దేశించి సైకోగాడు అనడం, చిరంజీవిని అవమానించారనడం ఈ కూటమి ప్రభుత్వంలో కూడా తనకు గౌరవం ఇవ్వలేదనడం ఇప్పుడు సంచలనం కలిగిస్తున్నాయి.

జగన్ అధికారంలో ఉన్నప్పుడు సినిమా వాళ్లను అవమానపరిచారనే దానిపై మొదలైన రగడ ఇప్పుడు కూటమిలో కుంపట్లకు కారణమవుతోంది. సినిమా ఇండస్ట్రీలో విభేదాలకు మరింత ఆజ్యం పోసినట్లయింది. దీంతో వీటిని చక్కబెట్టుకోవాల్సిన పరిస్థితి ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఏర్పడింది. సినిమా వాళ్ల జగన్‌ను కలిసేందుకు వెళ్లినప్పుడు మొదట ఆయన సుముఖత వ్యక్తం చేయలేదని, చిరంజీవి గట్టిగా అడగడంతో ఆయన దిగి వచ్చారని అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రస్తావించారు. అయితే బాలకృష్ణ ఈ విషయాన్ని ఖండించారు. అప్పుడెవరూ గట్టిగా అడగలేదన్నారు. అయితే చిరంజీవికి అవమానం జరిగిన మాట మాత్రం వాస్తవం అన్నారు. అయితే చిరంజీవిని అంతమాట అంటావా.. అని ఇప్పుడు మెగాస్టార్ ఫ్యాన్స్ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ మానసికస్థితి సరిగ్గా లేదంటూ వారు కొన్ని ధ్రువీకరణ పత్రాలు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలపై చిరంజీవి తమ్ముడు నాగబాబు కుడా మనస్తాపానికి గురైనట్లు జనసేన వర్గాల సమాచారం. సినిమా ఇండస్ట్రీలో చిరంజీవి, బాలకృష్ణ మధ్య పోటీ దశాబ్దాలుగా ఉంది. ఇప్పుడు కూడా అది కనిపించింది. కూటమి ప్రభుత్వంలో ఎఫ్‌డీసీ సమావేశానికి రూపొందించిన జాబితాలో తనను 9వ స్థానంలో ఉంచడంపైన కూడా బాలకృష్ణ అగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి ఎలా మర్యాద ఇవ్వాలో తెలీదా అని బాలయ్య ప్రశ్నించారు. ఈ లిస్ట్ ఎవడు రెడీ చేశాడంటూ మంత్రి కందుల దుర్గేశ్‌ను అడిగినట్లు కూడా ఆయన చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టింది. ప్రస్తుత సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ జనసేనకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇది టిడిపి, జనసేన మధ్య విభేదాలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

కూటమి ప్రభుత్వం మరో 10-15 ఏళ్లు కొనసాగాలని అటు పవన్ కల్యాణ్, ఇటు చంద్రబాబు కోరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాలకృష్ణ కామెంట్స్ సహజంగానే ఆ రెండు పార్టీల మధ్య విభేదాలకు కారణమయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వంలో చిరంజీవి భాగస్వామి కాకపోయినా ఆయన సోదరులు పవన్ కల్యాణ్, నాగబాబు కీలకంగా ఉన్నారు. కందుల దుర్గేశ్ కూడా ఆ పార్టీకి చెందిన వ్యక్తే. ఇప్పుడు వీళ్లందరినీ బాలకృష్ణ చిక్కుల్లో పడేశారు. ఈ చిక్కుముడులను విప్పాల్సిన బాధ్యత ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుపై పడింది. ఈ క్రమంలో తాజాగా బాలకృష్ణ మానసిక స్థితిపై అనుమానం ఉందని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. సినిమా ఫంక్షన్‌లకు 'పుచ్చుకొని' వెళ్లినట్లు అసెంబ్లీకి వచ్చావా? అని విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాట తీరు, వ్యవహార శైలి దారుణంగా ఉందన్నారు. నెత్తి మీద విగ్గు, దానిమీద గాగుల్స్, జేబులో చేతులు పెట్టుకుని మాట్లాడతారా? అని ప్రశ్నించారు. మీ స్థాయి ఏంటో జనసేన వారే తేల్చి చెప్పారు. బాలకృష్ణకు బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చేయించాలన్నారు. ఆయన మాట తడబడుతూ మాట్లాడుతున్నారని చెప్పారు. ఇదిలా ఉండగా... ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సోషల్ మీడియా కార్యకర్తలపై వేధింపులకు గురు చేస్తున్నారని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రిగా హెలికాప్టర్లలో తిరుగుతుండటం బాలకృష్ణ చూడలేకపోతున్నాడు. తన బావ చంద్రబాబుతో సమానంగా పవన్ కల్యాణ్ జామర్ కార్లలో తిరుగుతుంటే తట్టుకోలేకపోతున్నాడు. పవన్‌కు చంద్రబాబు ఒంగిఒంగి సలామ్ కొడుతుంటే కుతకుతలాడిపోతున్నాడు. బాలకృష్ణ వల్ల అసెంబ్లీ గేటు దగ్గర కూడా బ్రీత్ ఎనలైజర్లు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆయన తప్పతాగి కళ్లునెత్తికెక్కి మాట్లాడుతున్నాడు. అసలు సైకో బాలకృష్ణ. పవన్ కల్యాణ్‌ను చూసి తట్టుకోలేని సైకో బాలకృష్ణ అంటూ పేర్నినాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలకృష్ణ స్వయంగా నాతో ఫోన్లో మాట్లాడారు. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులపై ప్రమాణం చేసి చెబుతున్నా. దమ్ముంటే నువ్వు నీ తల్లిదండ్రులపై ప్రమాణం చెయ్యి.. అంటూ బాలకృష్ణకు పేర్నినాని సవాల్ చేశారు. నందమూరి తారకరామారావు, బసవతారకం ఎంత గొప్ప వ్యక్తులు. అలాంటి వారి కడుపున పుట్టిన నువ్వు ఇంతలా దిగజారిపోవడం సిగ్గుచేటు. అఖండ సినిమా కోసం బాలకృష్ణ నాకు స్వయంగా ఫోన్ చేశాడు. జగన్ మోహన్ రెడ్డితో అపాయింట్ మెంట్ ఇప్పించండి అని అడిగారు. బాలకృష్ణ ఫోన్ చేస్తే నేనే జగన్ మోహన్ రెడ్డికి విషయం చెప్పాను. వాళ్లు ఏ సాయం అడిగితే అది చేసిపెట్టమని చెప్పిన గొప్ప వ్యక్తి జగన్‌మోహన్ రెడ్డి అని పేర్ని నాని అన్నారు. వైఎస్సార్ ఎంత సాయం చేశాడో మర్చిపోయావా బాలకృష్ణ..? యావజ్జీవ శిక్ష నుంచి తప్పించుకున్న విషయం గుర్తు లేదా.. మనిషి జన్మ ఎత్తినవాడెవడైనా చేసిన సాయం మర్చిపోతాడా. జగన్‌మోహన్ రెడ్డిని కలవడం ఇష్టం లేకపోతే రావడం మానేయండి, అంతేకానీ ఎందుకు ఈ సైకో మాటలు అంటూ బాలకృష్ణపై పేర్నినాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో పక్క వైకాంగ్రెస్‌పార్టీ నేతల విమర్శలను టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో తిప్పికొడుతున్నారు. కొందరు బాలకృష్ణ అభిమానులు చిరంజీవి అభిమానులపై సామాజిక మాధ్యమాల్లో ఎదురుదాడి చేస్తున్నారు. రాజకీయంగాను, చలనచిత్ర రంగంలో బాలకృష్ణ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసాయి.



బీసీ ఉద్యోగుల సంఘాల నాయకులతో మంత్రి సవిత

## సివిల్ సర్వీసెస్‌కు ఉచిత కోచింగ్

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీ స్టడీ సర్కిల్ ద్వారా త్వరలో సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్‌లో మంత్రి సవితను ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వచ్చినందుకు మంత్రిని వారు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి సవితకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## నకిలీ పోలీస్ అరెస్ట్

**- ఉద్యోగాలిప్పిస్తామంటూ రూ.లక్షల్లో మోసం**



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** విజయవాడలో క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ అని చెప్పి తన పలుకుబడితో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురిని మోసం చేసి లక్షల్లో నగదుగా కాజేసిన నిందితుడిని, అతనికి సహకరించిన అతని తండ్రిని వేదాయపాలెం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు... న్యూ మిలటరీ కాలనీకి చెందిన తూపిలి వినోద్ కుమార్‌ను స్థానిక తెలుగు గంగ కాలనీ ఎదురుగా ఉన్న రాయల్ రెసిడెన్సిలో నివసించే దేవళ్ల సాయికృష్ణ అనే వ్యక్తి తాను విజయవాడ క్రైమ్ బ్రాంచ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు పరిచయం చేసుకున్నాడు. బీటెక్ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్న వినోద్ కుమార్‌కు తన పలుకుబడితో అటవీ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మిన వినోద్ కుమార్ పలు దఫాలుగా రూ.10 లక్షలకు పైబడి నగదు అందజేశాడు. ఎంతకీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో సాయికృష్ణ గురించి వాకబు చేయగా అతను పోలీస్ డిపార్ట్మెంట్‌కు చెందిన వ్యక్తి కాదని తెలియడంతో మోసపోయానని గ్రహించి వేదాయపాలెం పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు ఈ నెల 24వ తేదీ ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన వేదయపాలెం స్టేషన్ సీఐ కే శ్రీనివాసరావు విచారణలో ఇదే తరహాలో సాయికృష్ణ పలువురిని ఉద్యోగాల పేరుతో మోసం చేసి రూ.51 లక్షలు నగదు తీసుకున్నట్లు వెల్లడైంది. సాయికృష్ణ తండ్రి తూపిలి పోలయ్య సహకారంతోనే సాయికృష్ణ ఇటువంటి మోసాలకు పాల్పడ్డాడని, మోసం ద్వారా సంపాదించిన నగదును పోలయ్య బ్యాంకు ఖాతాలో ఉంచుతూ స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితులిద్దరిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుండి డూప్లికేట్ పోలీస్ ఐడి కార్డు, వైద్యుడి పేరుతో డూప్లికేట్ ఐడి కార్డు, పోలీస్ అధికారులు ధరించే యూనిఫామ్, సాక్సులు బ్యాడ్జీలు, బీఎండబ్ల్యూ కారు, ఒక స్కూటీ, రెండు ఖరీదైన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తక్కువ సమయంలో పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన వేదయపాలెం సిఐ కె శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాసరావు ఇతర స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, నగర డి.ఎస్.పి సింధుప్రియలు అభినందించారు.

## యోగా కోసం ప్రత్యేక పరిషత్ ఏర్పాటు

**విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలో ప్రచార కేంద్రాలు**

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యోగ ప్రచార పరిషత్ (ఏపీవైపీపీ) ఏర్పాటు కాబోతుంది. ఈ దిశలో ఆరోగ్యశాఖలో దేశీయ వైద్య విభాగం (ఆయుష్ శాఖ) ప్రణాళికను సిద్ధం చేసింది. యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనలు ప్రోత్సహించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలకు ఉపక్రమించింది. దీని ఏర్పాటుకు సుమారు రూ.10 కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా వేశారు పరిషత్ ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్రంలో విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి కేంద్రాలుగా ప్రచార కేంద్రాలు ఏర్పాటవుతాయి. పరిషత్ చైర్మన్‌గా వైద్యారోగ్య శాఖ మంత్రి వ్యవహరిస్తారు. ఇందులో పలువురు నిష్ణాతులు సభ్యులుగా ఉంటారు. యోగా, ప్రకృతి వైద్యం, ప్రజారోగ్యం రంగాలకు చెందిన నిపుణులతో విడిగా ప్యానళ్ల కమిటీలు ఏర్పాటవుతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌లోని యోగాధ్యయన పరిషత్‌ను ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం -2014లోని పదో షెడ్యూలులో చేర్చారు. పర్యవసానంగా, భౌగోళికంగా హైదరాబాదులో ఉన్న 4 యూనిట్లు తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి వెళ్లాయి. దీంతో రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనల్ని ప్రోత్సహించేందుకు యూనిట్లు లేవు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు 2025 రాష్ట్రంలో విజయవంతంగా జరిగాయి.



యోగాంధ్ర 2025 ప్రచార సమీక్ష సమావేశాల సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ప్రకృతి వైద్యం, యోగా ప్రయోజనాలు, పాఠశాల విద్యలో యోగాను సిలబస్‌గా ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా యోగా పరిషత్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ మేరకు ఆయుష్ అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయుష్ అధికారులతో విపులంగా చర్చించారు. అనంతరం పరిషత్ ఏర్పాటు, కార్యకలాపాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు ఎలా ఉండాలన్న దానిపై ఆయుష్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. వార్షిక వ్యయం కింద రూ.5 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేసింది. సుమారు 70 మంది వరకు సిబ్బంది. నిపుణులు అవసరమవుతారని అంచనా. సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం కింద పరిషత్ ఏర్పాటవుతుంది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి అదనంగా గ్రాంట్లు పొందే వీలుంది. ఈ పరిషత్ ద్వారా ఆరోగ్య సంరక్షణ నిపుణులు, అభ్యాసకులకు యోగా, ప్రకృతి వైద్యంపై శిక్షణ తరగతులు, పరిశోధలు జరుగుతాయి. రాష్ట్ర ప్రజల్లో యోగా, ప్రకృతి వైద్యం ప్రాధాన్యతపై అవగాహన పెంచడమే ధ్యేయంగా పరిషత్ కార్యకలా పాలుంటాయి. ఆరోగ్య సంరక్షణ, జీవనశైలి విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలో 26 జిల్లాలకు కలిపి విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలలో అధ్యయన, ప్రచార కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. విశాఖపట్నం ప్రచార కేంద్రం పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలున్నాయి. విజయవాడ కేంద్రం పరిధిలో కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలున్నాయి. ఒంగోలు కేంద్రం పరిధిలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలున్నాయి. తిరుపతి కేంద్రం పరిధిలోని రాయలసీమలోని జిల్లాలున్నాయి.

27-09pg7exHMNWJQE 11 GNT_27-09pg7exHMNWJQE.qxd 9/27/2025 12:32 AM Page 1






మిస్ ఇండియా పోటీల్లో మూడవ స్థానంలో నిలిచిన అమూల్య ప్రియదర్శిని

## 'మిస్ ఇండియా' పోటీల్లో సత్తెనపల్లి సుందరికి తృతీయ స్థానం

**సత్తెనపల్లి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణానికి చెందిన అమూల్య ప్రియదర్శిని మిస్ ఇండియాగా పోటీల్లో మూడవస్థానంలో నిలిచారు. గోవాలో జరిగిన ఈ అందాల పోటీల్లో ఆమె పాల్గొన్నారు. ప్రపంచ మిస్ యూనివర్స్ పోటీల్లో ఇండియా నుండి ఆమె పాల్గొననున్నారు. గతంలో 'మిస్ హైదరాబాద్'గా ఆమె ఎంపికయ్యారు. ఆమె తాతయ్య చిలుకా రమేష్ సహాయ లేబర్ ఆఫీసర్‌గా పని చేశారు.

## 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో మరింత ముందుకు

>> వ్యవసాయేతర భూమికి అనుమతి తెచ్చుకోవడం పెద్ద సమస్యగా మారిందని వివరించారు. నాలా యాక్ట్ వల్ల భూ యజమానులు కార్యాల యాల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు. సంబంధిత అధికారులు ఇతర పనుల్లో నిమగ్నమై ఉండటంతో అనుమతులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోందని వెల్లడించారు నాలా యాక్ట్ వల్ల బిల్డింగ్స్, ఇండస్ట్రీస్ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని తెలిపారు. మొత్తంగా ఏపీ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. నాలా యాక్ట్‌ను రద్దుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కూడా ప్రకటించారని గుర్తుచేశారు. సీఎం ఆదేశాల మేరకు ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టత ఇచ్చారు.

## మరో ఐదు రోజులు వర్షసూచన

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం బలపడుతుందని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఈ అల్పపీడనం కొన్ని గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. అది శనివారం ఉదయానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశముందని అంచనా వేశారు. దీని ప్రభావంతో 5 రోజులపాటు మోస్తరు వర్షాల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం,తుపాను హెచ్చరికల కేంద్రాలు తెలిపాయి.ఇక వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతుండగా, మరోవైపు తూర్పుమధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ, నేడు వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే 5 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, ప.గో., కోనసీమ, కర్నూలు ఎల్లో అలెర్ట్ ఇచ్చారు.ఇదిలా ఉండగా ఇవాళ నంద్యాల, అనంతపురం, కడప జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురస్తాయని తెలిపింది. కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఐ సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. కృష్ణపట్నం మినహా మిగతా ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎవ్వరి మొబైల్ లోనైనా దామిని యాప్ ఉంటే పిడుగుల సమాచారాన్నివారే తెలుసుకోవచ్చు. ఇది ఆండ్రాయిడ్, ఐఫోన్ రెండింటిలోనూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. మనకు దగ్గరలో 20 నుంచి 20 కిలోమీటర్ల పరిధిలో పిడుగులు పడే అవకాశాలు ఉంటే గనక ఈ యాప్ మనల్ని ముందుగానే అప్రమత్తం చేస్తుంది. అలాగే కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్లు ఈ యాప్‌లో నమోదు చేయవచ్చు. దాంతో వారిని అప్రమత్తం చేసే వీలుంటుంది.

## పదిస్థానాల్లో పోటీచేసేందుకు ఎంఎన్ఎం కసరత్తులు

### డిఎంకెపై ఒత్తిడి పెంచాలని కమల్‌హాసన్‌కు నేతల సూచన

**చెన్నై, సెప్టెంబరు 26:** డీఎంకే కూటమిలోని 'మక్కల్ నీదిమయ్యం' (ఎంఎన్ఎం) ఈ సారి ఎన్నికలకోసం మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. 'ఇండియా' కూటమిలో వున్న ఆ పార్టీ.. ఇప్పటికే తమకు మెరుగైన అవకాశాలున్న నియోజకవర్గాలను గుర్తించడంతో పాటు ఆ స్థానాలను డీఎంకే తమకు కేటాయించేలా ఒత్తిడి పెంచాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పది స్థానాల్లో ఎంఎన్ఎం పోటీచేయాలని పార్టీ సమావేశంలో నేతల సూచించారు. డీఎంకే 'ఇండియా' కూటమిలో వున్న ఆ పార్టీ.. ఇప్పటికే తమకు మెరుగైన అవకాశాలున్న నియోజకవర్గాలను గుర్తించడంతో పాటు ఆ స్థానాలను డీఎంకే తమకు కేటాయించేలా ఒత్తిడి పెంచాలని భావిస్తోంది. ప్రస్తుతం అన్ని పార్టీలూ అసెంబ్లీ ఎన్నికల వైపే దృష్టిసారిస్తున్నాయి. ఆ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహరచనలు రూపొందించుకుంటున్నాయి. ఆ కోవలోనే ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ నేతృత్వంలోని ఎంఎన్ఎం గత నాలుగు రోజులుగా పార్టీ నాయకుల సమావేశాలు జరిపి అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపింది. 2018లో పార్టీని ప్రారంభించిన కమల్ మరుసటి సంవత్సరమే జరిగిన లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. పార్టీకంటూ ప్రత్యేక ఓటు బ్యాంక్ సంపాదించుకున్నారు. 2021లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేసింది. పలువురు అభ్యర్థులు ప్రత్యర్థులకు గట్టిపోటీ ఇచ్చి అత్యధికంగా ఓట్లు సంపాదించుకున్నారు. కోవైలో పోటీ చేసిన కమల్ స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు 39 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 9 శాతం ఓట్లు, ఎనిమిది నియోజకవర్గాలలో 10 శాతం ఓట్లు పొందారు. అదే విధంగా 71 నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు 5 వేలకు పైగా ఓట్లు సాధించారు. ఆ తరువాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి మద్దతు పలికారు. అయితే ముందస్తు ఒడంబడిక మేరకు డీఎంకే పార్టీ కమల్ రాజ్యసభ స్థానం ఇచ్చింది. ప్రస్తుతం జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ గురించి వారి అభిప్రాయాలను కమల్ తెలుసుకున్నారు. పార్టీ నిర్వాహకులందరూ అసెంబ్లీ ఎన్నికల్లో 10కి పైగా సీట్లలో పోటీ చేయాలని, ఆ దిశగా డీఎంకే కూటమి నుండి సీట్లు పొందాలని సూచించారు. చివరగా కమల్‌హాసన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నాయకులు ఆశించినంత సీట్లు పొందటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

>> వినలేదు. విద్యుత్ వినియోగించుకోకపోయినా ఆ కంపెనీలకు ఉత్తి పుణ్యాన చెల్లించాల్సి వచ్చింది. ప్రజాధనం దుర్వినియోగమైంది. సింగపూర్ వాళ్లను కూడా ఇబ్బంది పెట్టారు. ఏపీ బ్రాండ్ దెబ్బతింది. ఏపీపై నమ్మకం పోయేలా గత పాలకులు వ్యవహరించారు. ఇక యువతకు ఉద్యో గాలు కల్పిస్తున్నా, అదే విధంగా అడ్డుకునే ప్రయత్నం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఉద్యోగాలు ఇస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చాం. మెగా డీఎస్సీని ఆపడానికి 150 పిటిషన్లను వేసి అడ్డంకులు సృష్టించారు. మొత్తం పారదర్శకంగా ఈ నియామకాలు జరిగాయి. ఇప్పటికి 14 సార్లు డీఎస్సీ నిర్వహించాం. ప్రతీ మూడు నెలలకు ఓసారి ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు కూడా యువత పొందుతున్నారు.ఇప్పటి వరకూ 1304 జాబ్ మేళాలు జరిగాయి. ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీల్లో చదువుకున్న వారికి 94 శాతం మందికి ప్లేస్మెంట్లు దక్కాయి. రాష్ట్రంలో 3.50 కోట్ల మందికి నైపుణ్యాలపై అధ్యయనం చేస్తున్నాం. స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దీనిపై శ్రద్ధ పెట్టాలి. నాలెడ్జి ఎకానమీ ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుంది." అని సీఎం వివరించారు. విశాఖలో రూ.1కి భూమి ఇస్తామంటే కొందరు వ్యతిరేకించారు. ఏడాదిలోనే టాప్ రేటెడ్ కంపెనీలు వస్తున్నాయి. 6బిలియన్ డాలర్ల వ్యయంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. టీసీఎస్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు వస్తున్నాయి. పోర్టు సిటీ, స్టీల్ సిటీ నుంచి నాలెడ్జ్ ఎకానమీ సిటిగా విశాఖ రూపు రేఖలు మారబోతున్నాయి. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ కారిడార్లలో ఆయా రంగాలకు చెందిన పెట్టు బడులు రాబోతున్నాయి. టూరిజానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా విధానం రూపొందించాం. కారావాన్, హోంస్టేల ద్వారా పర్యాటకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 వేల హోటల్ రూముల నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టాం. దసరా అంటే కలకత్తా, మైసూరు లాంటి పట్టణాలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు ఆ నగరాల సరసన విజయవాడను చేర్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రివర్ టూరిజం, ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్‌లను ఏర్పాటు చేయబోతున్నాం. ఎకో టూరిజంతో పాటు బీచ్ టూరిజం, టెంట్ సిటీల కోసం ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టాం. రాష్ట్రంలో 100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను అభివృద్ధి చేస్తున్నాం.

21 ప్రసిద్ధ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. శ్రీశైలం దేవస్థానానికి త్వరలోనే ప్రధాని మోదీ రాబో తున్నారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. 202930 నాటికి 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.

ఈ రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఓ మంత్రుల కమిటీని నియమించాం. స్ట్రాటజిక్ క్లస్టర్ల ద్వారా వివిధ రంగాల పరిశ్రమల్ని ఆకట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

## అప్రమత్తం

>> ముఖ్యంగా కోస్తాంధ్ర,కర్నూలు,నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, పోలీస్,ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని హోంమంత్రి ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళకుండా ఉండాలని స్పష్టం చేశారు.వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,పొంగిపొర్లే కాలువలు, రహదారులుదాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిథిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వసూచనలు పాటించి అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూంలను సంప్రదించాలన్నారు.

## నాలా చట్టం రద్దు

>> ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల సవరణ బిల్లు-2025కుశాసనమండలి ఆమోదముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు 2025కు శాసనమండలి ఆమోదముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల మూడో సవరణ బిల్లు-2025,ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల నాలుగో సవరణ బిల్లు-2025, ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల సవరణబిల్లు- 2025కు శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది.

## వర్ణనాతీతం

>> గిట్టు బాటు అందలేదు. మిర్చికి 12 వేలు ఇస్తామని 6 వేలు కూడా ఇవ్వలేదు. జొన్నలకు 3300 ఉంటే 2 వేలు ధర దక్కలేదని విమర్శించారు.పొగాకు రైతులకు 18 వేలు దక్కాల్సిన చోట 3 వేలు కూడా ఇవ్వలేక పోయ్యారనీ, అరటి రైతులకు 30 వేలు ఇవ్వాల్సి ఉండగా టన్నుకు 15వేలు కూడా పలకలేదని పేర్కొన్నారు. పెసర,మినుము,వేరు సెనగ, ఇలా ఏ పంటకు గిట్టుబాటు లేదు. పత్తి పంట రైతుల తిత్తి తీసింది. ఉల్లి రైతులకు 12 వందలు ఇస్తామని మోసం చేశారు. టమాటా రైతులకు ధర తగ్గితే 8 రూపాయలు ఇస్తాం అన్నారు. ఇప్పుడు మార్కెట్ కిలో ధర 2 రూపాయలు ధర లేదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక టమోటాలను, ఉల్లిగడ్డలు పార బోస్తున్నారు. చంద్రబాబు ను కలవాలి అనుకున్నాం, కలిసి రైతుల సమస్యలను విన్నవించాలి అనుకున్నాం, కానీ పోలీసులు అడ్డుకోవడం అన్యాయమన్నారు. వచ్చిన యూరియా ఎక్కడ పోయిందో తెలియదు. యూరియా మీద కనీసం మోడిని నిలదీసే దమ్ము చంద్రబాబుకి లేదు. ప్రజల పక్షాన కాంగ్రెస్ నిలబడింది అని మమ్మల్ని అడ్డుకుంటున్నారని షర్మిల ఘాటుగా విమర్శించారు.



## అసెంబ్లీలో ఎఐ ఆధారిత హాజరు నమోదు

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో ఏఐ ఆధారిత హాజరు నమోదు విధానం అమలుకు ప్రభుత్వం సంసిద్ధమవుతుంది. ఇకపై అసెంబ్లీలో సభ్యుల హాజరు నమోదుకు సంతకాల విధానానికి స్వస్తి పలకనుంది. దీన్ని ప్రస్తుత సమావేశాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. సభ్యులు వారి స్థానాల్లో ఉన్నప్పుడే ఫేస్ రికగ్నిషన్ ద్వారా ఆటోమేటిక్‌గా హాజరు నమోదుకానుంది. సభకు హాజరైన, గైర్హాజరైన సభ్యుల సమాచారం నిర్దిష్ట కాలవ్యవధిలో సీఎం డ్యాష్ బోర్డుకు చేరనుంది.అసెంబ్లీలో సభ్యుల హాజరు నమోదుకు సంతకాలు చేసే విధానానికి స్వస్తి పలికే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అసెంబ్లీలో ఆటోమేటిక్ హాజరు నమోదు వ్యవస్థ ఏర్పాటు బాధ్యతను హైదరాబాద్‌కు చెందిన డ్యురాంక్ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థకు అప్పగించింది. ప్రస్తుత సమావేశాల్లో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రస్తుతానికి నిర్దిష్ట సమయంలో సభలో సభ్యుల వీడియో రికార్డింగ్ తీసుకుని, దాన్ని డేటాలోని సభ్యుల ఫొటోలతో సరిపోల్చి జాబితా సిద్ధం చేస్తున్నారు. దీన్ని పూర్తిస్థాయిల్లో అమల్లోకి తెచ్చాక సభలో పాన్, టిల్ట్, జూమ్ కెమెరాను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి సభ్యుడి ముఖ లక్షణాల్ని డేటాలో నిక్షిప్తం చేస్తారు. ప్రతి సభ్యుడికి 175 వెక్టార్ పాయింట్స్ నమోదు చేస్తారు. పీటీజెడ్ కెమెరా 180 డిగ్రీల్లో తిరుగుతూ ప్రతి గంటకూ ఓ సారి సభ్యుల ఫొటోలు తీసి సర్వర్‌కి పంపిస్తుంది. అక్కడ ముందే నిక్షిప్తం చేసిన సభ్యుల వెక్టార్ ప్యాయింట్స్‌ని, కెమెరా పంపిన ఫొటోలతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా సరిపోల్చి హాజరైన, హాజరు కాని సభ్యుల జాబితా రూపొందిస్తారు. ప్రస్తుతం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు కొందరు శాసనసభ సమావేశాలకు హాజరుకాకుండానే రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లిపోతున్నారు. ఆటోమేటిక్ విధానం అమల్లోకి వస్తే దీనికి అడ్డుకట్ట పడనుంది. శాసనసభ సమావేశాలకు కొందరు ఎమ్మెల్యేలు ఆలస్యంగా రావడం, కీలకమైన అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు గైర్హాజరవడం, సమావేశం ముగియడానికి చాలా ముందే వెళ్లిపోవడంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం మాట్లాడుతున్నప్పుడు సభలో సుమారు 50 మంది సభ్యులే ఉండటంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. సభ్యులంతా విధిగా సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయుల్ని సీఎం ఆదేశించారు. సీఎం ఆదేశాలతో చీఫ్ విప్, విప్‌లు సభ్యులతో మాట్లాడి, సమయపాలన పాటించాలని గట్టిగా సూచించారు.

## పదేళ్లలోపున్న చిన్నారుల్లో అత్యధికంగా ట్రైగ్లిజరైడ్స్

### పిన్నవయసులోనే గుండెపోటు మరణాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** దేశంలో 5 నుంచి 9 ఏళ్ల మధ్య వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టులో వెల్లడైంది. బెంగాల్‌లోని 67 శాతం, సిక్కింలోని 64 శాతం, నాగాలాండ్‌లోని 55 శాతం, అస్సాంలోని 57 శాతం, జమ్మూకశ్మీర్‌లోని 50 శాతం పిల్లల్లో అత్యధిక స్థాయిలో ట్రైగ్లిజరాయిడ్స్ ఉన్నట్లు వైద్యఆరోగ్యశాఖ సర్వేల్లో తేలింది. రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండెసంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. కేరళ, మహారాష్ట్ర పిల్లల్లో మాత్రం అత్యల్పంగా ట్రైగ్లిజరైడ్స్ ఉన్నట్లు తేల్చారు. కేరళలో 16.6 శాతం, మహారాష్ట్రలో 19.1శాతంగా ఉంది. కేంద్ర అర్థగణాంక పథక అమలు మంత్రిత్వశాఖ విడుదలచేసిన భారత్‌లోచిన్నారులు 2025 బుక్‌లో ఈ నివేదిక ఇచ్చారు. చండీఘడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ నివేదిక విడుదల చేశారు. ప్రభుత్వ మంత్రిత్వ కార్యాలయాలు, శాఖలు సేకరించిన డేటా ద్వారా అంచనా వేశారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 201921, నేషనల్ న్యూట్రిషన్ సర్వే 2016-18 రిపోర్టులను ప్రచురించిన తరహాలో డేటాను సేకరించారు. ప్రి మెచ్యూరిటీ, తక్కువ బరువు ఉన్న పిల్లల్లో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. అఫిక్సియాఅంటే ఆక్సిజన్ అందకపోవడం, గాయాలు, న్యూమోనియా వల్ల కూడా శిశువుల్లో మరణాలు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో ఉన్న టీనేజర్లలో అయిదు శాతం మంది హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీలో అత్యధికంగా హైపర్ పిల్లల సంఖ్య 10శాతంగా ఉంది. ఆ తర్వాత యూపీ8.6, మణిపూర్8.3, చత్తీస్‌ఘడ్7 శాతం రాష్ట్రాలు ఉన్నాయి. భారత్‌లో ఉన్న 16శాతం మంది టీనేజీ యువతలో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు.

## జిఎస్టీ సంస్కరణలతో రూ.8వేల కోట్ల లబ్ధి

>> ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. 'పల్నాడు జిల్లా గుండ్లపల్లికి చెందిన టిడిపి కార్యకర్త తోట చంద్రయ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆ గ్రామానికి వెళ్ళి భాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం చేయడంతో పాటు పాడె మోశారు. రాజకీయ ప్రేరేపిత హింసకు బలైపోయిన వారికి అండగా నిలబడేందుకు ప్రభుత్వ ఉద్యోగం హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ దిశగా చర్యలు తీసుకున్నాం. తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులుకు ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించాం. సిఎంతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ విషయంలో చొరవ చూపారు. తీవ్రవాదుల హింసకు బలైపోయిన వారికి ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర గతంలో ఉంది. అదే క్రమంలో ఇప్పుడు రాజకీయ హింసకు బలైపోయిన వారికి ఉద్యోగం ఇస్తున్నారు'అని పయ్యావుల కేశవ్ తెలిపారు.

## విచారణ కమిటీ

>> లక్ష్యమని వెల్లడించారు. డిగ్రీ కళాశాలలో సంప్రదాయ కోర్సులకు ఆదరణ తగ్గిందన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులు ప్రభుత్వ కాలేజీల్లో ప్రారంభిస్తామని తెలిపారు. కాలేజీల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని,న్యాయ పరమైన ఇబ్బందులుఅధిగమించి తదుపరి చర్యలుతీసుకుంటామని మంత్రి లోకేష్ అన్నారు.

## త్రిసభ్య ధర్మాసనం స్టే

>> ప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో నూనె కల్తీచేసిన నెయ్యివినియోగించారనే ఆరోపణలపై 15నెలల్లో సిబిఐ సిట్ బృందం అధికారులు లోతుగా సమగ్ర దర్యాప్తు చేపట్టారు. 2019 నుండి 2024వరకు ఐదేళ్లలో టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసి రకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది ప్రధాన ఆరోపణలు.ఇప్పటికే లడ్డూల తయా రీలో జంతువుల కొవ్వునూనె కల్తీచేసి వాడారనే దుమారం రేపిన నేపథ్యంలో కల్తీనెయ్యిసరఫరా చేసిన తమిళనాడులోని ఏఆర్ డైరీపై తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. 10లక్షల కిలోల నెయ్యిసరఫరాకు ఏఆర్ డైరీకి 2024మే 15న ఆర్డర్ఇచ్చామని, జూన్ 12,20, 25తేదీలతో బాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సర ఫరా చేసిందనేది టిటిడి ఫిర్యాదులో పేర్కొంది.

## వారం - వర్జ్యం

27-09-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.12.03
అనూరాధ రా.1.07
వర్జ్యం : ఉ.7.22-9.09
దు.తె.5.58-ఉ.7.34
శుభసమయం: ఉ.5.30-6.30, సా.6.30-7.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**వృషభం :** పాత బాకీలు వసూలవుతాయి. ఓర్పుతో ముందుకు సాగుతారు.

**మిథునం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**సింహం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** కోపతాపాలకు దూరంగా ఉండండి. నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** ఎదుటి వారి విషయాలలో జోక్యం వద్దు. ఆర్థికాభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తారు.

**వృశ్చికం:** ఇంటి యందు శుభకార్యాల గురించి సన్నిహితులతో చర్చిస్తారు. వస్తులాభం.

**ధనుస్సు:** పురాతన వస్తు సేకరణ చేస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** స్త్రీ మూలంగా ధనలాభం పొందుతారు. కోర్టు కేసులు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**కుంభం:** ఊహించని విధంగా ఉద్యోగావకాశాలు దరికి చేరుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పారిశ్రామికరంగంలో రాష్ట్రం బలోపేతం

### లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధిపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పారిశ్రామిక రంగంలో అనుహ్యంగా బలపడుతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.రాష్ట్రం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు.. ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడు రెట్ల మేర పెట్టుబడులు సాధించాం.. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ. 24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ ఇలా అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. వస్తు రవాణా తూర్పు, కోస్తా తీరంలో ఉన్న ఏపీ ఓ కీలకమైన ప్రాంతమని వివరించారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతో పాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందన్నారు.. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని సీఎం చంద్రబాబు.స్పష్టం చేశారు .భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను.తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి.. రాయల సీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగు, అయిదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలో మీటర్ల జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి.వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే, హైస్పీడ్ రైల్వే కారిడార్‌కు కూడా కేంద్రం అంగీకరించింద్ధి అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్ బెంగళూరు కారిడార్, హైదరాబాద్ చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీతో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్ పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగింద్ధి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు ఏవియేషన్ రంగంలోనూ ఒక యూనివర్సిటినీ విశాఖలో ఏర్పాటు చేయలని భావిస్తున్నామన్నారు. ఏరో స్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్, ఎనర్జీ, అగ్రో ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటీ లైఫ్ సైన్సెస్ తదితర రంగాలపై దృష్టి కేంద్రీకరించాం. ఆటోమొబైల్ రంగంలో కియాలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీలో ఉత్పత్తి చేస్తోంది. 2014-19 మధ్య కియా కార్లను ఉత్పత్తి చేయటంతో పాటు ఓ మోడల్ టౌన్ షిప్ ను కూడా అభివృద్ధి చేసింది.ఇసుజు, హీరోమోటార్స్ లాంటి సంస్థలు కూడా మా హయాంలోనే ఏపీకి వచ్చాయి. గత పాలకులు కియా మోటార్స్ యాంక్సిలరీ యూనిట్లను వేధిస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయారు. 2.4 ట్రిలియన్ ఎకానమీ, 450 బిలియన్ ఎగుమతులు, తలసరి ఆదాయం లాంటి లక్ష్యాలను పెట్టుకున్నాం.. అలాగే వందశాతం అక్షరాస్యత, 95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులను సాధించటం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం.

కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకూ 10 రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు జరిగాయి.. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి .. గత పాలకులు ఐదేళ్ల కాలంలో నిర్వహించిన సమావేశాలు కేవలం 13 మాత్రమే అన్నారు.

27-09pg10exHMNWJQEBPRCKLT 12 GNT_27-09pg10exHMNWJQEBPRCKLT.qxd 9/27/2025 12:00 AM Page 1






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14